వాసుల్ నగల బాలలజెల్లపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-8-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 205 పేజీలు: 10+4 వెల: 6.50

అంతరిక్షంలో సుదూర తీరాలను శోధిద్దాం: ప్రధాని

రష్యా అణువిద్యుత్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి 5లో

# గాడి తప్పితే కఠిన చర్యలే

## పార్టీ ఎమ్మెల్యేలకు గట్టి హెచ్చరిక చేసిన సిఎం చంద్రబాబు

### రెండోసారి పిలిచి చెప్పించుకోకండి

### సెప్టెంబర్ 6న అనంతపురంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' కార్యక్రమం



**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్త ప్రతినిధి :** క్రమశిక్షణతో వ్యవహరించని ప్రజాప్రతినిధులను ప్రజలు గౌరవించరు. పార్టీ సహించదని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు నాయుడు టిడిపి ఎంఎల్ఎలు కొందరు ఇటీవల వివాదాస్పద ప్రవర్తనతో వార్తల్లో్కి ఎక్కడంపై ముఖ్యమంత్రి చంబ్రాబు తీవ్రంగా స్పందించారు.ఇప్పటికే వారిని గత రాత్రి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి పిలిపించి మాట్లాడిన చంద్రబాబు తదనుగుణంగా తాజాగా వారికి కీలక మార్గదర్శకాలు జారీ చేపారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంఎల్ఏలతో మాట్లాడారు.'గాడి తప్పుతున్న ఎంఎల్ఎలకు ఒకసారిపిలిచి పద్ధతి మార్చుకోవాలని చెప్పాను,.తీరు మారకపోతే రెండోసారి మళ్లీ పిలిచి చెబుతాను.అప్పటికే మారకపోతే మరోసారి చెప్పడం ఉండదు. కఠినంగా వ్యవహరిస్తాను.. అసలు రెండోసారి పిలవాలా వద్దా అన్నది వారి ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందన్నారు.పార్టీ విధానాలు, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఎదొకటి మాట్లాడటం సమస్యలను పెంచడం సరికాదన్నారు. వ్యక్తిగత అంశాల్లో తలదూర్చడం, పార్టీ అధిష్టానానికి తెలియకుండా ఎదొకటి మాట్లాడటం సరికాదన్నారు. నిన్ననే అందరికి సవివరంగా తెలిపాను, విధానం మార్చుకుంటారనుకుంటున్నానన్నారు. పార్టీ లోక్‌సభ నియోజక వర్గ అధ్యక్షులు,కమిటీల ఎంపికపై నియమించిన త్రిసభ్య కమిటీల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయం చెప్పారు. 'కూటమి బాగుంటేనే ప్రజలు బాగుంటారు. ప్రజాప్రతినిధులే తప్పులుచేయడం సరికాదు. సమన్వయకర్తలు, ఇన్‌ఛార్జి మంత్రులు ఈ విషయాన్ని ఎంఎల్ఎలకు అర్థమయ్యేలా చెప్పండి' అని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబరు 6న అనంతపురంలో సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 'గెలిచాం..అధికారంలో ఉన్నామని ధీమావద్దు. వైఎస్సార్సీ తప్పుడు ప్రచారాలపై మౌనంగా ఉండొద్దు. ప్రజలకు వాస్తవాలు చెబుతూనే ఉండాలి'.అని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. 'సంక్షేమ పథకాలపై చర్చ జరగకూడదనేది వైఎస్సార్సీ ప్రధాన లక్ష్యం.కానీ చేసిన మంచిని ప్రజలకు వివరించాల్సిన భాధ్యత మనపై ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. సీనియర్ ఎంఎల్ఎలకు పార్టీ విధానాలు,క్రమశిక్షణ గురించి తెలుసు కాబట్టి పద్ధతిగా నడుచుకుంటున్నారని, కొత్తగా ఎన్నికైన ఎంఎల్ఎలు మరింత భాధ్యతగా ఉండాల్సింది పోయి అక్కడక్కడ గాడి తప్పుతున్నారనిపేర్కొన్నారు. ఇప్పటివరకు 35మంది ఎంఎల్ఎలను పిలిచి ముఖాముఖి మాట్లాడానని తెలిపారు. 'పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాం.పార్లమెంటరీ కమిటీల నియామకం అత్యంత పారదర్శకంగా,పకడ్బందీగా జరగాలి. కమిటీల నియామకంలో సోషల్ రీ ఇంజనీరింగ్ జరగాలి. అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం కల్పించాలి. బలమైన నేతలకు అవకాశం ఇవ్వాలి. కమిటీలు బలంగా,చురుగ్గా' ఉండాలి అని చంద్రబాబు తెలిపారు.తెలుగుదేశం సిదా ంతం చాలా బలమైంది. పార్టీని రీ ఆర్గనైజ్,రీ స్ట్రక్చర్ చేశాం. యువతకు అవకాశాలిస్తున్నాం. అందుకే ఇన్నేళ్లుగా పార్టీ ప్రజాదరణ పొందుతోంది. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడికొచ్చామని,సవాళ్లు ఎదుర్కొని నిలబ డ్డామని మర్చిపోవద్దు. అధికారంలో >>2



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన స్పీకర్ల సదస్సులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు తదితరులు

# చట్ట సభలు రాజకీయ లబ్ధికి కాదు..

## ప్రజా సమస్యల చర్చలపైనే దృష్టి పెట్టాలి

### ప్రభుత్వం, విపక్షాలు సభానియమాలు పాటించాలి

### అఖిల భారత స్పీకర్ల సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** చట్టసభలు, ప్రజా సమస్యలపై చర్చలు జరపడానికేగానీ, రాజకీయ లబ్ధిపొందేలా వ్యవహరించడానికి కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. స్పీకర్ పదవి గౌరవాన్ని, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలోని ప్రాముఖ్యతను విశదీకరించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలురెండూ సభ నియమాల ప్రకారం కచ్చితంగా సభా కార్యకలాపాలు జరిగేలా చూసుకోవాలని అమిత్ షా నిర్దేశంచేశారు. ఆదివారం ఢిల్లీ అసెంబ్లీలో >>2



# రాష్ట్రంలో తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల

## వైజాగ్ కేంద్రంగా వచ్చే యేడాది నుంచి ప్రవేశాలు

### కాకినాడ, విశాఖలో ఆయుష్ ఇంటెగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధం

### ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుపై

### కేంద్రానికి ప్రతిపాదనలు: రాష్ట్ర వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** గత పాలనలో ఘోరంగా తయారైన ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం సత్యకుమార్ తన కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగాఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసినట్లు వివరించారు. ఈక్రమంలోనే రాష్ట్రంలో తొలి నేచర్‌క్యూర్ (ప్రకృతి చికిత్సా వైద్యకళాశాల) వైద్య కళాశాల వైజాగ్‌లో రాబోతుందన్నారు. ఇందులో 2026-27 విద్యా సంవత్సరంనుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయని వివరించారు. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖనగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని తెలిపారు.. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016-17లో నేచర్‌క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అప్పటి ప్రభుత్వం చేసిన కృషిని ఆ తరువాత అధికారంలోనికి వచ్చిన గత ప్రభుత్వం కొనసాగించకుండా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించింది.కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయికేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయి. దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయి.

**నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026- 27 నుంచి ప్రవేశాలు**

విశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేదశలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటిఆధారంగా కేంద్రం అడ్మిషన్స్‌కు అనుమతి ఇస్తుంది. గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.

**నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు**

నేచర్‌క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్‌క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు >>2




# 17 నుంచి అసెంబ్లీ సమావేశాలు!

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాల శాసనసభ సమావేశాలను సెప్టెంబరు 17 నుంచి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీనిపై సెప్టెంబరు 4నజరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ నెలాఖరులో లేదా వచ్చే నెల తొలి వారంలోనే ఈ సమావేశాలు నిర్వహించాలని భావించినప్పటికీ, కొన్ని రాజకీయ, పాలనాపరమైన కారణాలతో మూడో వారానికి పొడిగించినట్లు తెలుస్తోంది.

# అదానీ సౌర విద్యుత్‌కు 1,200 ఎకరాలు

**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ సంస్థకు వైఎస్సార్ కడప జిల్లా దోడియం, వడ్డిరాల గ్రామాల్లో 1200.05 ఎకరాల భూమిని 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అదానీ సోలార్ ఎనర్జీ ఎపి వెయిట్ ప్రైవేటు లిమిటెడ్ అధ్వర్యంలో 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు >>2

# ఎరువుల సరఫరాలో తేడా రానివ్వొద్దు..

## బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా గట్టి నిఘా పెట్టాలి

### పక్కదారి పడితే లైసెన్సులు రద్దు చేయండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సిఎం చంద్రబాబు ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సిఎస్, డిజిపి, ఇంటెలిజెన్స్, వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులతో సిఎం సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత ఏ విధంగా ఉంది, సరఫరా ఎలా జరుగుతోందనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పరిస్థితిని అధికారులు వివరించారు. అవసరానికి తగ్గట్టుగానే ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులను సరఫరా చేస్తున్నారని చంద్రబాబు అడిగారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా దాదాపు 70 శాతం మేర ఎరువులు రైతులకు సరఫరా అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని సిఎం చంద్రబాబు సూచించారు. భారీ స్థాయిలో విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో పాటు యూరియా, ఎరువుల స్టాక్ కూడా చెక్ చేయాలని విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఎరువుల సక్రమ వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో ఎరువులు, యూరియా సరఫరా విషయంలో జరిగే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సిఎం సూచించారు. పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలని... అదే సమయంలో ఎవరైనా ఫేక్ ప్రచారాలు చేస్తుంటే.. అలాంటి వారిని పసిగట్టి... తగు రీతిన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎరువులు, యూరియా లభ్యత విషయంలో రైతులకు పూర్తి స్థాయి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**సమన్వయం చేసుకోవాలి..**

స్థానిక అధికారులతో... జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు నిత్యం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని చంద్రబాబు దిశా నిర్దేశం >>2



ఆదివారం హైదరాబాద్‌లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# సురవరానికి కన్నీటి వీడ్కోలు

### అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర 2లో

# పర్యాటక రంగానికి బంగారు భవిష్యత్తు

### టూరిజం స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో 2026లోజరిగే 41వఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్(ఐఎటిఒ) సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ప్రకటించారు. ఈ సదస్సుకు పర్యాటకుల గమ్యస్థానమైన విశాఖపట్నం అతిథ్యం ఇవ్వనుందన్నారు. ఒడిశాలోని పూరీలో స్వోస్తి ప్రీమియం బీచ్ రిసార్ట్స్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 40వ ఐఎటిఒ వార్షిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం తరపున టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ పాల్గొన్నారు. రిజువేనేట్ ఇన్ బౌండ్ 2030 అనే అంశంపై జరిగిన మూడు రోజుల ఈవెంట్‌లో అజయ్ జైన్ ప్రసంగించి రాష్ట్ర పర్యాటకానికి సంబం >>2

# త్వరితగతిన అమరావతి నిర్మాణం

## రూ. 50 వేల కోట్లతో సాగుతున్న కట్టడాలు



**విజయవాడ, ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. సిఆర్‌డిఎ (క్రడా) అందించిన సమాచారాన్ని అనుసరించి అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేసిన తర్వాత నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. దాదాపు రూ.50 వేల కోట్లకు పైగా పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లుకు అప్పగించారు. దీంతో నిర్దేశిత పనులపై కాంట్రాక్టర్లు దృష్టి పెట్టి పనులు చేపట్టారు.సిఆర్‌డిఎ పెద్దఎత్తున సాగుతున్న పనుల సక్రమ పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతోంది.

సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన రాయపూడి సమీపంలో నిర్మిస్తున్న సిఆర్‌డిఎ నూతన కార్యాలయంలోని కింది అంతస్తులో ఇది రానుంది. దీనికి ఆసక్తి గల సంస్థల నుంచి సిఆర్‌డిఎ ఆర్ఎఫ్‌పి పిలిచింది. ఎంపికైన సంస్థ కమాండ్ కంట్రోల్ కేంద్రం నిర్మాణంలో సాంకేతిక తోడ్పాటు, నిర్వహణను చూడాల్సి ఉంటుంది. సిఆర్‌డిఎ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాజధానిలో రహదారులు, భవనాలు, వరద నీటి నిర్వహణ, రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన, పచ్చదనం అభివృద్ధి, తదితర పనులు సాగుతున్నాయి. ఒకేసారి భారీ ఎత్తున జరుగుతున్న పనులు సరైన సమయంలో పూర్తయ్యేలా చూసేందుకు, వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారరాజధాని పెద్దఎత్తున సాగుతున్న ఈ పనుల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సిఆర్‌డిఎ ఏర్పాటు చేస్తుంది. పనులు సరైన సమయంలో >>2



# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

## 3 రోజులు ఉత్తరాంధ్రకు భారీ వర్షసూచన


**విజయవాడ.ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదల ఉధృతి తగ్గుముఖం పడుతుంది.విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ వరద ఉధృతి క్రమంగా తగ్గుతుంది.ఇదే సందర్భంలో ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి తగ్గింది.రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు.రాష్ట్రంలో వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎండి సూచనల ప్రకారం సోమవారం ( ఈనెల25)వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని అల్పపీడనం.. ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో ..రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం >>2

# ఆ ముగ్గురికి బెయిలు ఇవ్వలేం

## లిక్కర్ స్కాంలో స్పష్టం చేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్త ప్రతినిధి :** మద్యం కుంభకోణంలో సిట్ తమపై దర్యాప్తు పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేసినందున బెయిలివ్వాలంటూ సిఎంఒ మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి(ఏ-31),ఓఎస్‌డీ కృష్ణమోహనరెడ్డి(ఎ-32,భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ(ఏ-33)చేసిన అభ్యర్థనలను విజయవాడ ఎసిబికోర్టు త్రోసిపుచ్చినట్లు కీలక సమాచారం. న్యాయవాదుల లా న్యూస్ బులిటిన్‌ను అనుసరించి ఈ కేసులో దర్యాప్తు పూర్తయినందున ఇప్పటికప్పుడు బెయిల్ ఇచ్చే అవకాశం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆర్థిక నేరం కేసులో నిందితులకు ఈ దశలో బెయిలిస్తే దర్యాప్తునకు అవరోధం కల్గుతుందని స్పష్టం చేసింది. ఆర్థిక నేరాల విషయంలో బెయిలు మంజూరు విషయంలో వ్యక్తిగత స్వేచ్ఛకు,సామాజిక ప్రయోజనాలకు మధ్య సమతౌల్యాన్ని చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

పిటీషనర్లు బెయిలుపై విడుదలైతే వాస్తవాలను దాచిపెట్టడం,సాక్ష్యాలను ధ్వంసం చేస్తారనే విషయాన్ని విస్మరించకూడదని తెలిపింది. భారీ స్థాయిలో సొమ్ము చేతులు మారిన ఇలాంటి కేసులో పిటీషనర్లకు బెయిలివ్వలేమని తేల్చిచెప్పింది. పిటీషన్లను కొట్టివేసింది.ఎసిబి కోర్టు న్యాయమూర్తి పి.భాస్కరరావు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. ఆ ప్రతులు తాజాగా అందుబాటులో ప్రస్తుతం >>2



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన స్పీకర్ల సదస్సుకు హాజరైన స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తదితరులు

# మరో అల్పపీడనం!

>> ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.ఈ నెల 25న శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ ..తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నెల 26నశ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ..మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నెల 27న శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ..మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న వెంకయ్య నాయుడు

# ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడిన సురవరం

## సుధాకర్ రెడ్డి భౌతిక కాయంవద్ద నివాళులర్పించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని సిఎం చంద్రబాబు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. హిమాయత్ నగర్‌లోని సిపిఐ ప్రధాన కార్యాలయం మఖ్దూం భవన్‌లో సుధాకర్ రెడ్డి భౌతిక ఖాయానికి చంద్రబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డితో ఉన్న రాజకీయ సంబంధాలను గురించి నేతలతో పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. సురవరంతో నాకు సుధీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశామన్నారు. నిత్యం ప్రజాహితం కోసం ఆయనతో కలిసి పోరాడామన్నారు.ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సిపిఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని సిఎం చంద్రబాబు అన్నారు.

# గాడి తప్పితే కఠిన చర్యలే!

>> ఉన్నాం కదా'అని అలసత్వం వద్దు. పార్టీ,ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచేలా నేతల పనితీరు ఉండాలి. ప్రతి ఒక్కరూ భాధ్యతగా ఉండాలి.ప్రజలతో మమేకం కావాలి అని నిర్ధేశించారు వైకాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను నాశనంచేసింది. అయినా వాటిన్నంటినీఎదుర్కొని సంక్షేమం అమలుచేస్తున్నాం.అభివృద్ధి ఆగకుండా చూస్తున్నాం. సూపర్‌సిక్స్‌ను సూపర్‌హిట్ చేసాం. పథకాలు సకాలంలో అమలు కావడంతో ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది. ప్రతి వర్గానికే ఏదో ఒఇక కృషి చేస్తున్నాం.ఏడాదిలో ఇన్ని పనులు చేయడం గొప్ప ముందడుగుఅని తెలిపారు.టిడిపి పార్లమెంటు కమిటీలను 34 మంది సభ్యులతో ఏర్పాటు కావాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్లమెంటు పార్టీ కమిటీల ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలతోను ఆయన సమావేశమయ్యారు. అధ్యక్షులుతో పాటు ఏడుగురు ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులతో పార్లమెంటు కమిటీ ఉండాలని చంద్రబాబు తెలిపారు. పార్లమెంటు కమిటీల నియామకం అత్యంత పారదర్శంగా, పకడ్బందీగా జరగాలని ఆదేశించారు. కమిటీ నియామకంలో సోషల్ రీ ఇంజినీరింగ్ జరగాలని, అన్ని వర్గాల్లో బలమైన నేతలకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. డమ్మీలు, వీక్‌గా ఉండే వాళ్లను పెడితే ప్రభుత్వ, పార్టీ నష్టపోతాయని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు పార్టీ నేతలు మరింత బాధ్యతగా ఉండాలని సూచించారు. యువతకు అవకాశాలు ఇస్తున్నామన్నారు.

సూపర్ సిక్స్‌లో చెప్పినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని, సెప్టెంబరు 6న అనంతపురంలో హిట్ కార్యక్రమం నిర్వహిద్దామన్నారు. మేనిఫెస్టోలో అనేక హామీలు ఇప్పటికే నెరవేర్చామని, పథకాలు సకాలంలో అమలు వల్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రతి వర్గానికి ఏదో ఒక లబ్ధి చేకూర్చామని, ఏడాది కాలంలో ఈ పనులు చేయడం గొప్ప ముందడుగు అని తెలిపారు.

ప్రజల్లో ఉన్న సానుకూలతను పెంచుకునేలా పార్టీ నేతలు ప్రజల్లో తిరుగుతూ వారితో మమేకమవ్వాలని చెప్పారు. వైఎస్సార్సీ ఒక విషవృక్షమని విమర్శించారు. ప్రజల సమస్యలు, ప్రజల ప్రయోజనాలు వాళ్లకు అనవసరమన్నారు. సంక్షేమ పథకాలపై చర్చ జరగకూడదనేది వైఎస్సార్సీ ప్రధాన లక్ష్యమన్నారు. అర్హుల పింఛన్లు తొలగించలేదని, కానీ వైఎస్సార్సీ మాత్రం లక్షల పింఛన్లు తొలగించినట్లు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు ప్రచారాలతో నిత్యం వాళ్ల రాజకీయాలు సాగుతున్నాయని, ప్రజలకు మనం వాస్తవాలు చెబుతూనే ఉండాలని చెప్పారు. వైఎస్సార్సీ విధానాలను, కుట్రలను ఉదాహరణలతో చెబితే ప్రజలు అర్థం చేసుకుంటారని తెలిపారు. తప్పుడు ప్రచారాలపై మౌనంగా ఉండకూడదన్నారు. పార్టీపై దృష్టిపెట్టి బలోపేతం చేసుకోవాలని, టిడిపి సంస్థాగతంగా చాలా బలంగా ఉంటుందన్నారు. పార్టీ, ప్రభుత్వ ఇమేజ్‌ను పెంచేలా నేతల తీరు ఉండాలని చెప్పారు.

# 1,200 ఎకరాలు

>> ఏర్పాటుకు ఈ భూమిని కేటాయించింది. ఎకరా భూమికి ఏడాదికి దోడియంలో రూ.3 లక్షలు, వడ్డిరాలలో రూ.6.25 లక్షల చొప్పున లీజు ధర నిర్ణయించింది. ఐదేళ్లకోసారి 10% లీజు ధర పెంచాలని నిర్ధేశించింది. వడ్డిరాల గ్రామ పంచాయితీ తీర్మానం,ఇతర నిబంధనలకు లోబడి కేటాయింపు ఉంటుందని పేర్కొంది. జాతీయ యోగా,నేచురోపతి పరిశోధనా సంస్థ ఏర్పాటుకు గుంటూరుజిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో 12.96 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. రూ.5.18కోట్ల విలువైన ఈ భూమిని ఉచితంగా ఇస్తూ,నిబంధనలు పాటించాలని పేర్కొంది. చిత్తూరు జిల్లా కుప్పం మండలం బైరుగానిపల్లెలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి 7.74 ఎకరాలను ఉచితంగా కేటాయిస్తూ ప్రభుత్వం మరో ఉత్తర్వు ఇచ్చింది.

# బంగారు భవిష్యత్తు

>> ధించిన ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఉన్న అవకాశాలను, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నేతృ త్వంలో ఎపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను, ఎపి పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా తదితర అంశాలను వివరించారు. పర్యాటక రంగానికి బంగారు భవిష్యత్ ఉందని అజయ్ జైన్ వెల్లడించారు. పర్యాటకాభివృద్ధిలో టూర్ ఆపరేటర్ల పాత్రను వివరిస్తూ పర్యాటకకేంద్రాల అభివృద్ధికి, పర్యాటకులకు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మౌలిక సౌకర్యాల కల్పనలో, పర్యాటక ప్రాంతాలకు రాకపోకల విషయంలో కనెక్టివిటీ అంశంలో ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ క్రమంలో ఏపీలోనిర్మించ తలపెట్టినకొత్త ఎయిర్ పోర్టుల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఏపీ పర్యాటకాభివృద్ధికి పెద్దఎత్తున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది విశాఖలో జరిగే ఐఎటిఒ సదస్సుకు ప్రతి ఒక్కరికీఆహ్వానంపలికారు. ఈవెంట్‌లో భాగంగా వ్యాపారసెషన్‌లు, ఇండియన్ టూరిజం ఫెయిర్ తదితర అంశాలపై చర్చ జరిగింది.

# సురవరానికి కన్నీటి వీడ్కోలు

## భౌతికకాయం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగింత

### పెద్ద సంఖ్యలో కన్నీటి వీడ్కోలు పలికిన కార్యకర్తలు



సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు

**సికింద్రాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** సిపిఐ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాలకు అప్పగించారు. సుధాకర్ రెడ్డి సతీమణి విజయలక్ష్మీ, కుమారులు నిఖిల్, కపిల్‌కు గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ డి సుధాకర్ బాబు, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సంగీత, ఫిజియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవిలు వైద్య విద్యార్థుల తరఫున కళాశాల తరఫున ధన్యవాదాలు తెలిపి, లేఖ అందజేసి, సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని అనాటమీ విభాగానికి తరలించారు. ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారని, ఆయన పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం అందించడం స్వాగతిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కే. ఇందిరా అన్నారు. పెద్ద ఎత్తున గాంధీ వైద్య కళాశాల వరకు అంతిమయాత్రలో వందలాది మంది కామ్రేడ్‌లు పాల్గొన్నారు. కడసారి ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. మాజీమంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, అజీజ్ పాషా, సిపిఐ జాతీయ నాయకులు డి రాజా, నారాయణ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆ ముగ్గురికి బెయిలు ఇవ్వలేం

>> జ్యుడీషనల్ కస్టడీలో ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప,బాలాజీలు బెయిలివ్వాలని వేర్వేరుగా పిటీషన్లు వేశారు. 90 రోజులకు పైగా కస్టడీలో ఉన్నామన్నారు. సిట్ అధికారులు అభియోగపత్రం దాఖలు చేసినందున బెయిలు పొందేందుకు తాము అర్హులమని చెప్పారు. ధనుంజయరెడ్డి పిటీషన్‌ను వ్యతిరేకిస్తూ సిట్,సిఐడి తరపు ప్రత్యేక పిపి వాదనలు వినిపిస్తూ...మద్యం కుంభకోణంలో ఆయన కీలకపాత్ర పోషించారు. సిండికేట్ నిర్ణయాలు,వాటి అమలులోనూ ఆయనది చురుకైన పాత్ర వ్యూహరచనచేసే ఉన్నతస్థాయి సమావేశాల్లో పాల్గొన్నారు.

దర్యాప్తు పూర్తయ్యిందన్న పిటీషనర్ వాదనలో వాస్తవం లేదు. దర్యాప్తు కీలక దశలో ఉంది. తెలంగాణాలో ఇటీవల రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ముడుపుల సొమ్ము ఎక్కడికి చేరిందో తేల్చేందుకు నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపాం' అని వాదించారు. కృష్ణమోహనరెడ్డి పిటీషన్‌ను వ్యతిరేకిస్తూ...నేరపూరిత కుట్రలో ఓఎస్‌డీగా ఆయన కీలక భూమిక పోషించారు. మద్యం రూపకర్తలకు,అమలు చేసే ఏజెన్సీలకు మధ్య వారధిగా వ్యవహరించారు. ఆర్డర్ ఫర్ సప్లై (ఓఎఫ్ఎస్) విధానాన్ని మాన్యువల్ లోకి తీసుకొచ్చేందుకు జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. మద్యం ముడుపుల వసూళ్ళకు పాల్పడి, ఆ సొమ్ముతో ఆస్థులు కూడబెట్టారు' అని తెలిపారు. గోవిందప్ప బాలాజీ బెయిలు పిటీషన్‌కు వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తూ నేరపూరిత కుట్ర అమలుకు ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి,ఇతర నిందితు లతో గోవిందప్ప సమావేశాల్లో పాల్గొన్నారు. మద్యం డిస్టలరీల నుంచి రూ.3200 కోట్ల సొమ్ము ముడుపులు రూపేణా రాబట్టేందుకు భాగస్వామి అయ్యారు. సిండికేట్‌లో గోవిందప్ప బాలాజీ భాగస్వామి అని ఏపీఎస్‌బీసీఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి,ప్రత్యేక అధికారి సత్యప్రసాద్ వాంగ్మూలాలిచ్చారు. ముడుపుల వసూలు వ్యవస్థను గోవిందప్ప తీసుకొచ్చారని పలు డిస్టలరీల యజమానులు వాంగ్మూలం ఇచ్చారు. పోలీసు కస్టడీలో ఆయన సహకరించలేదు. గోవిందప్ప ఇల్లు,కార్యాలయాలో పోలీసులు 14 ఎలక్ట్రానిక్ పరికరాలు సీజ్ చేసి ఎఫ్ఎస్ఎల్‌కు పంపారు. నివేదికలు రావాల్సి ఉంది అని వాదించారు. ముగ్గురి బెయిలు పిటీషన్లను కొట్టేయాలని కోరారు.

# చట్ట సభలు రాజకీయ లబ్ధికి కాదు..

>> 2 రోజుల అఖిల భారత స్పీకర్ల సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొని మాట్లాడారు. చారిత్రాత్మకంగా, తమ గౌరవాన్ని కోల్పోయిన అసెంబ్లీలు భయంకరమైన పరిణామాలను ఎదుర్కొన్నాయని ప్రస్తావించారు. చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి,ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా జరగలేదు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, దీని గురించి ప్రజలు,ప్రజాప్రతినిధులు ఆలోచించాలని చెప్పారు. అర్థవంతమైన చర్చలు జరగాలి, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచడానికి నాయకులు కృషి చేయాలని చెప్పారు. స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా మనమందరం కృషి చేయడానికి ఇది ఒక అవకాశం. మన దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి నిష్పాక్షిక వేదికను అందించడానికి మనం పరితపించాలని చెప్పారు. సభల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిష్పాక్షిక వాదన చేయాలి.సభ పనితీరు, సంబంధిత సభ నియమాల ప్రకారం జరిగేలా చూసుకోవాలి. మన దేశ సుధీర్ఘ చరిత్రలో, అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చిందని కేంద్ర మంత్రి అన్నారు. కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికై వందేళ్లు అయిన సందర్భంగా ఆమహనీయుడిని అమిత్ షా స్మరించుకున్నారు. శతాబ్ది ఉత్సవాల విశిష్టతను అమిత్ షా నొక్కి చెప్పారు. అప్పటి బ్రిటీష్ కాలంలో 1919 డిసెంబర్ 24న దేశంలో సెంట్రల్ లెజిస్లేటీవ్ అసెంబ్లీ ఏర్పాటైంది. పటేల్ ఆగస్టు 24,1925న కేంద్ర శాసనసభ అధ్యక్షుడిగా (స్పీకర్) ఎన్నికయ్యారు.. కేంద్ర శాసనసభ స్పీకర్ పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు విఠల్‌భాయ్ పటేల్.ఆగస్టు 24 (ఈ రోజు) దేశ శాసనసభ చరిత్ర ప్రారంభమైన రోజు.అది ప్రారంభమైన సభలోనే మనంకూడా ఉన్నాం.ఈ రోజున గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీస్పీకర్‌గా మారడంతో అది ప్రారంభమైందని చెప్పారు. నేడు, దేశ శాసనసభలను నడిపే అందరు స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, శాసనమండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఇక్కడ ఉన్నారు. కావున, ఒక విధంగా, స్వర్ణ చరిత్రను సృష్టించిన, స్వర్ణ భవిష్యత్తు కోసం పనిచేస్తున్న మొత్తం శాసన వ్యవస్థ ఇవాళ ఈ చారిత్రాత్మక సభలో ఉంది అని అమిత్ షా అన్నారు. విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ రోజు మనమందరం సమావేశమయ్యామని, ఇది మనందరికీ గర్వకారణమని అమిత్ షా స్పీకర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఠల్‌భాయ్ పటేల్ గురించి మాట్లాడేటప్పుడు, గుజరాత్ ప్రజలు గర్వంగా చెప్పుకుంటారు.. రాష్ట్రం ఇద్దరు సోదరులైన సర్దార్ వల్లభాయ్ పటేల్,విఠల్ బాయ్ పటేల్‌ను అందించిందని ఘనంగా చెప్పుకుంటారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీతో కలిసి పగలు,రాత్రి పనిచేసిన వల్లభాయ్, ఇంకా భారతదేశ శాసన సంప్రదాయాలకు పునాది వేసి, నేటి ప్రజాస్వామ్యం పనిచేయడానికి వీలుకల్పించిన విఠల్‌భాయ్ పటేల్‌ను గుజరాత్ రాష్ట్రం ఇచ్చిందని అమిత్ షా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించే ముందు కేంద్ర మంత్రి షా.. భారతదేశపు మొట్టమొదటి కేంద్ర శాసనసభ స్పీకర్ అయిన విఠల్‌భాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు.1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థాపించబడిన బ్రిటిష్ ఇండియా ద్విసభ శాసనసభలోని దిగువ సభ అయిన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా విఠల్ భాయ్ పటేల్ పనిచేశారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరిగే ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# ఎరువుల సరఫరాలో తేడా రానివ్వొద్దు..

>> చేశారు. పరిశ్రమలు, రవాణా, విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ల సమన్వయంతో రోజువారీ పరిశీలన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కేసులు నమోదు చేయడానికి ఎక్కడా వెనుకాడొద్దని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ధరలు పెంచి ఎరువుల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎరువులను పక్కదారి పట్టించారని నిర్ధారణైతే... సదరు డీలర్ల లైసెన్సులు కూడా రద్దుచేయాలని సిఎం స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో సమాచారం అప్డేట్ ఏ మేరకు అవుతుందని ఆరా తీసిన సిఎం...ఐఎంఎఫ్ఎస్ పోర్టల్‌లో రియల్ టైమ్ ప్రాతిపదికన సమాచారం అప్డేట్ కావడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సాకులు చెప్పకుండా.. పోర్టల్లో సమాచారం నిరంతరం అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యధికంగా ఎరువులు అమ్ముతున్న రిటైలర్లు... తరచుగా కొనుగోలు చేస్తున్నవారు ఎవరైనా ఉన్నట్టు గుర్తిస్తే... అలాంటి వారి విషయంలో వెంటనే దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాని అధికారులను ఆదేశించారు. బయట ప్రైవేట్ డీలర్ల కంటే.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. రిటైల్ కేంద్రాలవద్ద కానీ.. పిఎసిఎస్‌ల వద్ద కానీ యూరియా, ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు.

# నేచర్ క్యూర్ వైద్య కళాశాల

>> తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.

**విశాఖలోనే ఆయుర్వేద మందుల తయారీ, క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్**

విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.

**కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి**

కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.

**ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద వైద్య కళా శాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు!**

నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటు ఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

# వారం - వర్జ్యం

25-08-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
విదియ మ.12.38
ఉత్తరఫల్గుణి రా.3.50
వర్జ్యం : మ.1.01-2.46
దు.మ.12.35-1.25, 2) మ.3.05-3.55
శుభసమయం:ఉ.9.30-10.15, సా.4.45-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** శుభకార్యాలలో చురుకు పాల్గొని, బంధువర్గంలో కేంద్రబిందువు అవుతారు.

**వృషభం:** స్నేహితులకు మీవంతు సహాయ సహకారాలు అందిస్తారు. నేలవిడిచి సాముచేయరు.

**మిథునం:** నిర్మాణాత్మక, వ్యూహాత్మక విషయ వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోండి.

**కర్కాటకం:** అభివృద్ధి కార్యక్రమాలు వెనువెంటనే కాక భవిష్యత్తులో కలిసి వస్తాయి.

**సింహం:** బ్యాంకు లావాదేవీలు అనుకూలిస్తాయి. ఉద్యోగాల వేటలో సఫలత సాధిస్తారు.

**కన్య :** ఏదయినా ఒక అద్భుత కార్యక్రమం చేసి నలుగురిలో అఖండ ఖ్యాతిని ఆర్జించాలనే కోరిక బలపడుతుంది.

**తుల :** బంధువలతో సంబంధ బాంధవ్యాలు పూర్వం కన్నా మెరుగవుతాయి.

**వృశ్చికం:** ముఖ్యమైన విషయాలలో తొందర పడకుండా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం ఎంతో ఉత్తమం.

**ధనుస్సు:** కుటుంబసభ్యుల పురోభివృద్ధికి విశేషంగా కృషిచేస్తారు. వృత్తి వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

**మకరం:** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి వాటిని నేర్పుగా ఉపయోగించి లాభపడండి.

**కుంభం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మీనం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరితగతిన అమరావతి నిర్మాణం

>> పూర్తయ్యేలా చూసేందుకు ఈ కేంద్రం నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. ఇక్కడ అంశాల వారీగా ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించనున్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో నాణ్యమైన చిత్రాలు అందించే సిసి కెమెరాలను ఏర్పాటుచేస్తారు. వీటినుంచివచ్చే దృశ్యాలను సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయంలోని వ్యవస్థతో అనుసంధానం చేస్తారు. వీటితోపాటు ఎంచుకున్న పని ప్రాంతాన్ని 360 డిగ్రీల్లో పరిశీలించేందుకు డ్రోన్ల సాయం తీసుకోనున్నారు. ఇవి చిత్రీకరించే దృశ్యాలను రియల్ టైం మానిటరింగ్ ద్వారా పరిశీలించనున్నారు. ప్రత్యేక డ్యాష్ బోర్డును నిపుణులతో సీఆర్డీఏ అధికారులు రూపొందిస్తున్నారు.

పురపాలక మంత్రి, సిఆర్‌డిఏ కమిషనర్, ఏడిసిఎల్ సిఎండి, ఆయా విభాగాధిపతులు, కింది స్థాయి అధికారులకు డ్యాష్‌బోర్డులో లాగిన్ అయ్యేలా ఐడి ఇవ్వనున్నారు. ఈ కేంద్రంలో నిరంతరం పనుల తీరు సమీక్షిస్తారు. అధికారులు, గుత్తేదారులు, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ల మధ్య సమన్వయంతో పనుల్లో వేగం, నాణ్యత పెరుగుతుందని భావిస్తున్నారు. నిరంతరం క్షేత్రం నుంచి వచ్చే ఇన్‌పుట్స్‌తో విశ్లేషణ చేసి పనుల భౌతిక పురోగతి, భద్రతాపరమైన చర్యలు, ఇబ్బందులు వంటి అంశాలపై నిత్యం, వార, పక్ష, నెలవారీ నివేదికలను ఇక్కడి సిబ్బంది తయారు చేస్తారు.

# మెగా డిఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల జాబితా పరిశీలన నేటి నుంచి

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ ఈ నెల25(సోమవారం)నుంచి ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనుంది. ఇందుకోసం 2 నుంచి 3 రోజులు సమయం ఇవ్వనుంది. రిజర్వేషన్ల ఆధారంగా అధికారులు కటాఫ్ మార్కులను నిర్ణయించారు. డిఎస్సీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 1:1 విధానంలో కాల్‌లెటర్లు ఇవ్వనున్నారు. వెబ్‌సైట్‌లోని అభ్యర్థుల లాగిన్‌లో నేడు కాల్ లెటర్లను అందుబాటులో ఉంచనున్నారు. ధ్రువపత్రాల పరిశీలన తర్వాత డిఎస్సీ మెరిట్ జాబితాలో ఉన్న వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయనున్నారు. ఎంపికైన వారు వచ్చే నెల రెండో వారంలో పాఠశాలల్లో చేరేలా పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ రూపొందించింది. రిజర్వేషన్లు, ధ్రువపత్రాల పరిశీలనలో జిల్లాల్లో సమస్యలు తలెత్తకుండా రాష్ట్రస్థాయి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులతో సమన్వయం చేస్తారు. టెట్ ఒక సబ్జెక్టు, డిఎస్సీ మరో సబ్జెక్టు రాసిన వారి ఫలితాలను నిలిపివేశారు. ఒక అభ్యర్థి తెలుగు భాష టెట్ రాసి, ఉర్దూ పరీక్ష రాసినట్లు తేలింది. కొందరు సాధారణ సబ్జెక్టులకు టెట్ రాసి, ప్రత్యేక విద్య పోస్టులకు డీఎస్సీ రాశారు. వాస్తవంగా వీరు టెట్ రెండో పేపర్ రాయాల్సి ఉంటుంది. మరికొందరు సాంఘికశాస్త్రానికి టెట్ , గణితం సబ్జెక్టుకు డీఎస్సీ రాశారు. మరికొందరు అర్హత పరీక్షలు ఉత్తీర్ణులు కాకుండానే డీఎస్సీకి హాజరయ్యారు. దరఖాస్తు సమయం నాటికే కోర్సులు పూర్తి చేయాలనే నిబంధన ఉన్నందున ఇలాంటి వారి ఫలితాలను నిలిపివేశారు.ఎస్జీటీ జిల్లాస్థాయి పోస్టులకు ఉత్తరాంధ్రకు చెందిన ఇద్దరు రాష్ట్ర టాపర్లుగా నిలిచారు. ఇవి జిల్లాస్థాయి పోస్టులు కావడంతో జిల్లాలోని పోస్టులు, రిజర్వేషన్ల ఆధారంగా భర్తీ ఉంటుంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన అన్నెపు శేషాద్రినాయుడు 96.401 స్కోర్‌తో రాష్ట్రంలోనే టాపర్‌గా నిలిచారు. విజయనగరం జిల్లాకు చెందిన సుంకరి మోహన్‌రావు 94.649 స్కోర్‌తో రెండో స్థానంలో ఉన్నారు. డీఎస్సీలో కొందరు ఒకటి, రెండు, మూడు పోస్టులకు సంబంధించి టాపర్లుగా నిలిచారు. వీరికి మూడు ఉద్యోగాలూ వస్తాయి. అయితే, దరఖాస్తు సమయంలో పోస్టులకు ఇచ్చిన ఐచ్ఛికాల ప్రకారమే వారు జాబ్ పొందాలి. మూడు పోస్టులకు అర్హత సాధించినా, దరఖాస్తు సమయంలో మొదటి ప్రాధాన్యం ఇచ్చిన జాబ్ కి ప్రాధాన్యమిస్తారు. ఆగస్టు 11న డీఎస్సీ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది.మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి ఎగ్జామ్స్ నిర్వహించారు. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు ఇందుకు అర్జీ చేసుకున్నారు. ఈ సంవత్సరం జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటకలో ఎగ్జామ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. వీటికి 92.90 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# ఆన్‌లైన్ దర్శన టిక్కెట్ భక్తులకు గదులు లేవా 'గోవిందా'!




## - సుప్రభాతం, తోమాల సేవల భక్తులకు ఇవ్వరట!

**తిరుమల,ఆగస్టు 24ప్రభాత వార్తప్రతి నిధి:** మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తున్న లక్కీడిప్ ఆర్జితసేవల దర్శన టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు తిరుమల కొండపై గదులు కేటాయించడం లేదని పలువురు భక్తులు ఆవేదన చెందుతున్నారు. తాము దర్శన టిక్కెట్ కలిగి ఉన్నా టిటిడి సిబ్బంది గదులు లేవంటున్నారని కొందరు భక్తులు తమ అసహనం వ్యక్తం చేస్తున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి. నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ అనేక రకాల సేవలు, పూజలు వైఖానస ఆగమోక్తంగా జరుగుతాయి. వేకువజామున 2.30గంటలకు సుప్రభాతసేవ, ఆ తరువాత తోమాల,అర్చన ,ఉదయం కల్యాణోత్సవం సేవలు నిర్వహిస్తారు. ఆర్జితసేవలైన సుప్రభాతం, తోమాల,అర్చన సేవల దర్శన టిక్కెట్లు సామాన్యభక్తులు పొందాలంటే ఎంతో పుణ్యంచేసుకోవాల్సిందే. రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, టిటిడి బోర్డు సభ్యులు సిఫార్సులపై ఎప్పుడో నెలకు ఒకటి,రెండుసార్లు ఈ సేవల దర్శనాల టిక్కెట్లు పొందే అవకాశం ఉంటుంది. అలాంటిది సామాన్యభక్తుల సౌలభ్యంకోసం టిటిడి ఆన్‌లైన్‌లో ప్రతినెలా ఆర్జితసేవల దర్శనాల టిక్కెట్లు పెద్దసంఖ్యలోనే విడుదల చేస్తుంది. ఈ టిక్కెట్లు మూడునెలల ముందుగానే దర్శనాలు బుకింగ్ చేసుకోవాలి. ఇదేగాక రోజువారీగా టిక్కెట్లు లభ్యతను బట్టి తిరుమలలోని సిఆర్ఒ కార్యాలయం కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానం ఉంది. ఆన్‌లైన్‌లో ఎవరైనా భక్తులు అదృష్టంకొద్దీ సుప్రభాతం,తోమాల సేవలు టిక్కెట్లు బుక్‌చేసుకుని ఆయా తేదీల్లో ముందురోజు తిరుమలకు వస్తే గదులు కూడా దొరకడంలేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. దర్శన టిక్కెట్లతో పద్మావతి విచారణ కార్యాలయం, సిఆర్ఒలోని టిబి కౌంటర్ ,ఏఆర్‌పి కౌంటర్‌లకు వెళితే గదులు లేవంటూ, ఇవ్వలేమంటూ సిబ్బంది చెబుతుండటంతో భక్తులు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. టిటిడి అధికారులు మాత్రం వీలైనంతవరకు దర్శన టిక్కెట్ భక్తులు తిరుపతిలో వసతి పొంది సమయానికి తిరుమలకు రావాలని చెప్పడం మరో కొసమెరుపు. సాధారణంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో తిరుమలలో 7,400వరకు గదులు భక్తులకు కేటాయిస్తున్నారు. 35వేలమంది నుండి 40వేలమంది భక్తులకు వసతి కల్పించే వీలుంటుంది. ఇందులో సిఆర్ఒ పరిధిలో 6వేల గదులు , ఎంబిసి పరిధిలో 700వరకు గదులు, పద్మావతివిచారణ కార్యాలయం పరిధిలో వెయ్యివరకు గదులు ఉన్నాయి. యాత్రికుల వసతి సముదాయాల్లో 15వేలమందివరకు లాకర్లు, విశాలమైన హాళ్ళతో విశ్రాంతి తీసుకునే సదుపాయం ఉంది. ఇందులో 2వేల వరకు గదులు ఆన్‌లైన్‌లో కేటాయిస్తారు. మిగిలిన గదుల్లో ప్రముఖులకు పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని అతిదిగృహాలు, విశ్రాంతి భవనాల గదులు కేటాయిస్తున్నారు. సిఆర్ఒ జనరల్‌లో సామాన్యభక్తులు గదులు పొందవచ్చు. ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకున్న భక్తులు సకాలంలో తిరుమలకు రాకుంటే వారికి గదులు ఇవ్వరు. అయితే శ్రీవారికి వేకువజామున జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన సేవల దర్శనాల భక్తులకు తప్పనిసరిగా గదులు కేటాయింపు ఉండాలి. కేంద్ర,రాష్ట్రమంత్రులకు, టిటిడి బోర్డుసభ్యుల నుండి సిఫార్సులు వెల్లువెత్తుతుండటంతో ఆన్‌లైన్ దర్శన టిక్కెట్ భక్తులకు గదులు కేటాయించేందుకు టిటిడి వసతికల్పన విభాగం ఉద్యోగులు తలలుపట్టుకుంటున్నారు. కాగా 10,500 రూపాయలు చెల్లించి ఆన్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సాధారణ గదులు కేటాయించేందుకు తంటాలుపడుతున్నారు. మరీ ఆన్‌లైన్ దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులకు గదులు కేటాయించే విధానం ఉండాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా తిరుమలలో వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు దర్శన టిక్కెట్ ఉంటేనే వసతి సౌకర్యం లబించనుంది. ఇప్పుడు ఆఫ్‌లైన్‌లో జారీచేసే టైమ్‌స్లాట్ టోకెన్లకు గదులు కేటాయించడం లేదు. ఎటువంటి టిక్కెట్ లేకుండా తిరుమలకు వస్తే భక్తులకు గదులు ఇవ్వడం టిటిడి నిరాకరిస్తోంది.

## అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం : మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్త ప్రతినిధి :**అక్టోబరు 2 నాటికి ఏపీలో లెగసీ వేస్ట్ (గతంలో పేరుకుపోయిన వ్యర్థాలు) పూర్తిగా తొలగిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మచిలీప్నటంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. చెత్త బయో మైనింగ్‌పై మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ...రాష్ట్రంలో ఇప్పటి వరకు 72 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు చెప్పారు. మరో 13 లక్షల టన్నులు మిగిలి ఉందని పేర్కొన్నారు. మచిలీపట్నంలో 19 వేల టనునల చెత్త తొలగించినట్లు వివరించారు. అదనపు మెషీన్లతో వేగంగా చెత్త తొలగించేలా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.'ఘన,ద్రవ్య వ్యర్థాలు తొలగించేందుకు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'దా వ్రా చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నాం. రాష్ట్రంలో రోజూ 7,500 టన్నుల ఘన వ్యర్థాలు వస్తున్నాయి. వీటి నిర్వహణకు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం.ద్రవ్య వ్యర్థాల నిర్వహణకు రెండేళ్ళలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం' అని నారాయణ తెలిపారు.

## సెప్టెంబర్12నుండి తిరుపతిలో స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు

**తిరుపతి.ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తిరుపతిలో సెప్టెంబర్ 12నుండి 14వ తేదీవరకు మూడురోజులపాటు శ్రీకృష్ణదేవరాయ స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శాస్త్రీయ నృత్య జానపద పోటీలు ఉంటాయన్నారు. బృదం నృత్యాలలో తమ ప్రతిభ చూపిన కళాకారులకు మొదటిబహుమతిగా 10వేల రూపాయలు, రెండోబహుమతిగా 6వేలు రూపాయలు, తృతీయ బహుమతిగా 3వేల రూపాయలు, సోలో నృత్యోత్సవాల్లో విజేతలకు మొదటి బహుమతి 4వేలు, రెండోబహుమతి 3వేలు. మూడోబహుమతి 2వేల రూపాయలు ,జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు మెమోంటోలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. తిరుపతి,చిత్తూరు, కడపజిల్లాల కళారారులు 12వతేదీ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రంగస్థలి కార్యదర్శి కెఎన్ రాజ,9347046608నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి ఎక్కడ?



## - మాజీ సిఎం జగన్ విమర్శ

**'విజయ వాడ, ఆగస్టు 24,ప్రభాత వార్త ప్రతినిధి :**కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తున్నట్లుగా రాష్ట్రం ఆర్థికంగా 12.02% అభివృద్ధి సాధిస్తుంటే,ప్రభుత్వ వార్షికాదాయంలో 3.08%పెరుగుదల మాత్రమే ఎందుకు నమోదైంది.'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ శనివారం 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌లో ప్రశ్నించారు. 'మేం అధికారం లోకి వస్తే రాష్ట్ర ఆదాయాన్ని చాలా వేగంగా పెంచడంతో పాటు,రుణాలు పెరగకుండా చూస్తామని ఎన్నికలప్పుడు కూటమి లోని పార్టీలు హామీనిచ్చాయి.పస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా అస్తవ్యస్తంగా మారిందని కాగ్ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. గతేడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరంలో పరిస్థితి మారుతుందని అంతా భావించారు. కానీ,ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో గత ఏడాది ఇదే సమయంతో పోల్చి చూస్తే,వస్తుసేవల పనున (జీఎస్టీ),అమ్మకం పన్నుల ఆదాయంలో తగ్గుదల కనిపిస్తోంది. 2023-24లో తొలి నాలుగు నెలల్లో వచ్చిన ఆదాయం కంటే ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో ప్రభుత్వానికి ఆదాయం 2.39% మాత్రమే పెరిగింది'అని పేర్కొన్నారు. కీలక రంగాల్లో మూలధన వ్యయం తగ్గడం వల్ల ప్రభుత్వ ఆదాయం కూడా దారుణంగా పడిపోతోందని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, అది ఆర్థిక మాంద్యాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2024- 25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం అంతకుముందు ఏడాదితోపోలిస్తే చాలా తక్కువ నమోదైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థికంగా 12.02 శాతం అభివృద్ధి సాధిస్తుంటే సొంత ఆదాయం 3.08 శాతం మాత్రమే పెరుగుదల ఎలా నమోదైందని ప్రశ్నించారు. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లోనే అదే ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితి ప్రస్ఫుటం అవుతోందని పేర్కొన్నారు. గత ఏడాది ఇదే సమయంలో పోలిస్తే వస్తుసేవల పన్ను, అమ్మకం పన్నుల ఆదాయంలో తగ్గుదల కనిపిస్తోందని వివరించారు. ఈ 14 నెలల్లో టిడిపి ప్రభుత్వం రూ.1,86,361 కోట్లు అప్పులు చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 56 శాతం కూటమి ప్రభుత్వం 14 నెలల్లో చేసిందని తెలిపారు. ఆదాయం వృద్ధి తక్కువగా ఉండటం, అప్పులు పెరగడం ఆందోళన కలిగిస్తోందని జగన్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అసత్యాలను చాలా చాకచక్యంగా ప్రచారానికి వినియోగించుకుంటున్నారన్నారు.ఏ సంక్షేమ పథకాన్ని ఆయన చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారు.ఏ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రచారంతో సరిపెట్టుకుంటున్నారు." స్త్రీ శక్తి" పథకం అమలులో మహిళలకు ఆశించిన ప్రయోజనం లేకుండా చేసారన్నారు.తల్లివందనం పేరుతో తల్లులను తీవ్రంగా వంచించారన్నారు.వైకాంగ్రెస్ పార్టీపై తప్పుడు కేసులు పెడుతున్నారు.అన్యాయంగా మా పార్టీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారు.వీటన్నింటికి మూల్యం చెలిస్తారు.

## బసవ ఎక్స్‌ప్రెస్‌కు ఐసిఎఫ్ బోగీలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24,ప్రభాతవార్త :**రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్-బాగల్ కోట్-మైసూర్‌ల మధ్య తిరిగే బసవ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 25నుంచి ఐసిఎఫ్ బోగీలతో నడపాలని రైల్వే శాఖ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలతో మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే నెంబర్ 17307-08బసవ ఎక్స్‌ప్రెస్‌కు ఇటీవల వరుసగా ఏర్పడుతున్న బ్రేకింగ్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్యల కారణంగా ఈ రైళ్లు గంటలకొద్ది తీవ్ర ఆలస్యంతో తిరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. తద్వారా ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యం, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎల్‌హెచ్‌బీ బోగీలకు బదులు, చెన్నైలోని పెరంబూర్ ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసిఎఫ్)ఉత్పత్తి చేసే ఐసిఎఫ్ బోగీలతో నడపాలని రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా మైసూర్ నుండి బాగల్ కోట్ వెళ్లే నెంబర్ 17307బసవ ఎక్స్‌ప్రెస్‌కు నేటి నుంచి (ఈ నెల 25సోమవారం),బాగల్‌కోట్ నుంచి మైసూర్‌కు వెళ్లే నెంబర్ 17308బసవ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26మంగళవారం నుంచి ఐసిఎఫ్ బోగీలతో నడపాలని

ఈ మేరకు రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# కేంద్రీకృత విధానాల కన్నా వ్యవస్థ ఆధారిత పాలన మేలు

## పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ హేమాంగ్‌జోషి



తిరుపతి ఐఐటిలో పాల్గొన్న ఎంపి జోషి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 24 ప్రభాతవార్త** ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న రాజకీయ,సామాజిక, సాంకేతిక పరిణామాల దృష్ట్యా భారతదేశానికి వ్యక్తి కేంద్రీకృత విధానాల కన్న వ్యవస్థ ఆధారిత పాలన ఎంతో అవసరమని పార్లమెంటు సభ్యుడు డాక్టర్ హేమాంగ్‌జోషి అన్నారు. ఆదివారం తిరుపతి ఐఐటిలో డీకోడింగ్ డేమాక్రసి: ఎ కన్వర్సేషన్ ఆన్ పాలసీ పాలిటిక్స్ అండ్ గవర్నెన్స్ అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్‌కు గురజాత్ వదోదర లోక్‌సభ సభ్యులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఐఐటిలో మాపవీయ శాస్త్రాలు మరియు సామాజిక శాస్త్రాల విభాగం నీతిబోధ్ దిపాలసీ క్లబ్ ఆఫ్ ఐఐటి సహకారంతో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన కోసం డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులతో విద్యార్థులను మమేకం చేస్తున్నారు. ఐఐటిలోని మాస్టర్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విద్యార్థులకు కోసం ఓ ఆకర్షణీయమైన ఇంటరాక్టివ్ సెషన్‌ను ఏర్పా టు చేసారు. ప్రజా స్వా మ్యం పాలన మరియు ప్రజా విధానం యొక్క డైనమిక్స్‌పై చర్చల్లో డాక్టర్ మేమాంగ్‌జోసి విద్యార్థులు, అధ్యాపకులు,విధాన ఔత్సాహికులతో సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ శశిధర్ గుమ్మా మెడరేట్ చేసారు. ఈ సందర్బంగా విద్యార్థులనుద్దేశించి హేమాంగ్‌జోషి ఫిజియోధెరిపి,మానవ వనరుల నిర్వహణ మరియు విద్యార్థి నాయకత్వంలో గొప్ప నేధ్యం కల్గిన మొదటి సారి రాజకీయ నాయకుడైన డాక్టర్ జోషి తన స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. తన తల్లి దండ్రులను ఒప్పించటం నుంచి తప వైద్య బ్యాచిలర్ తర్వాత హెచ్ ఆర్‌లో మాస్టర్స్ చేసామని వివరించారు. 50వేల మందిని ప్రభావితం చేసిన పదోదర మున్సిపల్ కార్పొరేషన్ ఎడ్యుకేషన్ కమిటి వైస్ చైర్మెన్‌గా తన ఎగుదలను గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. రాజకీయ కుటుంబవారసత్వం లేకుడానే ఆయన తన ఎదుగుదలను వివరించారు.యువతకు సాధికారిత కల్పించటంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపిందని లక్ష మంది రాజకీయేతర వ్యక్తులను దేశ నిర్మాణంలో అనుసంధా నించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపు ఆయన ప్రస్తావించారు.ఈ సెషన్‌లో విధాన విశ్లేషణ అధ్యయనం జరిగింది. జోషి సమతుల్య కేస్ స్టడీలను ప్రదర్శించారు, నిరుపేద విద్యార్థులకు విద్యను అందించటం మరియు సామాజిక అభ్యున్నతికి లక్ష్యంగా 'నవోదయ విద్యాలయాన్ని' ఆయన ప్రసంశించారు. వ్యక్తి కేంద్రీకృత విధానాల కంటే వ్యవస్థ ఆధారిత పాలన అవసరాన్ని ఆయన నొక్కి వక్కాణించారు.

## భార్యపై కోపంతో కూతురును నీళ్లలోకి విసిరేసిన భర్త

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** భార్యపై కోపంతో ఓ భర్త కన్న కూతురును కర్కశంగా బుడమేరులోకి విసిరేసి వెంటనే అక్కడ నుంచి పారిపోయాడు. నాన్న వెంట వెళ్లిన ఆ చిన్నారికి ఏం తెలుసు ఇలా జరుగుతుందని. స్థానికులకు ఆ చిన్నారి ఏడుపులు వినిపించాయి. అందరి మనసులను కలచివేస్తోంది. చిట్టినగర్‌కు చెందిన కానూరు వెంకటస్వామి, పోలమ్మలు భార్యాభర్తలు. వీరిద్దరూ చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు సేకరిస్తారు. వాటిని అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు. వీరికి ఆరుగురు పిల్లలు. చివరి పాప అంజమ్మకు 3 నెలలు. పోలమ్మ పుట్టింటికి కాన్పు నిమిత్తం వచ్చింది. ప్రస్తుతం ఆమె అక్కడే ఉంటోంది. శుక్రవారం రాత్రి అక్కడికి భర్త వచ్చాడు. భార్యతో చిన్న విషయమై గొడవ పడ్డాడు. అది కాస్త పెద్దదిగా మారింది. దాంతో ఆ రాత్రి 8 గంటల సమయంలో చివరి కుమార్తె అయిన అంజమ్మను తన వెంట తీసుకుని కోపంతో వెళ్లిపోయాడు. న్యూ రాజరాజేశ్వరీపేట బుడమేరు వంతెన పైనుంచి శిశువును బుడమేరులోకి విసిరేసి, పారిపోయాడు. రాత్రి 9.30 గంటల సమయంలో స్థానికుడు బేతాళం నాగరాజుకు చిన్నారి ఏడుపులు వినిపించాయి. ఆ పాపను చేరదీశాడు. స్థానికుల సాయంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అప్పగించగా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆధారాల కోసం సీసీ కెమెరాలను పరిశీలించడం ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల వారిని విచారించారు. శనివారం ఉదయం చిన్నారి తల్లి పోలమ్మ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. భర్త తనతో గొడవ పడి పాపను తీసుకుపోయాడని కన్నీటిపర్యంతమయ్యారు. చిట్టినగర్ కొండపై ఉన్న తన ఇంటికి వెళ్లి భర్త, బిడ్డ కోసం వెతికానని వారి ఆచూకీ లేక రాత్రంతా వెతుకుతూనేఉన్నామన్నారు.

# విజయవాడలో నేటి నుంచి గాంధీ బునకర్ మేళా - 2025

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుండి అనగా ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 7 వరకు విజయవాడలో గాంధీ బునకర్ మేళా ను శ్రీ శేష సాయి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని చేనేత మరియు జౌళీ శాఖ కమిషనర్ జి. రేఖారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన- 2025 ఈ నెల 25సోమవారం నుండి సెప్టెంబర్ 7వ తారీఖు వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ వస్త్ర ప్రదర్శనలో ఏపీ, తెలంగాణా, ఉత్తర ప్రదేశ్, బెంగాల్, మధ్యప్రదేశ్, హర్యాణా, ఝార్ఖండ్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, ఛతీస్ గడ్, బీహార్ తదితర 14 రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలతో పాటు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధర్మవరం, మదనపల్లి, వెంకటగిరి, మంగళగిరి, బందరు పేటు, అంగర, పులగుర్త, మాధవరం, కాటన్ చీరలు, సీకో టస్సరు సిల్క్ చీరలు, పట్టు చీరలు, ధోవతులు, లుంగీలు, మంగళగిరిచీరాల డ్రస్ మెటీరియల్స్, పెద్దాపురం శిల్క్ పొందూరు కాటన్ షర్టింగ్, గద్వాల్, పోచంపల్లి చీరలు, డిజైన్ బెడ్ షీట్స్, వరంగల్ డర్రీలు అండ్ డోర్ మేట్స్, కలంకారీ మరియు ఇతర అనేక రకములైన చేనేత వస్త్రములు 104 స్టాల్స్ లో అందుబాటు ధరలలో లభిస్తాయని వివరించారు. ఈ వస్త్ర ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని తెలిపారు. అలాగే వస్త్ర ప్రదర్శన ప్రాంగణంలో ఫుడ్ కోర్టు కూడా ఉంటుందన్నారు. వంద శాతం నాణ్యమైన చేనేత వస్త్రాలు లభిస్తాయని తెలిపారు.

# తిరుమల సమాచారం

## వారాంతంలో తగ్గిన భక్తులు

### - ఐదు గంటల్లోనే శ్రీవారి దర్శనం



**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్త ప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వారాంతం ఆదివారం భక్తులు రద్దీ తగ్గింది. గత రెండువారాలు కిటకిటలాడిన తిరుమల శని, ఆదివారాలు బాగా భక్తులు తగ్గుముఖం పట్టారు. ఆదివారం ఒక్కరోజే సెలవు రావడం, పైగా బుధవారం వినాయకచవితి పర్వదినం ఉండటంతో ఏడుకొండలు మోస్తరుగా భక్తులతో ఉంది. ఆదివారం ఉదయానికి వైకుంఠమ్‌లోని కంపార్టుమెంట్లలో సాధారణంగా భక్తులు ఉండటంతో ఉదయం వచ్చిన భక్తులను వచ్చినట్లే ఆలయంలోనికి అనుమతించారు. ఆపై మధ్యాహ్నం వరకు కూడా టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులు, ముందుగా ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు పొందిన భక్తులకు మూడుగంటల్లోనే స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం కలిగింది. ఆదివారం సాయంత్రం వరకు 42వేలమంది భక్తులు మహాలఘులో దేవదేవుడిని దర్శించుకున్నారు. శనివారం అర్ధరాత్రివరకు 83,858మంది భక్తులకు దర్శనం కల్పించారు. మరో మూడునాలుగురోజులు ఇదే తరహాలో మోస్తరుగా భక్తులు ఉంటారని టిటిడి అంచనావేసింది.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు : ప్రముఖులు




**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని, దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్‌భీమపాక, విద్య,మహిళ,యువజన క్రీడ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు వరాహస్వామికి ఏకాంత అభిషేకం



**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివరాహక్షేత్రం తిరుమలలో సోమవారం ఉదయం భూవరాహస్వామికి ఏకాంత అభిషేకం అర్చకులు నిర్వహిస్తున్నారు. వరాహస్వామి జయంతి సందర్భంగా ఉదయం కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం చేపడతారు. ఆ తరువాత పాలు,పెరుగు,తేనె,చందనం, పసుపు, కొబ్బరిజలం వివిధ రకాల పండ్లతో తయారుచేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంత అభిషేకం నిర్వహిస్తారు. తిరుమలలో ఆగమశాస్త్రం ప్రకారం వరాహస్వామికి తొలిపైజ, తొలినైవేద్యం , తొలి దర్శనం జరుగుతోంది.

# కాల్ లెటర్లు లేవు.. మెసేజ్‌లు రాలేదు!

## - ఆందోళనలో మెగా డిఎస్సీ అభ్యర్థులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త** నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో సోమవారం ఉదయం 9 గంటలకు మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం కానుంది. అయితే ఎంపికైన అభ్యర్థులకు కాల్ లెటర్లు, మొబైల్స్ మెసేజ్లు రాకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుందా? లేదా? అన్నది అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. జూన్ 6 నుండి జూలై 2వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఆగస్టు 2న ఫైనల్ కీ ను విద్యాశాఖ విడుదల చేసింది. అదేవిధంగా 11న స్కోర్ కార్డు ను కూడా విడుదల చేసింది. 11 రోజులు తర్వాత 22వ తేదీ రాత్రి మెరిట్ లిస్టును కూడా విడుదల చేసింది. ఆ మెరిట్ లిస్టు ఆధారంగా తమకు ఎన్ని మార్కులు వచ్చాయి, తాము అర్హత సాధించామ లేదా అన్నది అభ్యర్థులు తెలుసుకున్నారు. అదేవిధంగా అభ్యర్థులు అర్హత సాధించడంతో ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఎంపికైన అభ్యర్థులకు సోమవారము సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తామని, ఎంపికైన అభ్యర్థులు అన్ని విద్యార్హత సర్టిఫికెట్లతో రావాలని, సూచిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారకంగా ప్రకటించడం జరిగింది. అందుకు సంబంధించి దాదాపు 20 టీమ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ టీం సభ్యులకు శనివారం సాయంత్రం సర్టిఫికెట్లు పరిశీలన కేంద్రంలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను కూడా జిల్లా విద్యాశాఖ సిద్ధం చేసింది. ఎప్పటికైనా అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్ లో కాల్ లెటర్లు వస్తాయని, తమ మొబైల్ కు మెసేజ్లు కూడా వస్తాయని విద్యాశాఖ ప్రకటించింది. అయితే ఆదివారం సాయంత్రం వరకు అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్లు రాలేదు, మొబైల్ కు మెసేజ్ లు కూడా రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను ఒకరోజు మాత్రమే నిర్వహిస్తామని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యాశాఖ అధికారులను సంప్రదిస్తే టెక్నికల్ సమస్య ఉందని, దానిని రాష్ట్రం ఉన్నత అధికారులు పరిష్కరిస్తున్నారని, రాత్రి లోపు అభ్యర్థులకు కాల్ లెటర్లు, మెసేజ్ లు వస్తాయని చెబుతున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుందా ? లేదా? జరిగితే ఈ ప్రక్రియను మరో రెండు రోజులు పొడిగిస్తారా ?లేదా? అన్నది కూడా అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

# పుణ్యక్షేత్రంలో వినాయకచవితి సమష్టిగా ప్రశాంతంగా జరుపుకోండి

## - కేంద్రమంత్రి భూపతిరాజుశ్రీనివాసవర్మ

**తిరుపతి,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో సికింద్రాబాద్ తరువాత తిరుపతిపుణ్యక్షేత్రంలో ప్రశాంతవాతావరణంలో వినాయకచవితి పండుగను పెద్దఎత్తున జరుపుకోవండ ఆనందదాయకమని కేంద్రమంత్రి భూపతిరాజుశ్రీనివాసవర్మ తెలిపారు. ప్రతి ఇంటా ఉన్నంతలో జరుపుకునే వినాయకచవితి పండుగకు తిరుపతిలో వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ నాయకులు ఏర్పాట్లు చేయడం బావుందన్నారు. హిందువుల అత్యంత ముఖ్యమైన పండుగ వినాయకచవితి అన్నారు. అందరూ కలసి సమిష్టిగా ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని కోరారు. తిరుమల,తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుపతిలోని వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు కార్యాలయాన్ని సందర్శించారు. ఇక్కడ వినాయకుని ప్రతిమకు పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం అందుకున్నారు. వినాయకవిగ్రహాలు నెలకొల్పి పూజలు చేసే మండపాల నిర్వాహకులు ,వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ సూచించే నిబంధనలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కేంద్రమంత్రి ఆకాంక్షించారు.అంతకుముందు కేంద్రమంత్రి వర్మకు కమిటీ సభ్యులు గుండాల గోపీనాథరెడ్డి, ఊకావిజయకుమార్,సదాశివం, అనూషరామకృష్ణ, డిపి ఆనంద్, మల్లారపు వాసు, గోపీప్రసాద్, గంటసాల కృష్ణ, నరేశ్,బాలాజీ, కొండే చెంగారెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి,వరప్రసాద్ సాదర స్వాగతం పలికారు.



వార్త


అనుభవమనేది మనకున్న ఒకే ఒక్క గురువు. మనం జీవితాంతం ఎన్నో విషయాల గూర్చి మాట్లాడవచ్చు. తర్కించవచ్చు. కానీ ఒక సత్యమైన విషయాన్ని అనుభవించేంతవరకు అది అర్థం కాదు.

-స్వామి వివేకానంద

# వీధి కుక్కలకు ముకుతాడు!

వీధికుక్కల బెడదకు సరికొత్త పరిష్కారం దొరికింది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలోని వీధి కుక్కలన్నిటినీ షెల్టర్లకు తరలించాలన్న తీర్పుపై జంతు ప్రేమింకుల నుంచి వచ్చిన అభ్యంతరాలపై సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం సమీక్షించి తీర్పును తిరగరాసింది. ఈసారి వీధి కుక్కల బెడద తొలగించుకునేందుకు జాతీయ విధానాన్ని రూపొందించడానికి వీలుగా సర్వోన్నత న్యాయస్థానం పలు మార్గదర్శకాలు సూచించింది. ముందు వీధికుక్కల దాడుల వలన ఢిల్లీ,ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతున్నాయన్న సమాచారాన్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం ఎనిమిది వారాల్లోపు వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఒక్క కుక్క కూడా రోడ్డు మీద కనపడరా దని ఆదేశించారు. ఈ చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నించే సంస్థలపై కఠిన చర్యలు తప్పవని నిర్దేశించారు. మానవతా దృక్పథమే కాకుండా సాధ్యాసాధ్యాలను కూడా కోర్టు పరిశీలించకపోవడం కరెక్టు కాదని కేంద్ర మాజీ మంత్రి జంతు హక్కుల కార్యకర్త మేనకాగాంధీ భావించారు. ఢిల్లీలో మూడులక్షల కుక్కలుండగా వాటికోసం ఏర్పాటు చేయాల్సిన మూడు వేల షెల్టర్లకు రూ.15వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితి ఢిల్లీ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా భారతీయులు అను సరించిన సైన్సు ఆధారిత విధానాల నుంచి వెనుకడుగు వేసినట్లుందని కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. వీటన్నిటి నేపథ్యంలో మూగజీవుల పట్ల ఎంతో కఠినాత్మక వైఖరి కూడదన జంతు ప్రేమికుల అభ్యర్థనతో త్రిసభ్య ధర్మాసనం పలు మార్గదర్శకాలు సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ మరణాలు ఏటా 18వేల నుంచి20వేలవరకు ఉంటాయి. వీటిలో రేబిస్‌కు గురైన వారి మరణాల వాటాలో భారత్‌లో 38 శాతం. ఒక్క 2024లోనే దేశంలో 37.17లక్షల కుక్కకాటు కేసులు నమోదయ్యాయి. అంటే దేశవ్యాప్తంగా సగటున రోజుకి 10వేల కేసులు. ఇలాంటివి విన్నప్పుడు ఒళ్లు జలదరి స్తుంది. కుక్కకాటుకు గురై చనిపోయిన వారిలో అధికులు చిన్నపిల్లలే. వీధికుక్కల నియంత్రణ పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే ఇలా జరుగుతోందన్నది సర్వవిదితం. స్థానిక సంస్థలు ఈ పద్ధతులను గత కొంత కాలంగా ప్రభుత్వాలు పాటించ నందునే ఇప్పుడిలాంటి పరిస్థితి తలెత్తింది. వివిధ రాష్ట్రాల్లో కుక్కల గణాంకాలు చూస్తే బాగా పెరిగిపోయాయి. అప్పుడు నియంత్రణలో నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు వీధి కుక్కల వీరంగాన్ని భరించలేని పరిస్థితికి తెచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వ యాజమాన్య సంస్థలే బాధ్యత వహించాలి. మూగజీవాల జనన నియంత్రణ (2003) చట్టానికి విరుద్ధమని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానియన్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్, పెటా వంటి సంస్థలు ఆరోపిస్తున్నాయి. వీధికుక్కల బెడద తీవ్రం కావడానికి స్థానిక సంస్థల బాధ్యతారాహిత్యమే ప్రధాన కారణమని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనంకూడా నిర్ధారించింది. తాజాగా తీరునపలో రేబిస్ వ్యాధికారక శునకాలను మాత్రమే షెల్టర్‌కు తరలించాలని, దేశవ్యాప్తంగా ఇదేవిధానాన్ని అవలంబించాలని ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ విక్రమ్‌నాథ్‌నేతృత్వంలో జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాలు వీధికుక్కల బెడదపై సమీక్షించారు. వీధి కుక్కలకు బహిరంగ ప్రదేశాల్లో ఆహారం అందించడం చట్ట విరుద్ధమని ధర్మాసనం స్పష్టంచేసింది. వీధికుక్కల సంరక్షణలో పలు సూచనలు ఆచరణాత్మకంగా పేర్కొన్నారు. వీధి శునకాలకు టీకాలు ఇవ్వడంతోపాటు సంతాననిరోధక చికిత్సల తర్వాతనే బయటకు వదలాలని ఆదేశించింది. దీని వలన వీధికుక్కల వలన ఏర్పడే సమస్యలను తగ్గించవచ్చునని అభిప్రాయపడింది. నియంత్రణ లేకుండా శునకాలకు ఆహారం ఇవ్వడమే జనావాసాల్లో అవాంఛనీయఘటనలకు కారణమని ధర్మాసం అభిప్రాయపడింది. కుక్కలను పెంచుకోవాలనుకునే వారు వాటిని తమ ఇంటిలోనే ఉంచుకొని మునిసిపల్ అధికారుల అనుమతి తీసుకోవాలి. వీధికుక్కలకైతే నిర్దేశిత ఫీడింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటికి ఆహారం అందించే శాశ్వత ప్రాతిపదికన స్థలాలను గుర్తించే బాధ్యత మునిసిపాలిటీలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రతి మునిసిపల్ వార్డులోనూ వీధిశునకాలకు ఆహారం అందించే ఆహార కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి బయట బోర్డులు పెట్టాలని ఢిల్లీమునిసిపల్ కార్పొరేషన్‌ను ధర్మాసనం ఆదేశించింది. వీధికుక్కల దత్తత కోసం ప్రత్యేక ప్రమాణాలు పాటించాలని జంతు ప్రేమింకులకు సలహా ఇవ్వడం విశేషం. ఆయా కుక్కల సంరక్షణ బాధ్యత పూర్తిగా వారిపైనే ఉంటుంది. తీర్పుసవరణపై జంతు హక్కుల పరిరక్షణ సంస్థ 'పెటా' ప్రత్యేకించి ' ప్రతి కుక్కకూ ఓ రోజొస్తుంది' అనే వ్యాఖ్యను ప్రకటించారు. దేశంలో జంతు హక్కుల కోసం 'పెటా' పోరాడుతోంది. వీధికుక్కల కోసం మంచినీటిని, మంచి ఆహారాన్నే అందించాలన్న నినాదం వారిది. తాజా తీర్పువలన అటు ప్రజలకు కానీ, వీధికుక్కలకు కానీ ఎలాంటి అపకారం జరుగదని 'పెటా' ప్రకటిస్తోంది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు తాము మధ్యంతర ఉత్తర్వులలో పలుసూచనలు, జాగ్రత్తలు వివరించినప్పటికీ ప్రత్యేక జాతీయవిధానం అవశ్యకతఉందని, అందుకోసం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పశు సంవర్ధక శాఖల కార్యదర్శులకు ఆయా స్థానిక పరిస్థితుల మీద ఆధారపడి సూచనలు చేయమని ధర్మాసనం అవకాశంకల్పిస్తూ నోటీసులు పంపింది. స్థానిక సంస్థలు నిరంతర పర్యవేక్షణలో లోటుపాట్లకు ఆస్కారం లేకుండా ధర్మాసనం మార్గదర్శకాలను పాటిస్తే వీధికుక్కల వీరంగాలను నియంత్రించగలిగే అవకాశముంది.

చెడుని చాలా తేలికగా వదిలించుకోవచ్చు. ఎందుకంటే చెడుకు కాళ్లే లేవు. కాళ్ల మీద అది తనకు తానుగా నిలబడటానికి.



మహాత్మా గాంధీ

సులువుగా 20 మందికి సలహాలు ఇవ్వగలను. వాటిని పాటించవలసిన వారిలో ఒకణ్ని కావడమే కష్టం.



షేక్స్పియర్

# ప్రజావాక్కు



### సమన్వయంతో ముందుకు రావాలి

సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులను అరికట్టేందుకు మార్గదర్శకాలురూపొందించాలన్న సుప్రీంకోర్టు ఆలోచన సమాజ ప్రయోజనాల దృష్ట్యా ఆహ్వానించదగినది. సోషల్‌మీడియా వేదికలు వాస్తవానికి ప్రజాస్వామ్య చర్చలకు, ఆలోచనల మార్పిడికి ఉపయోగపడాలి. కానీ ఇవి నేడు విభేదాలను రెచ్చగొట్టే, ప్రైవసీని ఉల్లంఘించే వేదికలుగా మారడం ఆందోళనకరం. భావ స్వేచ్ఛ అనేది ఇతరులను అవమానించడానికిలేదా మతభావాలను దెబ్బ తీయడానికి అనుమతి ఇవ్వదు. కానీ, తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు, వ్యక్తిగత దాడులు సామాజిక సమతుల్యతను భంగం చేస్తున్నాయి. కాబట్టి ఈ సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వం, చట్టవ్యవస్థ, సోషల్ మీడియా సంస్థలు సమన్వయంతో ముందుకు రావాలి.

- సి హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతోఅవసరం. రోజుకు కనీసం పది నిమిషాల పాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తి పలకాలి.

- కె.రామారావు, నల్గొండ

### క్రమశిక్షణ అవసరం

టి.వి.లలో ప్రసారమయ్యే డిబేట్లలో అన్ని పార్టీల ప్రతినిధులు, రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారు. యాంకర్లు అడిగే ప్రశ్నలకు వారు సమాధానం చెప్పాలి. కానీ వారిలో క్రమశిక్షణ లోపిస్తోంది. ఒకరు మాట్లాడుతుంటే మరోకరు అనవసరంగా కలగజేసుకుని గట్టిగా మాట్లాడుతుంటారు. అప్పుడప్పుడు మూడో వ్యక్తి కూడా తన అభిప్రాయాన్ని వెలుబుచ్చు తుంటారు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలని తాను వారికి మరల అవకాశమిస్తానని యాంకర్లు మర్యాదగా మందలిస్తున్నా వినిపించుకోరు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఆధిపత్య ధోరణి పనికిరాదు

ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు ఇరాన్ ఇజ్రాయేల్ యుద్ధం కావొచ్చు బలమైన ఆర్థిక వ్యవస్థలు అని చెప్పుకున్న దేశాలు తోకముడిచాయి. ఎందుకని ఉక్రెయిన్ తో వారికి నిత్యావసరాల అవసరం ఉంది. ఇరాన్‌తో ఇంధన అవసరాలు ఉన్నాయి. చిన్న దేశాలను బెదిరించి తమ గుప్పిట పెట్టుకోవడమే లక్ష్యంగా పెద్ద దేశాలు పావులు కదుపుతున్నాయి కాకపోతే వాటిపైన దాడి ఒక్కోసారి కొంచెం హెచ్చు స్థాయిలోనో కొంచెం తక్కువ స్థాయిలోనో ఉంటున్నాయి. ఈ యుద్ధాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక మాంద్యాలు, ధరల పెరుగుదలలు, సరఫరా వ్యవస్థలు దెబ్బతినడం అన్నింటికీ మించి మానవ హననం జరుగుతుంది అనేది ఒక వాస్తవమే. ఇక్కడ ఇంకోటి కూడా గమనించాలి ఈనాడు చిన్న దేశాలు పెద్ద దేశాలకు బయపడడం లేదు. ఇదే ఇప్పుడు ప్రపంచం ముందు ఉన్న చిత్రం. ఇక ఎంత మాత్రం ఆధిపత్య ధోరణి పనికి రాదు.

- భారత అవినాష్, జనగామ

### బదలీలకు షెడ్యూల్ ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు, టీజీటీల బదిలీలను నిర్వహించాలని మరియు దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీచర్స్ కోరుతున్నారు. డీఎస్సీ 2025 నిర్వహణకు ముందు బదలీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, డీఎస్సీ 2018 ద్వారా నియమితులైన మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి. ఇదివరకే అనేకసార్లు ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో, ఇప్పటికైనా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

### మాదకద్రవ్యాలపై నియంత్రణ అవసరం

మద్యం, మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. నవతరాన్ని కాపాడాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోకి మత్తు పదార్థాలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. కాలేజీలు, స్కూళ్ల వద్ద నిఘాను ఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలపై నిఘా ఉంచాలి.

-డి. వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చదువే కాదు.. పరిశుభ్రత కూడా హక్కే!

**ప్రభుత్వంవిద్యా హక్కు గురించి పదేపదే చెప్పడం అందరికీ తెలిసిందే. అయితే ఆ హక్కులో భాగంగా పరిశుభ్రత కూడా ఒక భాగంగా పరిగణించాలి. చదువు నేర్చుకునే వాతావరణం పరిశుభ్రంగా ఉండకపోతే, విద్యార్థి ఏ విధంగా ఆధ్యయనం పై దృష్టి పెట్టగలడు? అలాంటి వాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన ప్రాథమిక విషయాలను కూడా పట్టించుకోకపోతే, విద్యా వ్యవస్థపై నమ్మకం ఎలా కలుగుతుంది? తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించడ మంటే, వారికి ఉత్తమమైన భవిష్యత్తు కల్పించాలనే ఆకాంక్ష. కానీ వారు కనీస పరిశుభ్రత కోసం కూడా ప్రభుత్వం కళ్లు చూసి కూర్చోవాల్సిన పరిస్థితి చాలా బాధాకరం. ఈ చిన్న మొత్తాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల లక్షలాది విద్యార్థుల ఆరోగ్యం, గౌరవం, అభివృద్ధి సంకటంలో పడుతోంది. ఇది కేవలం ఆర్థికంకాదు, ఇది మానవతా అంశం. ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సకాలంలో విడుదలయ్యేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేయాలి. విద్యార్థులకు అవసరమైన నిత్యవసరాలు ప్రతి నెలా సమయానికి అందేలా చూడాలి.**



అప్పన్న గొనప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేయబడ్డ ముఖ్యమైన విద్యాసంస్థలు. రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ గురుకులాలు వంటి అనేక శ్రేణుల్లో ఈ విద్యాసంస్థలు పని చేస్తున్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా విద్య, వసతి, భోజనం, యూనిఫాం వంటి సదుపాయాలు లభిస్తున్నా, వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత కోసం ప్రభుత్వం నెలకు ఒక్కో విద్యార్థికి 100 చొప్పున కాస్మెటిక్ ఛార్జీ కేటాయించేది. ఈ మొత్తం ద్వారా టూత్‌పేస్ట్, బ్రష్, సబ్బు, నూనె, షాంపూ వంటి నిత్యావసరాలను కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ గత ఐదేళ్లుగా ఈ నిధులు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యావసర వస్తువుల కొరత వల్ల విద్యార్థులు పరిశుభ్రతను పాటించలేకపోతున్నారు. ఇది శారీరక ఆరోగ్యంపైనే కాకుండా, మానసిక స్థితిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. చిన్న వయస్సులో ఉన్న పిల్లలు పరిశుభ్రమైన వాతావరణంలో జీవించాలి. వారు ఆరోగ్యంగా ఉండాలంటే, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి. కానీ ఈ సామాన్ల కొరత వల్ల విద్యార్థులు చర్మ వ్యాధులు, దంత సమస్యలు, జుట్టు తడిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇంకా ఎక్కువగా బాధ్యత కలిగినది. ఈ పరిస్థితి వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం. ఇతర విద్యార్థులతో కలిసిమెలిసి ఉండాల్సిన సమయంలో, తాము పరిశుభ్రంగా లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. ఇది వారి వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. ఈ నిధులు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ, అవి విద్యార్థుల వరకూ చేరడం లేదు. మధ్యస్థాయిలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణలేకపోవడం వల్ల ఈ నిధులు నిలిచిపోతున్నాయి. ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ ఉండడం ఒక వైపు అయితే, వాటి అమలు స్థాయిలో పూర్తిగా విఫలమవుతోంది. పాఠశాల యాజమాన్యాలు కూడా సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల విద్యార్థులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అధికారుల కృషి ఉన్నా, వ్యవస్థ మొత్తం పటిష్టంగా పనిచేయకపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇటీవల ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుంచి కాస్మెటిక్ కిట్లు అనే కొత్త కార్యక్రమాన్ని ప్రకటించింది. ఇందులో బ్రష్, టూత్‌పేస్ట్, షాంపూ, ఆయిల్, సబ్బు, బాడీ లోషన్, క్రీమ్ వంటి 12 నిత్యావసర వస్తువులను విద్యార్థులకు ఉచితంగా అందించనున్నట్లు తెలిపింది. మొదటి విడతగా 4800 మందికి ఈ కిట్లు పంపిణీ చేయనున్నట్లు సమాచారం. కానీ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య దాదాపు 1.5 లక్షల మంది. అలాంటి పరిస్థితిలో ఇది నామమాత్రపు పరిష్కారంగా మాత్రమే మిగిలిపోతోంది. ఈ కిట్ల పంపిణీలో సమగ్రత లేదు. అన్ని పాఠశాలలకు, ప్రతి విద్యార్థికి సమానంగా అందించాలన్న నిబద్ధత స్పష్టంగా కనిపించడం లేదు. పైగా, ఇవి తాత్కాలిక చర్యలుగా కాకుండా శాశ్వత పథకంగా కొనసాగించాలన్న దిశగా ప్రభుత్వంలో స్పష్టత లేదు. కేవలం కొందరి వరకు పరిమితమైన కార్యక్రమం మూలంగా విద్యార్థులలో అసమానతలు కలుగుతాయి. సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించాలంటే, ప్రతి విద్యార్థికి నెలవారీగా నిధులు నేరుగా అందేలా చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి విద్యార్థికి నెలకు100 చొప్పున నిధులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నేరుగా జమయ్యే విధంగా వ్యవస్థను రూపొందించవచ్చు. లేదా ప్రతి పాఠశాల స్థాయిలో నిత్యవసర వస్తువుల కొనుగోలుకు ప్రత్యేకంగా నిధులను కేటాయించి, ఆ పంపిణీకి పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి. విద్యార్థుల పేరు మీద ఆయా పాఠశాలలు నమోదై ఉండే విధంగా సమాచార వ్యవస్థను నిర్మించవచ్చు. ఒక చిన్న చర్య అయినా, విద్యార్థుల జీవితాల్లో ఇది చాలా పెద్ద మార్పును తీసుకురాగలదు. పరిశుభ్రత కేవలం ఆరోగ్యానికి సంబంధించిన అంశం కాదు. అది ఒక వ్యక్తి గౌరవానికి, ఆత్మవిశ్వాసానికి, అభివృద్ధికి సంబంధించిన అంశం. ఒక బాలబాలిక పరిశుభ్రంగా ఉండే అవకాశం కలిగినప్పుడు, అతని మనోవృత్తిలో కూడా మార్పు వస్తుంది. పరిశుభ్రమైన జీవనశైలి అతని ఆలోచనలను, వ్యవహార శైలిని, నైతిక విలువలను తీర్చిదిద్దుతుంది. అలాంటి పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ బాధ్యతను నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు మానసికంగా హీనభావనకు లోనవుతున్నారు. ప్రభుత్వ నిధులు ఉన్నా అవి విద్యార్థుల వరకూ చేరకపోవడం అనేది చాలా దురదృష్టకరం. ప్రభుత్వంవిద్యా హక్కు గురించి పదేపదే చెప్పడం అందరికీ తెలిసిందే. అయితే ఆ హక్కులో భాగంగా పరిశుభ్రత కూడా ఒక భాగంగా పరిగణించాలి. చదువు నేర్చుకునే వాతావరణం పరిశుభ్రంగా ఉండకపోతే, విద్యార్థి ఏ విధంగా ఆధ్యయనం పై దృష్టి పెట్టగలడు? అలాంటి వాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన ప్రాథమిక విషయాలను కూడా పట్టించుకోకపోతే, విద్యా వ్యవస్థపై నమ్మకం ఎలా కలుగుతుంది? తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలల్లో చేర్పించడ మంటే, వారికి ఉత్తమమైన భవిష్యత్తు కల్పించాలనేఆకాంక్ష. కానీ వారు కనీస పరిశుభ్రత కోసం కూడా ప్రభుత్వం కళ్లు చూసి కూర్చోవాల్సిన పరిస్థితి చాలా బాధాకరం. ఈ చిన్న మొత్తాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల లక్షలాది విద్యార్థుల ఆరోగ్యం, గౌరవం, అభివృద్ధి సంకటంలో పడుతోంది. ఇది కేవలం ఆర్థికంకాదు, ఇది మానవతా అంశం. ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సకాలంలో విడుదలయ్యేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేయాలి. విద్యార్థులకు అవసరమైన నిత్యవసరాలు ప్రతి నెలా సమయానికి అందేలా చూడాలి. ఈ చర్యలు చిన్నవిగా కనిపించవచ్చు, కానీ విద్యార్థుల జీవితాల్లో ఇది అద్భుతమైన మార్పుని తీసుకురాగలవు. ఇది విద్యార్థుల స్వస్థతకే కాకుండా, ఒక సమాజంగా మన బాధ్యతను చూపించే అవకాశం కూడా. ఒక్క చిన్న మార్పుతో వేల మందికి ఆశను పంచవచ్చు. చిన్ననిధితో పెద్ద మార్పు సాధ్యమవుతుంది. విద్యార్థులు పరిశుభ్రమైన జీవితాన్ని గడపడం వాళ్ల హక్కు. ఆ హక్కును కాపాడాలన్న నిబద్ధత ప్రభుత్వంలో ఉండాలి. వారు ఆశగా ఎదురుచూస్తున్నది కేవలం టూత్‌పేస్ట్, బ్రష్‌లు మాత్రమేకాదు వారి గౌర వంకోసం. అదివారికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ●



# జనాభా తగ్గుదలతో కార్మిక శక్తి బలహీనం

తరిగోపుల నారాయణస్వామి

భారతదేశం విస్తారమైన దేశం. అనేక శతాబ్దాలుగా జనాభా పెరుగుదలతో పాటు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మార్పులను అనుభవించింది. అయితే నేటి తరుణంలో దేశంలోని కొన్నిరాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు, జనాభా వృద్ధిలో పడిపోయిన ధోరణిని మనం గమనిస్తున్నాం. ఒకవైపు జనాభా పెరుగుదల వలన సవాళ్లు ఎదురవుతుంటే, మరోవైపు జనాభా తగ్గుదల వలన కూడా పలు సమస్యలు తలెత్తుతున్నాయి. సమాజంలో జరిగే ఈ మార్పులు పాలనాధికారుల వైఖరిని, ప్రభుత్వ విధానాల లోపాలను, జీవన ప్రమాణాల ఖరీదును ప్రతిబింబిస్తున్నాయి. దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక విద్యాస్థాయి పెరుగుదల, పట్టణీకరణ, మహిళల ఉపాధి అవకాశాలు, కుటుంబ నియంత్రణపై అవగాహన, వైద్యరంగంలో పురోగతివంటి కారణాల వలన జనన రేటు గణనీయంగా తగ్గింది. కుటుంబం చిన్నదిగా ఉండాలి అనే భావన, జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలనే తపనతో కలిపి, పెద్ద కుటుంబాలను ఏర్పాటు చేసేందుకు చాలా మంది వెనకడుగు వేస్తున్నారు. అంతేకాకుండా ఆధునిక జీవన శైలి, ఆర్థిక అస్థిరత, భవిష్యత్ భయాలు కూడా దంపతులను తక్కువ పిల్లలకే పరిమితం చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రభుత్వ వైఫల్యాలు కూడా ఈ పరిస్థితిని మరింత పెంచుతున్నాయి. ఒకవైపు యువతకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, మరొకవైపు ఉన్న అవకాశాలు కూడా కాంట్రాక్టు విధానంలో మిగిలిపోవడం వలన కుటుంబ ఆర్థిక భద్రతపై భయం నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం నష్టాల్లో ఉండడం, పట్టణాల్లో జీవన వ్యయం అధికం కావడం, నివాసం, వైద్యం, విద్య వంటి అవసరాలు ఖరీదైనవిగా మారడం వలన సాధారణ కుటుంబం ఒకరు లేదా ఇద్దరు పిల్లలకు మించిన బాధ్యత తీసుకోవడం కష్టమవుతోంది. ఈ సమస్యలకు పరిష్కారం చూపడంలో పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించడంస్పష్టమవుతోంది. ప్రభుత్వం వివిధ స్థాయిలలో జనాభా పెంపు కోసం కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించినా అవిసరైన స్థాయిలో అమలవడం లేదు. ఉదాహరణకు, రెండో సంతానాన్ని కలిగించే కుటుంబాలకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వడం, మహిళలకు ప్రసూతి సదుపాయాలు కల్పించడం, చిన్నారుల పోషణకు నిధులు అందించడం వంటి కార్యక్రమాలు పరిమిత స్థాయిలోనే జరుగుతున్నాయి. వీటిలో అనేకం మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో లేవు. పైగా ప్రస్తుత పాలకులు దీన్ని ఒక ప్రాధాన్యత విషయంగా పరిగణించడం లేదని స్పష్టమవుతోంది. జనాభా పెరుగుదల తగ్గడంఒకవైపు కుటుంబాలకు సౌకర్యాన్ని కలిగించినా, దేశ స్థాయిలోచూస్తే ఇది భవిష్యత్తులో కార్మిక శక్తి కొరతను తెచ్చేప్రమాదంఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా, పని చేయగల వయసుగల జనాభా తగ్గిపోతే ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలి. విద్యావంతులైన యువతకు స్థిరమైన ఉద్యోగాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడం, మహిళలకు ఉపాధి సౌకర్యాలు కల్పించడం వంటి విషయాలలో ప్రభుత్వం నిజాయితీగా కృషి చేయాలి. జీవన ప్రమాణాలు రోజురోజుకీ ఖరీదు అవుతున్న తరుణంలో ప్రజలు మరింత భద్రత కోసం చిన్న కుటుంబాలను ఎంచుకోవడంసహజమే. అయినప్పటికీ పాలకులు ఈ పరిస్థితిని వదిలిపెట్టకుండా, ప్రజల జీవనవ్యయాలను తగ్గించేవిధానాలు, సామాజిక భద్రతా పథకాలు, ఉద్యోగ సృష్టి కార్యక్రమాలను సక్రమంగా అమలు చేస్తే జనాభా వృద్ధి, దేశ అభివృద్ధి రెండూ సమన్వయంకావచ్చు. అందుకే పాలకులు ప్రజల అసలు సమస్యలను అర్థంచేసుకొని ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకోవడం అత్యవసరంగా మారింది. దేశంలోని కొన్ని ప్రముఖ రాష్ట్రాలలో జనాభా వృద్ధిశాతం తగ్గుదల గణనీయంగాఉంది. విద్యావ్యవస్థ, మహిళా సాధికారత, కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రజా ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం ద్వారా ఈస్థాయిలో జనాభావృద్ధిని నియంత్రించగలిగాయి. అయితే ఈపరిణామం భవిష్యత్తులో కార్మిక శక్తి కొరత, వృద్ధాప్య భారం పెరగడం, అభివృద్ధి వ్యయాలు అధికమవడం వంటి సమస్యలను తెచ్చే అవకాశముంది. అందువల్ల ప్రభుత్వం దీనిని ఒకవిజయంగా భావించకుండా సమన్వయ దృక్పథంతో చూడాలి. ఈ సమస్యను ఎదుర్కోవడానికి పాలకులు కేవలం గణాంకాలను పరిశీలించడం సరిపోదు. జీవన వ్యయాన్ని తగ్గించేవిధానాలు, ఉద్యోగ అవకాశాలను విస్తరించే నిర్ణయాలు, చిన్నారుల సంరక్షణ, మహిళలకు సౌకర్యవంతమైన ఉపాధి విధానాలు, గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక కృషి వంటి చర్యలు అత్యవసరం. ●

# భారత ప్రజాస్వామ్యమా! నీ దారెటు?

డా. ఎ. భాగ్యరాజ్

డెభ్భైతొమ్మిదోవ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్న భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం అని గర్వంగా చెప్పుకుంటాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ప్రజల ఓట్లతో ప్రభుత్వాలను ఎంచుకుంటూ వస్తున్నాం. నెహ్రూ సారథ్యంలో భారత ప్రజాస్వామ్యం బలంగా పునాదులు వేసుకోగలిగింది. అయితే, ప్రజాస్వామ్యం నేడు ఏ దిశలో నడుస్తోంది? అన్న ప్రశ్న ప్రతి ఒక్కరినీ కలవరపెడుతోంది. ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు వస్తున్నాయి. ప్రజలు ఓటు వేస్తున్నారు. కానీ ఆ ఓటు విలువను రాజకీయ పార్టీలు మతం, డబ్బు, మద్యం, కులం ఆధారంగా కొంటున్న వాస్తవం బాధాకరం. ప్రజాస్వామ్య పండుగ వాస్తవానికి మార్కెట్లో కొనుగోలు చేసే వస్తువుగా మారిపోయింది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలచే, ప్రజల కోసం, ప్రజల పాలన. ప్రతి ఒక్క పౌరుడు తన ఓటుతో నాయకత్వాన్ని ఎంచుకోవడం, తమ సమస్యలను ప్రతినిధుల ద్వారా వ్యక్తం చేయడం, న్యాయం, సమానత్వం పొందడం దీని అసలు ఆత్మ. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల పాలన అనే అబ్రహాం లింకన్ మాటలు మనకు వర్తించాలి. కానీ నేడు ఒక ప్రశ్న ప్రతి పౌరుడి మనసులో మెదిలేది ఇది ప్రజా ప్రభుత్వాలా లేక కార్పొరేట్ ప్రభుత్వాలా అని. మన ప్రజాస్వామ్యం ఎటు దారితీస్తోంది? మొన్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై లేవనెత్తిన ప్రశ్నలకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తమకు ఏ పార్టీ అయినా ఒకటే అని, ఓట్ల చోరీ వంటి పదాలు ఉపయోగించడం రాజ్యాంగాన్ని అవమాన పరచడమే అని, కోటిమంది అధికారులు పది లక్షల మంది బూత్ స్థాయి అధికారులు, ఇరవైనాలుగు లక్షలమంది పోలింగ్ ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటారని, ఇంత మందిలో ఓట్లచోరీ సాధ్యమేనా అని, అఫిడవిట్ సమర్పించాలని ఎదురు ప్రశ్నలు అడుగుతున్నారు. ఎన్నికల కమిషన్, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ అధికారంలోకివస్తే రామమందిరాన్ని బుల్డోజర్తో కొట్టేస్తారు అని, మహిళల పుస్తెలతో రాజకీయం చేస్తారని చెప్పడం ఎన్నికల అధికారులకు వినిపించలేదేమో. ఇంకా మతపరమైన ప్రచారాలు జరిగాయి. అప్పుడు ఎన్నికల కమిషన్‌కు చెవులు, కళ్ళు, నోరు పనిచేయలేదేమో. విపక్షాలకు మాత్రమే వారి అధికారాలు పనిచేస్తాయేమో ఇలా ఎన్నో ఉన్నాయి. 90లలో ఉల్లిపాయలు, ఇంధన ధరలు పెరిగితేనే ప్రభుత్వాలు అధికారాలను నిలబెట్టుకోలేకపోయేవి కాని ఇప్పుడు అన్ని వస్తువుల ధరలు, కార్పొరేట్లకు దోచిపెట్టడం, అవినీతి ఇలా అన్నివున్నా కూడా ఎలా విజయం సాధిస్తారో ఎన్నికల కమిషన్ వివరించాలి. ఎన్నికలు జరిగిన తరువాత స్పష్టంగా చెప్పవలసిన ఓట్ల శాతాన్ని చెప్పకుండా, ఒకరోజు తరువాత నమ్మశక్యంకాని పెరుగుదల విలువను చెబుతారు. ప్రజాస్వామ్యం నిలబడే నాలుగు స్థంభాలైన శాసనసభ, న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక విభాగం,



మీడియా. శాసనసభలో చర్చలు తగ్గిపోతూ ఒకపక్ష నిర్ణయాలు పెరుగుతున్నాయి. న్యాయవ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. మీడియా పెద్దగా పబ్లిక్ వాయిస్ కాకుండా పవర్ వాయిస్ అవుతోంది. 2024లోక్‌సభ ఎన్నికలలో ఓటింగ్ శాతం 67మాత్రమే. అంటే మూడవ వంతు ప్రజలు ఇంకా ప్రజాస్వామ్యంలో చురుకుగా పాల్గొనలేదు. 2023 ప్రజాస్వామ్య సూచిలో భారత్ లోపభూయిష్టమైన ప్రజాస్వామ్య జాబితాలో 41వ స్థానంలో ఉంది. అవినీతి, అసమానత, సామాజిక విభజన ప్రజాస్వామ్య బలాన్ని తగ్గిస్తున్నాయి. ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం అవినీతి సూచికలో భారత్ ఇంకా 85వ స్థానంలో ఉంది. విపక్షాలు లేవనేత్తుతున్న ప్రశ్నలకు సమాధానం, వివరణ కాకుండా విపక్షాలపై కేసులు పెట్టి బెదిరించడం, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు, ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలను అణచివేయడం ఇవన్నీ ప్రజాస్వామ్య ఆత్మను, వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో ఎన్నికల రాజకీయాలు డబ్బు, మద్యం, జాతిమత ప్రలోభాలతో ఓట్లు కొనే సంస్కృతి పెరుగుతోంది. పార్లమెంట్, న్యాయ వ్యవస్థ, మీడియా వంటి ప్రజాస్వామ్య స్తంభాలు రాజకీయ ఒత్తిడికి లోనవుతున్నాయి. కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యం పెరిగి, సామాన్య ప్రజల సమస్యలు వెనకబడుతున్నాయి. భావ ప్రకటనా స్వేచ్ఛపై నిర్బంధాలు, విపక్షాలపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్యం అంటేప్రజల హక్కులు, అవకాశాలు, సమానత్వం, స్వేచ్ఛను కాపాడటం. కాబట్టి మన దేశ భవిష్యత్తు ఒకే ప్రశ్నపై ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్యం మన కోసం ఉందా, లేక కేవలం కాగితాలపైనే మిగిలిపోయిందా? ఇక మీడియా గురించి ఎంత తక్కువగా మాట్లాడితే మంచిది. అవినీతి అనేది కేవలం దొంగతనం కాదు అది ప్రజాస్వామ్యం హృదయాన్ని(వ్యవస్థ) బలహీనపరిచే వ్యవస్థ. జవాబుదారీతనం పారదర్శకత కలిగిన సమ్మిళితమైన సంస్థలు ఏర్పడితే, మన దేశం ప్రజాస్వామ్య సామర్థ్యాన్ని నిజంగా సాకారం చేసుకోగలుగుతుంది. ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రజలు మేలుకోవాలి, చైతన్యం పెరగాలి. ప్రతి ఓటరు తన హక్కులను, బాధ్యతలను గుర్తించాలి. ఓటు వేసే సమయంలో ప్రలోభాలకు లోనుకాకుండా సరైన అభ్యర్థులను ఎంచుకోవాలి. స్వతంత్ర సంస్థలైన ఎన్ని కల సంఘం, న్యాయవ్యవస్థ, మీడియా నిజమైన స్వతంత్రతను కాపాడుకోవాలి. ప్రజల డబ్బుతో నడిచే ప్రభుత్వం ప్రతి నిర్ణయానికి బదులిచ్చేలా ఉండాలి. కుల, మత, లింగ వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలుకలగాలి. ప్రజాస్వామ్యంలో మనం ఓటువేసినవారికే వెళ్లిందని నమ్మకమేంటి? ఒకవేళ ఈవీఎం వున్నా వాటి ద్వారా వచ్చిన వివి ప్యాట్ మీద ఓటరు సంతకమో లేదా వేలిముద్రో ఉంటే అప్పుడు ఓట్ల దొంగతనం ఉండదు కదా. భారత ప్రజాస్వా మ్యం చరిత్రలో ఎన్నో పరీక్షలను ఎదుర్కొని నిలబడింది. కానీ ఇప్పుడు అది చాలా పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రజాస్వామ్యం నిజంగా ప్రజలకోసం ఉందా? లేక కేవలం శాసన పుస్తకాల్లోనో, అధికారుల ప్రసంగాల్లోనో మాత్రమే మిగిలిపోయిందా? ఈప్రశ్నకు మనమే జవాబు ఇవ్వాలి. మనచైతన్యం, మన ఓటు, మన గొంతుతో. భారత ప్రజా స్వామ్యం గొప్ప చరిత్ర కలిగిన వ్యవస్థ. కానీ అది కేవలం ఎన్నికలతోనే పరిమితం కాకూడదు. ప్రజాస్వామ్యంలో వ్యవస్థలు సరిగా పని చేయనప్పుడు ప్రజా ఉద్యమమే సరైన మార్గం. ●

# రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్.. అణువిద్యుత్ ప్లాంట్‌పై డ్రోన్ దాడి

**మాస్కో, ఆగస్టు 24:** రష్యా పశ్చిమ ప్రాంతంలోని కుర్స్క్‌లోని అణు విద్యుత్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని మాస్కో ఆదివారం ఆరోపించింది. ఉక్రెయిన్ ఆదివారం 34వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం విశేషం. రాత్రి సమయంలో అనేక ఇంధన, విద్యుత్ ప్లాంట్లపై దాడులు చేసినట్లుగా రష్యన్ అధికారులు పేర్కొన్నారు. కుర్స్క్‌లోని ప్లాంట్‌లో మంటలు చెలరేగాయని.. సకాలంలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొంది. డ్రోన్ దాడిలో ప్లాంట్ ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నదని.. రేడియేషన్ లెవల్స్ సాధారణంగానే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సంఘటన గురించి తమకు సమాచారం అందిందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తెలిపింది. అణు స్థావరాల భద్రతను అన్ని విధాలుగా నిర్ధారించాలని ఏజెన్సీ చీఫ్ రాఫెల్ మరియానో గ్రాస్సీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఉక్రెయిన్ స్పందించలేదు. ఆదివారం రాత్రికి 95 ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. రష్యా కూడా ఉక్రెయిన్‌పై 72 డ్రోన్‌లు, ఒక క్రూయిజ్ క్షిపణిని ప్రయోగించింది. వాటిలో 48 ఉక్రెయిన్ వైమానిక దళం నాశనం చేసింది. రష్యాలోని లెనిన్‌గ్రాడ్ ప్రాంతంలోని ఉస్ట్‌లుగా ఓడరేవులో మంటలు చెలరేగాయి.

ఉక్రెయిన్ డ్రోన్ శకలాలు ఇక్కడి ఇంధన ఎగుమతి కేంద్రంపై పడడంతో మంటలు చెలరేగాయి. కీవ్‌లోని ఇండిపెండెన్స్ స్క్వేర్ నుంచి విడియో సందేశంలో అధ్యక్షుడు జెలెన్‌స్కీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భద్రత, శాంతియుత జీవితం సాధ్యమయ్యే భవిష్యత్తును ఉక్రెయిన్ నిర్మిస్తోందని పేర్కొన్నారు.

మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అమెరికా రష్యా అలాస్కా సమావేశాన్ని ప్రస్తావిస్తూ.. ప్రపంచం ఉక్రెయిన్‌ను గౌరవిస్తుందని, దానిని సమానంగా చూస్తుందని ఆయన అన్నారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ సైతం కీవ్‌కు చేరుకుని జెలెన్‌స్కీని కలిశారు. ఉక్రెయిన్‌కు నార్వే ఏడు బిలియన్ క్రోనర్ల (సుమారు 695 మిలియన్ డాలర్లు) కొత్త సైనిక సహాయాన్ని ప్రకటించింది. తూర్పు భాగంలోని డొనెట్స్క్ ప్రాంతంలోని రెండు గ్రామాలను తమ సైన్యం స్వాధీనం చేసుకుందని రష్యా పేర్కొంది.



# అంతరిక్షంలో సుదూర తీరాలను శోధిద్దాం

## శాస్త్రవేత్తలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** మానవాళి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేసేందుకు అంతరిక్షంలో సుదూర తీరాలను శోధించేందుకు సిద్ధం కావాలని శాస్త్రవేత్తలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. బవిష్యత్తులో చేపట్టనున్న అంతరిక్ష మిషన్లకోసం పెద్ద ఎత్తున వ్యోమగాములను సిద్ధం చేస్తున్నామని, యువత ఇందులో భాగం కావాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగాఉన్న అంతరిక్ష శాస్త్రవేత్తలు, విద్యార్థులు, విధానకర్తనుద్దేశించి ప్రసంగించారు. మనం చంద్రుడు, అంగారకుడిని చేరుకున్నాం. ఇప్పుడు అనేక రహస్యాలు దాగున్న రోదసిలోని సుదూర తీరాలపై పరిశోధనలు చేయాల్సి ఉంది. దానివల్ల భవిష్యత్తు తరాలకు మరిన్ని వెలుగు ప్రసాదించే అవకాశం దక్కుతుంది. అంతరిక్ష రంగంలో ఒకదాని తర్వాత మరో విజయం మనకు, మన శాస్త్రవేత్తలకు ఆనవాయితీగా మారిపోయింది. ఏ సరిహద్దు చివరిది కాదని మనకు విశ్వం చెబుతోంది అని మోడీ పేర్కొన్నారు. 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో ఏడాదికి 50 రాకెట్లను ప్రయోగించే స్థితికి మనం చేరుకోగలమా అని అంతరిక్ష శాస్త్రవేత్తలను ఆయన ప్రశ్నించారు. శాస్త్రవేత్తలు చేస్తున్న కృషితో త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభించనున్నామని, మరి కొన్నేళ్లలో సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంటామని పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రైవేటు రంగం మరింతగా ముందుకు రావాలని సూచించారు. అంతరిక్ష విజన్‌లో భాగంగా తదుపరి తరం సంస్కరణలను తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు.

# నోయిడాలో భార్యను చంపిన కిరాతకుడిపై పోలీసు కాల్పులు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** యుపిలోని నోయిడాలో కట్టుకున్న భార్యను చిత్రహింసలకు గురిచేసి పెట్రోల్ పోసి కాల్చి చంపిన కిరాతకుడు ఆదివారం ఉదయం పోలీసులపై దాడిచేసి తప్పించుకునే క్రమంలో జరిగిన కాల్పుల్లో గాయపడ్డాడు. కాల్పుల్లో గాయపడ్డ నిందితుడిని పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. వివరాలు ఇలావున్నాయి. నోయిడాలో నిక్కి భాటి అనే మహిళను ఆమె భర్త విపిన్ శనివారం నాడు చిత్రహింసలకు గురిచేసి పెట్రోల్ పోసి కాల్చడం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమె ఆసుపత్రిలో మరణించింది. తన తల్లిని తండ్రి హింసించి చంపినట్లు హతురాలి కుమారుడు పోలీసులకు వాంగ్మూలం ఇవ్వడంతో ఈ కేసు సంచలనంగా మారింది. కాగా ఈ ఘటన పై వెంటనే స్పందించిన నోయిడా పోలీసులు విపిన్ సహా అతని కుటుంబ సభ్యులను అరెస్టు చేశారు. విచారణలో భాగంగా విపిన్‌ను ఆదివారం ఉదయం అతని ఇంటికి తీసుకువెళ్లి భార్యను ఎలా చంపాడనే దానిపై సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఈ సమయంలో విపిన్ పోలీసులపై దాడికి దిగి వారి వద్ద వున్న తుపాకి లాక్కుని కాల్పులకు దిగాడు. అయితే దీనిపై పోలీసులు వెంటనే స్పందించి ఎదురు కాల్పులకు దిగి విపిన్ కాలిపై కాల్చారు. ఈ కాల్పుల్లో విపిన్ ఎడమ కాలికి బుల్లెట్ గాయం అయ్యింది.

విపిన్ జరిపిన కాల్పుల్లో పోలీసులకు ఎలాంటి గాయాలు తగలలేదు.

# భారత్! ట్రంప్‌ను సీరియస్‌గా తీసుకో!

## అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ



**వాషింగ్టన్, ఆగస్టు 24:** రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సూచించారు. భారత్‌కు మంచి మిత్రురాలిగా ఆమెకు పేరున్న విషయం తెలిసిందే. న్యూఢిల్లీ-వాషింగ్టన్ మధ్య తాజా విభేదాలను ఉద్దేశించి ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు. 'రష్యా నుంచి చమురు విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి. దాని పరిష్కారం కోసం వీలైనంత త్వరగా శ్వేతసౌధంతో కలిసి పనిచేయాలి. దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసమే.. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుంది. వాణిజ్యంలో, రష్యా చమురుపై అభిప్రాయభేదాలు వంటివి పరిష్కరించుకోవాడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు న్యూఢిల్లీలో మిత్రులు ఉండాలన్న అంశం చాలా ముఖ్యమైంది. దానిని ఏమాత్రం విస్మరించకూడదు' అని ఆమె పోస్టు చేశారు. ఆంక్షలు విధించి భారత్‌ను అమెరికా దూరం చేసుకోవడంపై నిక్కీ హేలీ గతంలోనూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయని ఇటీవల ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన కాలమ్‌లో ఆమె స్పందిస్తూ 'ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసింది. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్' అని పేర్కొన్నారు. మరోవైపు భారత్ వంటి మిత్రదేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయడ్డారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. 'అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని మోడీ మధ్య ఈ పోరాటం దురదృష్టకరం. సాధారణ వ్యాపార విధానంలో దౌత్య ప్రయత్నం లేకుండా గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటం ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు, పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ, ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయి' అని జాన్ కెర్రీ తెలిపారు. రష్యా నుంచి భారత్ దిగుమతి చేయడంపై అమెరికా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధానికి ఈ చమురు సొమ్ము ఉపయోగపడుతోందని.. భారత్ అవసరం వెతుక్కోని వ్యాపారం చేస్తోందని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో తీవ్ర ఆరోపణలు చేశారు. ట్రంప్ 25 శాతం పెనాల్టీలను భారత్ దిగుమతులపై విధించారు. ట్రంప్ కార్యవర్గం కీలకం నాయకులు న్యూఢిల్లీపై తరుచూ నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు చమురు ధరలు పెరిగితే 150 కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడతారని భాతర్ వాదిస్తోంది.

# గగన్‌యాన్ మిషన్.. ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ అంతరిక్ష ప్రాజెక్టుఓ ఇస్రో మరో ముందడుగు వేసింది. క్రూ మాడ్యూల్‌కు సంబంధించి తొలి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్టును విజయవంతంగా నిర్వహించింది. వాయుసేన, నౌకాదళం, డిఆర్డీఒ, కోస్ట్‌గార్డ్‌ల సంయుక్త సహకారంతో ఈ పరీక్షలు చేపట్టింది. ఈ ప్రయోగంలో భాగంగా మాడ్యూల్ నమూనాను హెలికాప్టర్ సాయంతో నింగిలోకి తీసుకెళ్లి కిందకి జారవిడిచారు. పారాచూట్ల సాయంతో ఆ మాడ్యూల్ వేగాన్ని తగ్గించుకుంటూ సముద్ర జలాల్లో సురక్షితంగా దిగింది. మానవసహిత అంతరిక్ష ప్రయోగాల సమయంలో వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. మాడ్యూల్ భూవాతావరణంలోకి ప్రవేశించిన అనంతరం దాని వేగ నియంత్రణ, ల్యాండింగ్ విషయంలో పారాచూట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన ఈ వ్యవస్థ పనితీరును పరీక్షించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు సమాచారం. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో చేపట్టిన గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో అనేక పరీక్షలు నిర్వహిస్తోంది. జులైలో సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌కు సంబంధించిరెండు హాట్ టెస్టులను విజయవంతంగా చేపట్టింది. 2027లో తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇటీవల వెల్లడించారు.

# డికె శివకుమార్ బాటలో మరో ఎమ్మెల్యే.. ఆరెస్సెస్ గీతాలాపన!

**బెంగళూరు, ఆగస్టు 24:** కర్ణాటక అసెంబ్లీలో ఇటీవల డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌ఆరెస్సెస్ గీతాన్ని ఆలపించి చర్చకు తెరలేపారు. తాజాగా ఆయన బాటలోనే మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌డి రంగనాథ్ ఆరెస్సెస్ గీతాలాపన చేశారు. అంతేకాదు ఆ గీతాన్ని ఆలపించడంలో తప్పేముందని వ్యాఖ్యానించారు. తుమకూరు జిల్లా కునిగల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రంగనాథ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన ఆరెస్సెస్ గీతం నమస్తే సదా వత్సలను ఆలపించారు. ఈ గీతం చాలా బాగుంది. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ అసెంబ్లీలో ఆలపించిన తర్వాత నేనూ విన్నాను. దాని అర్థం కూడా తెలుసుకున్నాను. జన్మభూమికి వందనం చేయాలి అనే అర్థముంది. అందులో నాకేమి తప్పుగా అనిపించలేదు. కాంగ్రెస్ లౌకిక పార్టీ. మేం ఇతరుల నుంచి మంచిని స్వీకరిస్తాం. ఆ గీతాన్ని ఆలపించడంలో తప్పేముంది అన్నారు.

# దుబాయిలో ఆటోమేటెడ్ స్మార్ట్ పోలీస్‌స్టేషన్

## మానవ జోక్యం లేకుండానే పోలీసు సేవలు!

**అబుదాబి, ఆగస్టు 24:** ప్రజా సేవలకు ఆధునిక సాంకేతికతను జోడించే విషయంలో దుబాయ్ మరో ముందడుగు వేసింది. మానవ జోక్యం లేని పూర్తి ఆటోమేటిడ్ స్మార్ట్ పోలీస్ స్టేషన్‌ను డ్రాగన్ మార్ట్‌లో ప్రారంభించింది. దీంతో కృత్రిమ మేధ ఆధారిత పాలనలో దుబాయ్ ప్రపంచ నాయకత్వ స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. పౌరులు, పర్యాటకులు ఇప్పుడు 24 గంటలూ పూర్తిగా ఆటోమేటెడ్, మానవ జోక్యం లేని పోలీసు సేవలు 27 ప్రదేశాల్లో అందుబాటులోకి వచ్చాయి. మధ్య ఆసియాలో స్మార్ట్ పోలీస్ స్టేషన్లు తొలిసారి తీసుకొచ్చిన దుబాయ్.. విప్లవాత్మక ఆవిష్కరణకు తెరతీసింది. ఈ స్టేషన్లు పోలీసు సిబ్బంది లేకుండానే స్వీయ ఆధారిత సేవలు అందిస్తూ రోజుకు 24 గంటలు, వారం పొడవునా అందుబాటులో ఉంటుంది. సాంప్రదాయ పోలీస్ స్టేషన్లకు బదులుగా వేగవంతమైన, సురక్షితమైన, సంపూర్ణంగా డిజిటల్ ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ప్రతి స్మార్ట్ పోలీస్ స్టేషన్‌లో దుబాయ్ పౌరులకు ఎమిరైట్స్ ఐడీ, పర్యాటకులకు పాస్‌పోర్ట్‌తోనూ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపి గుర్తింపును ధ్రువీకరిస్తారు. స్కార్లు, ప్రింటర్ల వంటి సౌకర్యాలతో పత్రాలను పూర్తిచేసి, అవసరమైతే వీడియో ఇంటర్‌ఫేస్ ద్వారా విధుల్లో ఉన్న పోలీస్ అధికారిని కలవచ్చు, ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా రిఫరెన్స్ నెంబరు, రిసిప్ట్ వస్తుంది. తదుపరి చర్య కోసం ఫిర్యాదను తగిన పోలీసు విభాగాలకు పంపి, సులభంగా ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. అరబిక్, ఇంగ్లిష్, స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్, రష్యన్, చైనా వంటి ఏడు భాషల్లో సేవలు అందుబాటులో ఉంటాయి. నాలుగు ప్రధాన విభాగాల్లో మొత్తం 45 డిజిటల్ సేవలు అందజేయనున్నాయి. 1. క్రిమినల్ సర్వీసులు చెక్ బౌన్సులు, కార్మిక సమస్యలు, అక్రమ రవాణా వంటి క్రిమినల్ వ్యవహారాలపై ఫిర్యాదు. నివాస భద్రత పర్యవేక్షణ కోసం రిక్వెస్ట్‌లు, అనుమానిత చర్యలపై సమాచారం వంటివి ఇందులో ఉంటాయి. 2. ట్రాఫిక్ సర్వీసులు రోడ్డు ప్రమాదాల నివేదిక, వాహనం రంగు మార్పు కోసం దరఖాస్తు, ట్రాఫిక్ స్టేటస్ సర్టిఫికెట్లు, ట్రాఫిక్ ఛలానాల చెల్లింపు. 3. సర్టిఫికెట్లు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు, రాత్రివేళలో పనులు, రహదారి మూసివేతపై అనుమతులు తదితరాలు. 4. కమ్యూనిటీ సర్వీసులు: పర్యాటకుల లేదా ఈవెంట్ భద్రత సేవలకు అనుమతి కోసం దరఖాస్తు, 'లీడర్ ఎట్ యువర్ సర్వీస్' ద్వారా కమ్యూనిటీ ఫీడ్‌బ్యాక్ దుబాయ్ పోలీస్ శాఖలో ఉద్యోగావకాశాలు. గుండె సంబంధిత రోగులకు అత్యవసర సహాయం పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వస్తువులపై ఫిర్యాదు లేదా దొరికిన వస్తువులు అప్పగించడం. వ్యూహాత్మక విస్తరణ, అంతర్జాతీయ గుర్తింపు.. 2017లో సిటీ వాక్ వద్ద మొట్టమొదటి స్మార్ట్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన దుబాయ్.. క్రమంగా వీటిని విస్తరించింది. ప్రస్తుతం 27 పోలీస్ స్టేషన్లను నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి. 2018లో అరేబియన్ రాంచెస్‌లో వాక్‌ఇన్ మోడల్ స్మార్ట్ పోలీస్ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 2023 నాటికి వరల్డ్ ఐలాండ్స్‌లో ఫ్లోటింగ్ ఎస్పీఎస్ కోసం ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ మోడల్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రాజెక్ట్ దుబాయ్ జాతీయ కృత్రిమ మేధ వ్యూహానికి నేరుగా మద్దతు ఇస్తోంది. ప్రభుత్వ వ్యవస్థలను భవిష్యత్తుకు సిద్ధం చేయడం, డిజిటల్ సంసిద్ధత, ప్రజాసేవల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యం. దుబాయ్ పోలీస్ కమాండర్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్లా ఖలీఫా అల్ మర్రీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాల విస్తరణ జరుగుతోంది. ప్రస్తుతం ఈ పోలీస్ సేవలు 89.6 శాతం డిజిటల్‌లో జరుగుతున్నాయి.



# ఆధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించిన డిఆర్‌డిఒ

**భువనేశ్వర్, ఆగస్టు 24:** అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఎడిడబ్ల్యుఎస్) తొలి విమాన పరీక్షలను రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఒ) విజయవంతంగా నిర్వహించింది. దేశీయంగా అభివృద్ధి చేసిన వాయు రక్షణ వ్యవస్థను శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఒడిశా తీరంలో పరీక్షించింది. వివిధ పొరలతో కూడిన వాయు రక్షణ వ్యవస్థ ఐసిడబ్ల్యుఎస్.. ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు, వాయు రక్షణ వ్యవస్థ క్షిపణులు, అధిక శక్తిగల లేజర్ ఆధారిత డైరెక్ట్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ డిఆర్‌డిఒ, సాయుధదళాలను ఎక్స్ వేదికగా అభినందించారు. ఐఎడబ్ల్యుఎస్‌ను ఈ నెల 23న 12:30 గంటలసమయంలో ఒడిశాతీరంనుంచి డిఆర్‌డిఒ విజయవంతంగా పరీక్షించిందని చెప్పారు.

# రాహుల్‌గాంధీకి ముద్దు పెట్టిన యువకుడు

## భద్రతాసిబ్బంది పట్టుకుని దేహశుద్ధి!


**పాట్నా, ఆగస్టు 24:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన ఓట్ చోర్ యాత్రలో కీలక ఘటన చోటు చేసుకుంది. బైక్ నడుపుతున్న రాహుల్ గాంధీకి ఒక యవకుడు ఆకస్మాత్తుగా వచ్చి ముద్దు పెట్టాడు. ఈ ఊహించని పరిణామంతో.. రాహుల్‌గాంధీతో పాటు ఆయన భద్రత సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే తేరుకుని.. ఆ ముద్దుపెట్టిన వ్యక్తిని గట్టిగా పక్కకులాగి.. రెండు కొట్టారు. అయితే యువకుడు ముద్దు పెట్టినా.. రాహుల్ గాంధీ మాత్రం తన బైక్‌ను ఆపకుండా ముందుకు సాగిపోయారు. ఈ ఘటన ఆదివారం పుర్ణియా జిల్లాలో చోటుచేసుకుంది. ఓట్ చోర్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ బిహార్‌లో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఈ యాత్రకు విధుల్లో భాగంగా భద్రత కల్పిస్తున్న పోలీసులతోపాటు ప్రజలు సైతం తీవ్రంగా గాయపడుతున్నారు. ఈ నెల 16న ప్రారంభమైన ఈ యాత్ర.. సెప్టెంబరు 1న పాట్నాలో ముగియనుంది.

# సంక్షిప్తంగా..

## శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రమసింఘేకు రిమాండ్

**శ్రీలంక, ఆగస్టు 24:** ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులో శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను సిఐడి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. 2023 సెప్టెంబరులో లండన్‌లో జరిగిన తన సతీమణి స్నాతకోత్సవం కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన ప్రభుత్వ ఖర్చులతో ప్రయాణించారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో కొలంబో క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ ఆయనను ఈ నెల 22న అరెస్ట్ చేసి, కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ కోర్టుముందు హాజరుపరిచింది. వాదనలువిన్న కోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించి, రిమాండ్ నిమిత్తం మ్యాగజైన్ జైలుకు తరలించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ముందు బెయిల్ ఇచ్చేందుకు అవసరమైన అంశాలను ఉంచడంలో న్యాయవాదులు విఫలమైనట్లు న్యాయస్థానం పేర్కొంది. అయితే, జైల్లో ఉన్న సమయంలో విక్రమసింఘేకు బిపి, షుగర్ స్థాయిలు పెరగడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో ఆయనకు వైద్య పరీక్షల అనంతరం కొలంబో నేషనల్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఐసియులో చేర్చినట్లు అధికారులు తెలిపారు.

## బీహార్: ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీలు



**పాట్నా, ఆగస్టు 24:** దేశ రాజకీయాల్లో ప్రస్తుతం బీహార్ ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ ఆరోపిస్తుండగా అంతా సవ్యంగానే ఉందని ఎన్నికల సంఘం చెబుతూ వస్తోంది. అయితే తాజాగా బీహార్‌లో ఇద్దరు పాకిస్తానీ మహిళలకు ఇటీవల ఓటరు కార్డులు జారీ కావడంతో కేంద్ర హోంశాఖ చర్యలకు ఉపక్రమించింది. వారి పేర్లను వెంటనే తొలగించాలని యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్ అనే ఇద్దరు మహిళలకు ఇటీవల ఓటరు కార్డులు జారీ అయ్యాయి. దీంతో కేంద్రం హోంశాఖ విచారణ చేపట్టింది. ఫిర్దోషియా 1956లో మూడు నెలల వీసాపై, ఇమ్రానా మూడేళ్ల వీసాపై భారత్‌కు వచ్చి, భాగల్పూర్ జిల్లాలోని భికన్‌పూర్‌లో స్థిరపడ్డారు. వీరికి ఓటర్ కార్డులు ఉండటాన్ని గుర్తించిన కేంద్రం విచారణ జరపాలని, ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. దీంతో విచారణ ప్రారంభించినట్లు కలెక్టర్ డాక్టర్ నావల్ కిశోర్ చౌదరి చెప్పారు. ఆ ఇద్దరు మహిళలకు నోటీసులు పంపనున్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీలో రూ.25 కోట్ల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా గంజాయి స్మగ్లింగ్‌పై పోలీసు విభాగాలు ఉక్కుపాదం మోపుతున్నా స్మగ్లర్లు మాత్రం యథేచ్ఛ గా తమ వ్యాపారం కొనసాగిస్తూనే వున్నారు. భారత్‌కు చెందిన ఓ యువకుడు బ్యాంకాక్ నుంచి సింగపూర్ మీదుగా ఢిల్లీలోని ఇందిరా గాంధీ అం తర్జాతీయ విమానాశ్రయంలో ఈ నెల 21వ తేదీన రాత్రి సమయంలో దిగాడు. అతను విమానం దిగగానే మూడవ నంబర్ టర్మినల్ నుంచి బయ టకు వచ్చి గ్రీన్ ఛానల్ మార్గం ద్వారా బయటకు వెళ్లేందుకు యత్నించగా భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతని లగేజ్ బ్యాగ్‌లో 25 నలుపు రం గు పాలిథిన్ కవర్లలో అనుమానాస్పద వస్తువులు కనిపించడంతో భద్రతా సిబ్బంది తనిఖీలు చేయగా ఇది విదేశీ గంజాయిగా నిర్ధారణ అయ్యింది. వీటిని జప్తు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా తన నేరాన్ని అంగీకరించాడు. బ్యాంకాక్ నుంచి తాను దీనిని ఖరీదు చేసి భారత్‌లో విక్రయించేందుకు తెచ్చినట్లు నిందితుడు చెప్పాడని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

## కాంగ్రెస్, బిజెపి ఉచ్చులో పడకండి: ప్రశాంత్ కిశోర్

**పాట్నా, ఆగస్టు 24:** బీహార్ ప్రజలను కాంగ్రెస్, బిజెపి పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ'పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని అన్నారు. ఆర్జేడి పార్టీ సూచనల ప్రకారమే రాహుల్‌గాంధీ నడుచుకుంటున్నాడు తప్ప బీహారీల సమస్యలపై ఆయన దృష్టి పెట్టడంలేదని మండిపడ్డారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని నరేంద్ర మోడీ, నరేంద్ర మోడీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని చెప్పారు. ఆ పార్టీల ఉచ్చులో పడొద్దంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. బీహార్‌లో అసలైన సమస్యలు పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం.. వంటి వాటిని ప్రధాన పార్టీలు గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్‌ఆరోపించారు. ప్రజలసమస్యలు పరిష్కరించేందుకు, ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజలకోసం 'జన్‌సూరజ్ పార్టీ' ఆవిర్భవించిందని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌కు మరో 3350 అమెరికా క్షిపణులు

## ఆరువారాల్లో కీవ్‌కు చేరుకోనున్న ఆయుధాలు



**వాషింగ్టన్, ఆగస్టు 24:** ఉక్రెయిన్ గగనతల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మరో 3,350లకు పైగా ఎక్స్‌టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ (ఇఆర్‌ఎఎం) క్షిపణులను ఆ దేశానికి అందించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ఆమోదం తెలిపినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఆయుధ ప్యాకేజీకి యూరోపియన్ దేశాలు నిధులు సమకూరుస్తున్నట్లు తెలిపాయి. దాదాపు ఆరు వారాల్లో ఈ క్షిపణులు కీవ్‌కు చేరుకుంటాయని సమాచారం. అయితే 240 నుంచి 450 కి.మీ. పరిధి కలిగిన ఇఆర్‌ఎఎం క్షిపణులను రష్యాపైకి ప్రయోగించాలంటే ఉక్రెయిన్ పెంటగాన్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అమెరికా అధికారులు పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలను సరఫరా చేసే విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు రష్యా భూభాగంలోని లక్ష్యాలను ఛేదించడానికి అమెరికా రూపొందించిన లాంగ్‌రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ (ఎటిఎసిఎంఎస్)ను వినియోగించకుండా పెంటగాన్ అడ్డుకుంటున్నట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. మాస్కో చేపడుతున్న దాడులకు దీటుగా ఆయుధాలను ఉపయోగించకుండా కీవ్ సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పేర్కొన్నాయి. యుద్ధం ముగింపునకు తాను ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇరుదేశాల నేతలు ముందడుగు వేయకపోవడంతో ట్రంప్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు సహాయంగా అగ్రరాజ్యం పలుమార్లు పెద్ద మొత్తంలో ఆయుధ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్ 32.2 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, అత్యాధునిక క్షిపణులు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని అమెరికా చట్ట సభకు తెలియజేశామని తెలిపింది. ఇందులో 15 కోట్ల డాలర్లు అమెరికా ఇప్పటికే అమ్మిన ఆర్మర్డ్ వాహనాల నిర్వహణకు, 17.2 కోట్ల డాలర్లు ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు వినియోగిస్తారు. ఉక్రెయిన్ దారుణమైన దాడులకు గురవుతున్న కారణంగా కీవ్‌కు మరిన్ని ఆయుధాలు పంపుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మరోసారి క్షిపణులను అందజేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పుష్కర నిధులతో నరసాపురం సమస్యల పరిష్కారం

## మున్సిపల్ మంత్రి దృష్టికి తెచ్చిన నాయకర్



**నరసాపురం ప్రభాతవార్త :** భీమవరం లోని నిర్మల్ ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ని ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వచ్చే పుష్కరాల సందర్భంలో నరసాపురం నియోజకవర్గానికి అధికంగా నిధులు కేటాయించి, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకర్ కోరారు. నరసాపురం పట్టణం నియోజవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా రహదారులు నిర్మించాలని మంత్రి దృష్టికి తెచ్చారు. పుష్కరాల నిధులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవి, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేసే కూటమి ప్రభుత్వంను ఆశీర్వదించండి

### - ఒకే రోజు 31 మందికి 20లక్షలు.
### - నియోజకవర్గంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు

పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలో మంచి చేసే కూటమి ప్రభుత్వం ను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని.. జరిగిన మేలును పదిమందికి చెప్పాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు. పాలకొల్లు ఆయన కార్యాలయంలో నియోజకవర్గం లో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 31మందికి రూ20 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే ఏడాది కాలంలో 6 కోట్లు50 లక్షలు వరకు అందించమన్నారు. వారం వారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి వర్గాలు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు. గత జగన్




ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు దరఖాస్తు చేసుకుంటే డ్రైన్ల, కాలువల వెంబడి పడవేసేవారని ఆ పార్టీ నాయకుడు దరఖాస్తు చేసుకుంటేనే దిక్కు లేదన్నారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ చంద్రబాబు ఫోటోలు ఇంట్లో పెట్టుకుని ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా క్షేమంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒకే రోజు 31 మందికి 20 లక్షలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రామానాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చాట్రాయిలో ట్రాఫిక్ ఇబ్బందులు

### - పట్టించుకోని పోలీసులు
### - పరిస్థితిని వివరించిన జనసైనికులు



ప్రభాతవార్త చాట్రాయి : మండల కేంద్రమైన చాట్రాయిలో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో నానా తంటాలు పడుతున్నారు. చాట్రాయి సెంటరు ఇరుకుకావడంతో నిత్యం వందలాదిగా వాహనాలు తిరుగుతూ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. ఉదయం సాయంత్రం వేళల్లో స్కూలు బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఒకే సమయంలో రావడంతో ప్రజల కష్టాలు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. దీనికి తోడు ఇటీవల కాలం నుండి భారీ వాహనాలు విరివిగా వస్తుండటంతో సెంటర్లో ట్రాఫిక్ పరిస్థితి మరింత అధ్వానంగా తయారయింది. భారీ వాహనాలకు హారన్ శబ్దాలు కూడా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఉలిక్కిపడుతున్నారు. భారీ వాహనాలకు ఈ రోడ్లో అనుమతి లేకపోయినప్పటికీ యదేచ్ఛగా తిరుగుతున్న అధికారులు మాత్రం అంటీముంటున్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చాట్రాయి పోలీస్ స్టేషన్లో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ ఒక కానిస్టేబుల్ కూడా ఉదయం సాయంత్రం వేళల్లో సెంటర్లో పహరా కాయకపోవటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం కేవలం రెండు గంటలు మాత్రం పోలీసులు సెంటర్లో ఉంటే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకుండా ఉంటాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డు కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. దీనికి తోడురాజధాని అమరావతికి వెళ్లే రోడ్డు కూడా ఇదే కావడంతో వాహనదారుల హడావుడి ఎక్కువగా ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కు బిక్కుమంటు జీవనం సాగిస్తున్నారు. రోడ్డు వెడల్పు చేస్తారని సుమారు 15 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నా



ఏ ప్రభుత్వం అధికారులకు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాన తయారైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యపై ఇటీవల జన సైనికులు చాట్రాయి ఎస్సై రామకృష్ణకు పరిస్థితిని వివరించారు. ఉదయం సాయంత్రం పడుతున్న ఇబ్బందులు గురించి ఎస్సై రామకృష్ణకు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు జనసేన నాయకులు సవరం రామారావు, పసుపులేటి మహేష్, సవిరి దుర్గాప్రసాద్, పొట్లపువ్వు అవినాష్, కొల్లా శ్రీకాంత్, తుమ్మలపల్లి పాపారావు, గాజుల ప్రశాంత్, బత్తుల శివ తదితరులు కలిశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ లో నియంత్రించేందుకు ఉదయం సాయంత్రం వేళలో ఒక కానిస్టేబుల్ నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాల్యవివాహాలు ఎన్నో సమస్యలకు మూలం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు.

ఏలూరు,ఆగస్టు 24: ప్రభాతవార్త : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం వెన్నవెళ్ళవారి పేటలో ఆదివారం బాల్య వివాహాలు- గర్భధారణ వల్ల కలిగే నష్టాలుపైన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ మహిళలకు18 ఏళ్లు,పురుషులకు 21 ఏళ్లు నిండిన తరువాత మాత్రమే వివాహాలు జరిపించాలని అన్నారు. బాల్యదశలో వివాహాలు జరిపించడం వల్ల బాలికలకు ఆరోగ్య సమస్యలు సంభవించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో తల్లి,బిడ్డ మరణాల సంభవిస్తున్నాయని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే మహిళలు పూర్తి ఆరోగ్యంగా ఉంటారని,పుట్టిన బిడ్డ కూడా ఆరోగ్యకరంగా ఉంటుంది, కావున వివాహ వయసు దాటిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలని సూచించారు. ఏటువంటి న్యాయ సహాయం కావలసి ఉన్నను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలను కాని 15100 కాని సంప్రదించవచ్చునని తెలిపారు. ఐటిడిఏ పివో కె.రాములు నాయక్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన వారికి మంచి చెడులు పైన అవగాహన ఉంటుందని ప్రతి పౌరులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య లేకపోవడం వల్ల బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలుసు కోలేరని,కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత చదువులు నేర్పించాలని తద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డెమో డాక్టరు శ్రీమతి దీపిక, సిడబ్ల్యుసి ఇన్చార్జి చైర్మన్ పి.వెంకటేశ్వర రావు, మాస్టరు ట్రైనీ పి.రత్నరాజు, ఏలూరు గిరిజనుల సంఘ ప్రెసిడెంటు కృష్ణ నాయక్, సోషల్ వర్కరు యం.అజయ్ బాబు, 59వ సచివాలయ అడ్మిన్ మనోజ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలి - జస్టిస్ కృష్ణమోహన్

నరసాపురం, ప్రభాత వార్త : నిబద్ధత, అంకితభావంతో పని చేసి ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ న్యాయవాదులకు సూచించారు.. ఆదివారం నాడు నరసాపురం న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేసిన



సమావేశం లో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయవాదులు తమ న్యాయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. దాని కోసం న్యాయవాదులు న్యాయపరమైన అంశాలపైనా, చట్టాలపైనా, న్యాయశాస్త్ర సూత్రాల పైనా చర్చా వేదికలు నిర్వహించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. న్యాయస్థానాల్లో క్రమశిక్షణతో వ్యవహరిస్తూ న్యాయస్థానాలు, న్యాయవాదుల మధ్య సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు...ఈ సమావేశానికి నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూసి విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.వాసంతి, సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్.వరలక్ష్మి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.రాజ్యలక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విన్నా సూర్యప్రకాశ్, ఉపాధ్యక్షులు వైదాని నాగేశ్వరరావు, పూరిళ్ళ



శ్రీనివాస్,నారిన శ్రీనివాసరావు, నక్కా ఆనంద్ బాబు, తంగెళ్ళ వెంకటేశ్వరరావు, కొల్లా బత్తుల చంద్రశేఖర్,గోరింకల వినోద్, రాయసం రాధారాణి,ఓసూరి జ్యోతి మాంగల్య, కంభాల స్వర్ణ , సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, పోలిశెట్టి రఘురాం, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), పుప్పాల వెంకట కృష్ణారావు,సరిపల్లి రామ సత్తెయ్య, నిడుమోలు జానీ బిజెపి నాయకులు జి. శ్రీనివాస్ నల్లమిల్లి జోసెఫ్,జె.సైమన్ విజయ్ కుమార్, దేవ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలోస్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభం.

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం ఆగస్టు 24ప్రభాతవార్త : జిల్లా లక్షల 51 వేల స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీకి నాగరాణి తెలిపారు. ప్రభుత్వం రేషన్ పంపిణీని నిర్వహించే లక్ష్యంగా పాత కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రైస్ కార్డులను కార్డు పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్నింగ్ చేస్తే కనిపిస్తాయన్నారు. లబ్ధిదారుడు ఏ తేదీన, ఏ పరిమాణంలో ఏ షాపులో తీసుకున్నది కార్డుదారులందరికీ స్మార్ట్ రైస్ కార్డులను వ్యాప్తంగా రేపటినుండి క్యూఆర్ కోడ్ ఆధారిత 5 శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాజముద్రతో ఏటీఎం కార్డు సైజు లో ముద్రించిన అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. స్మార్ట్ రైస్ లబ్ధిదారుల పూర్తి వివరాలు ఆన్లైన్లో సమయంలో, ఏ యే వస్తువులను ఎంత సులభంగా తెలుసుకోవచ్చు అన్నారు. జిల్లాలోని ఇంటింటికి వెళ్లి అందజేయడానికి నాలుగు దశల్లో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగష్టు 25 నుండి 31 వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది పంపిణీ చేయగా మిగిలిన కార్డులను సెప్టెంబర్ 1 నుండి 15 వరకు రేషన్ షాప్ డీలర్ ద్వారా రేషన్ షాప్ వద్దకు వచ్చిన కార్డుదారులకు డీలర్ అందజేస్తారన్నారు. సెప్టెంబర్ 16 నుండి 20 వరకు ఇంకా మిగిలిన కార్డులను మళ్ళీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కార్డుదారుల ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికీ కార్డులు తీసుకోకపోతే వాటిని సెప్టెంబర్ 21 తేదీన తగిన కారణాలతో తహ సీల్దార్ కార్యాలయంలో అందజేస్తారని, కార్డుదారులు అక్కడ నుండి పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం వీటిని ఈ నెల 25న తొలివిడతగా తొమ్మిది జిల్లాల్లో పంపిణీ శ్రీకారం చుట్టగా, దీనికి మన జిల్లాను కూడా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

# కూలిన వంతెన ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు ఆగస్టు 24 ( ప్రభాతవార్త) జగన్నాధపురం గ్రామంలో కాలువపై కూలిపోయిన వంతెన ప్రదేశాన్ని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆదివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంతెన స్కూలు పైన సంఘటనపై అక్కడనుండి సంబంధిత అధికారులతో బొమ్మిడి నాయకత్వం మాట్లాడుతూ ప్రజలు ప్రాణ ఆస్తి భద్రతా కోసం యుద్ధ ప్రాతిపదికన పునర్ధరణ పనులు చేపట్టేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనరల్ సైనికులు వీర మహిళలు తదితరులు



పాల్గొన్నారు.

# విగ్రహాలు నెలకొల్పే ప్రాంతాలను సందర్శించిన ఎస్సై

ఆగిరిపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త మండలంలో వినాయక విగ్రహాలను నెలకొల్పే ప్రాంతాలను స్థానిక ఎస్సై కే శుభశేకర్ తన సిబ్బందితో సందర్శించారు. సందర్భంగా ప్రజలకు సూచనలు చేయడం జరిగింది. విగ్రహాలను నెలకొల్పే ప్రదేశాలు శుభ్రంగా, సురక్షితంగా ఉండేలా చూసుకోవాలి. ప్రజా రవాణా, వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు చేయాలి. విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ, పర్యావరణానికి హానికరం కాని పద్ధతుల్లోనే వేడుకలను నిర్వహించాలి. ఏవైనా అనుమానాస్పద అంశాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని అన్నారు. పెద్ద పెద్ద విగ్రహాలను నెల కొల్పేప్రాంతాలలో సీసీటీవీ లను ఏర్పాటు చేసుకోవాలని విగ్రహాల దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా క్యూలైన్లు పాటించేలాగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని అలాగే, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో, పరస్పర సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ సూచించారు.

# మండల బిజెపి అధ్యక్షులుగా సంగారంగారావు

ఆగిరిపల్లి ఆగస్ట్ 24 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు గా సంగారంగారావు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక వరాహ పుష్కరిణి వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎందుకున్నారు. ఈ సందర్భంగా సంగారంగారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. మండలంలో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోబిజెపి పార్టీ కూటమి తో కలిసి పోటీ చేయడానికి సమాయత్తం అవటానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు జి ఆర్ కె రంగారావు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు దొడ్డ నాగరాజు ఏఎంసీ చైర్మన్ కుంపటి అరుణ ,నరసింహ పాలెం పిఏసిఎస్ చైర్మన్ రామచంద్ర రావు, జిల్లా ప్రధాన



కార్యదర్శులు రాంబాబు సత్యనారాయణ , ఎం రాజశేఖర్, నూజివీడు ముసునూరు మండలాల అధ్యక్షులు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో నిబద్ధత కలిగిన కార్యకర్తలు

## తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు, ఆగస్టు 24(ప్రభాత వార్త): నిబద్ధత, విశ్వాసం కలిగిన కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ త్రిసభ్య కమిటీ సమావేశం ఆదివారం భీమవరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ పార్టీ ఏ క్రమం ఆదిశించినా పశ్చిమ గోదావరి జిల్లా ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో జిల్లా నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో సైతం అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. గతం నుంచి తెలుగుదేశం పార్టీకు పశ్చిమ గోదావరి జిల్లా కంచు కోటగా నిలుస్తుందన్నారు. సమష్టి నిర్ణయాలతో జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానంలో నిలిపినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు




జిల్లా అంటే ఒక ప్రత్యేక అభిమానం ఉందన్నారు. గత ప్రభుత్వంలో దుర్మార్గంగా, అన్యాయంగా చంద్రబాబును జైలులో పెడితే జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఆనాడు వైఎస్సార్ సీపీ చేసిన అక్రమాలు, అన్యాయాలను వెలికితీసి ఎన్నో పోరాటాలు చేస్తే అక్రమ కేసులు బనాయించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ కమిటీల ప్రమాణ స్వీకారం మహోత్సవం

పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని సోమరాజు ఇల్లంద్రపర్రు గ్రామములో శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థానముల నూతన ఆలయ కమిటీలు మరియు కళ్యాణ కమిటీ ధర్మకర్తలు ప్రమాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ సమక్షంలో నూతన కమిటీ చైర్మన్, ట్రస్ట్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ నూతన కమిటీలు ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి అదృశ్యం

అత్తిలి- ఆగస్టు 24( ప్రభాత వా ర్త) అత్తిలి మండలం మంచిలి గ్రామానికి చెందిన ఉద్దరాజు పణి దుర్గాప్రసాద్ అనే యువకుడు గత నెల 30 నుండి కనిపించడం లేదని ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి ప్రేమ్ రాజు తెలిపారు. పణి దుర్గాప్రసాద్ చేపల చెరువు వద్ద పనిచేసేవాడని గత నెల 30న పనికి వెళ్లి రాలేదంటూ దుర్గాప్రసాద్ తల్లి రాధ కుమారి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మొగల్తూరు మండల శెట్టిబలిజ సంఘం సమావేశం



మొగల్తూరు ఆగస్టు 24 (ప్రభాతవార్త) : శెట్టిబలిజ కార్పోరేషన్ కు నిధులు కేటాయించాలని, తమ పిల్లల విదేశీ విద్యకు ప్రోత్సాహన్ని అందించాలని మొగల్తూరు మండల శెట్టిబలిజ సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం కుక్కలవారితోటలోని చెట్టుకింద ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సంఘ సమావేశాన్ని మండల సంఘ అధ్యక్షుడు కడలి సోంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ పాలా రాంబాబు మాట్లాడుతూ శెట్టిబలిజలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసినప్పటికి రెండు ప్రభుత్వాలు నిధులు కేటాయించలేదన్నారు. గతంలో ఉండే విదేశీ విద్య ప్రోత్సాహం అమలు చేయడం లేదని దీంతో తమ పిల్లల విదేశీ విద్యనభ్యసించడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం కులధ్రువీకరణ పత్రాలు మంజూరులోనూ, ఇతర కార్యకలాపాల్లోనూ గౌడ, శెట్టిబలిజ అని ఉచ్చరిస్తున్నారని బీసీ-బి సర్టిఫికెట్లు జారీలో తమ కులస్థులకు కేవలం శెట్టిబలిజ పేరున మాత్రమే మంజూరు చేయాలని కోరారు. తమ సంఘం కోసం పోరాటాలు చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహన్ని నరసాపురం బస్ స్టాండ్ వద్ద ఏర్పాటుకు మున్సిపాలిటి అనుమతించిందని ఈవిగ్రహ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే నాయకర్ సహకరించాలని, నరసాపురం నియోజకవర్గ స్థాయిలో తమకు ఒక కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు గుత్తుల శ్రీనివాస్, జోగిపండు, గుబ్బల మార్రాజు, కుక్కల సత్యనారాయణ ( పెద్దరాజు), పెంకే చంటి, కడలి బాబులు, దంపనబోయిన సత్యనారాయణ (డి స్)బొక్కా చంటి, కాంద్రేకుల రాము తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లికి చెక్కు చెదరని జనాధరణ - పుష్పగుత్యాలతో క్యూ కట్టిన అభిమానులు





నరసాపురం ప్రభాతవార్త : మాజీమంత్రి రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన గృహంలో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగింది. ప్రజాభిమానానికి కీలకమైన పదవులు ఎలాంటి డాబు దర్పం అవసరం లేదని కొత్తపల్లి అభిమానులు మరోసారి రుజువు చేశారు. నరసాపురం నియోజకవర్గం నుండి కాకుండా పశ్చిమ తూర్పు జిల్లాలలో పలు ప్రాంతాల నుండి అభిమానులు పోటెత్తారు. ఒక దశాబ్దంగా కొత్తపల్లి ఎలాంటి కీలక పదవుల్లోనూ లేరు. అయినా ఆయన చరిష్మా చెక్కుచెదరలేదని ఆదివారం నాటి కార్యక్రమం రుజువు చేసింది. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిమానులు పోటెత్తారు. పుష్పగుత్యాలు పోటీ పడ్డాయి. ఆయన ఇంటి వద్దనే కాకుండా నియోజవర్గంలో పలు ప్రాంతాల్లో కొత్తపల్లి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులతో పాటు పవన్ కళ్యాణ్ చిరు అభిమానులు కూడా పోటెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి" జన్మదిన వేడుకలు

మొగల్తూరు ఆగస్టు 24 (ప్రభాతవార్త ) మొగల్తూరు గ్రామం 216 జాతీయ రహదారి వద్ద పెట్రోల్ బంకు ఎదుట కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలు జనసేన పార్టీ నాయకులు,కొత్తపల్లి సుబ్బారాయుడు అభిమానులు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సుబ్బారాయుడు అభిమానులు ఏర్పాటు చేసిన కేకును మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ మరియు వారి కుమారుడు శ్రీరామ్, కొత్తపల్లి సుబ్బారాయుడు కుమారుడు నరసాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి భుజంగరాయుడు (నాని), కలిసి అభిమానుల సమక్షంలో కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం నిరుపేద వృద్ధులకు చీరలు పంపిణీ చేసి, ప్రభుత్వ బీసీ హాస్టల్ నందు బాలికలకు బిర్యానీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మొగల్తూరు నీటి సంఘం అధ్యక్షుడు ముక్కు పుల్లయ్య నాయుడు, సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు, దూసనపూడి సత్యనారాయణ,సొసైటీ డైరెక్టర్లు కవురు నాగేశ్వరరావు, దొంగ స్వామి,బర్రె ఏడుకొండలు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మెండే రాజేష్ కుమార్, లక్కు బాలాజీ, లక్కు బాబి, దేశంశెట్టి శ్రీనివాస్, పాల రాంబాబు మామిడిశెట్టి సత్యనారాయణ, చల్లా ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం జిల్లా కేంద్ర కోసం తప్పని పోరాటం



నరసాపురం ప్రభాతవార్త - నరసాపురం జిల్లా కేంద్రం చెయ్యాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తో కలిసి ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాలు, బార్, డాక్టర్ అసోసియేషన్ లు వినతి పత్రం అందజేశారు.ముందుగా రాయిపేటహౌకార్యాలయం నుండిహౌకూటమి కుటుంబ సభ్యులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ హయం నుంచి నరసాపురం సబ్ డివిజన్ కేంద్రంగా ఉంటూ వస్తుందని అన్నారు. నరసాపురంలో అన్ని శాఖల సబ్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయిని, వాటిని జిల్లా కార్యాలయులుగా అప్ గ్రేడ్ చెయ్యవచ్చని అన్నారు. దానికి సంబంధించిన స్థలాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. దీంతోహౌప్రభుత్వానికి అదనపు ఖర్చు ఉండదని అన్నారు. తీర ప్రాంతంలో ఉన్న 5 సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో నాలుగు జిల్లా కేంద్రాలుగా మారాయిని, వాటి మధ్యలో ఉన్న నరసాపురం సబ్ డివిజన్ కి మాత్రం అన్యాయం చేశారన్నారు. 19 కిలోమీటర్ల తీర ప్రాంతం విస్తరించి, మూడు జిల్లాలకు అనుసంధానం చేస్తూ జాతీయ రహదారి 216, త్వరలో రాబోవు కోటిపల్లి రైల్వే లైన్ తో రైల్వే జంక్షన్ గా మారుతుందన్నారు. నరసాపురం పట్టణం కు జిల్లాలో 7 నియోజకవర్గాల్లో 3 నరసాపురం కి సమీపంలో దూరంలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పార్లమెంటు స్థానాలు ఏర్పడినప్పటి నుంచి నరసాపురం లోక్ సభ ఏర్పడింది. అంతటి చరిత్ర ఈ సబ్ డివిజన్ కి ఉంది. నరసాపురం మాత్రం గత వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు వ్యక్తిగత స్వలాభం కోసం జిల్లా కేంద్రాన్ని భీమవరం తరలించారన్నారు. ఈ విషయం ఒక సమావేశంలో అప్పటి భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ని మంత్రి పదవి కావాలా, జిల్లా కేంద్రం కావాలా అంటే జిల్లా కేంద్రం కావాలన్నారని అందుకే భీమవరం జిల్లా కేంద్రం చేశామని స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ తెలియజేసిన విషయంహౌవిదితమే నన్నారు. అందరం ఒక్కటై జిల్లా కేంద్రం సాధిద్దామని అన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు తణుకు విద్యార్థిని



తణుకు, ఆగస్టు 24(ప్రభాత వార్త): రాష్ట్ర స్థాయిలో ఈ నెల 24 నుంచి తిరుపతిలోజరిగే రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా తరపున తణుకు ఏకేటీపీ ఉన్నత పాఠశాల విద్యార్థిని తనిష్క ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు టి.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పాఠశాలలో ఆమెకు అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో ఈ నెల 22న కాకినాడలో జరిగిన జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ పోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా తరపున తనిష్క పాల్గొని బంగారు పతకం గెలుచుకుందన్నారు. ఈ సందర్భంగా తనిష్కను, ఆమెకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు మంగతాయారు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెనుగొండలో బీజేపీ మండల కమిటీ సమావేశం



పెనుగొండ ఆగస్టు 24 ప్రభాతవార్త: పెనుగొండ మండలం వడలి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ సెప్టెంబర్ 2న భీమవరం లో జరిగే "సారధ్యం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పీవీన్ మాధవ్ జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ ఇన్చార్జ్ దత్తు ప్రసాద్, మండల ఇన్చార్జి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంశెట్టి పద్మారావు ను పరిచయం చేశారు. జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గున్నేపల్లి పుల్లాజీ మాట్లాడుతూ ఈ నెల 30న విజయవాడలో జరిగే సంచార, అర్ధసంచార జాతుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువమోర్చా నాయకుడు ఎల్లా సాయి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్నికాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా క్రీడా, భాషా దినోత్సవ వేడుకలు



నూజివీడు, ఆగస్టు24 ప్రభాతవార్త: ఈనెల 29వ తేదీన క్రీడ, తెలుగు భాషా దినోత్సవము సందర్భంగా. అన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల లో ఆటలపోటీలు, వ్యాసరచన ,క్విజ్ , గన్నీ బ్యాగ్, చెస్, డ్రాయింగ్ పోటీలు విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించడమైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయని విజకుమారి తెలిపారు. సబ్జూనియర్ మ్యూజికల్ చైర్ బాలుర విభాగంలో 1,2, 3 వ తరగతిలో ప్రథమ బహుమతి హేమమణికంఠ , ద్వితీయ బహుమతి మనోజ్ , తృతీయ బహుమతి వినోద్ కుమార్. 4 వతరగతి, 5 తరగతిలో ప్రథమ బహుమతి కిరణ్ , ద్వితీయబహుమతి దుష్యంత్ ,తృతీయ బహుమతి రోహిత్ విజయం సాధించారు.బాలికల మ్యాజికల్ చైర్ విభాగంలో 1, 2వ,3 వతరగతులలో ప్రథమ బహుమతి నిత్యశ్రీ ,ద్వితీయ బహుమతి సునీత, త్రుతీయ బహుమతి ధనుశ్రీ.4 వ, 5వ తరగతిలో ప్రథమ బహుమతి మోక్షిత,ద్వితీయ బహుమతి అఖిల , తృతీయ బహుమతి మేఘన విజయం సాధించారు. గన్నీబ్యాగ్1, 2, 3వ తరగతి బాలుర విభాగంలో ప్రథమ మనోజ్, ద్వితీయ విష్ణు, తృతీయ ఈశ్వర ప్రసాద్. 4వ, 5వ తరగతి లో ప్రథమ కిరణ్, ద్వితీయ మణి కంఠ, తృతీయ రోహిత్. బాలికల గన్నీ బ్యాగ్ 1, 2, 3వ తరగతి లో ప్రథమ తేజశ్రీ, ద్వితీయ నిత్య శ్రీ, తృతీయ సునీత. 4వ, 5వ తరగతి లో ప్రథమ అవంతిక, ద్వితీయ, ధన శ్రీ, తృతీయ జెస్సి సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయలు నాగేంద్రం, నాగరాజు, దుర్గా మల్లేశ్వరరావు, మంగలక్ష్మి, ఫిలోమిన,జాస్మిన్, వెంకట రమణ, కృష్ణ కుమారి, రాజేంద్ర ప్రసాద్, బి.వి వి.యస్ .వి ప్రసాద్,ఫిజికల్ డైరక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం



చింతలపూడి.. ప్రభాత వార్త : కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో సచివాలయం వన్ నందు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముందుగా గ్రామపంచాయతీ సెక్రెటరీ కుసుమరాజు నాగరాజు గ్రామ సర్పంచ్ రజిని శ్రీనివాస్ ఎల్సిడిసి సూపర్వైజర్ వీర కుమారి హెూమియోపతి డాక్టర్ ప్రవీణ్ణ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పారిశుద్ధ్య కార్మికులు చే ముందుగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసి మన ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రతి గ్రామంలోనూ కూడా ప్రతి పల్లె కూడా పరిశుభ్రంగా ఉండాలని మనతోపాటు మన చుట్టుపక్కల ప్రదేశాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి అనారోగ్యాలు బారిన పడకుండా ఉంటామని గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్త చదరాలు వేయకుండా గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో మాత్రమే చెత్త వెయ్యాలని ఆ చెత్తను పారిశుద్ధ్య కార్మికులు వచ్చి చెత్త డాక్టర్స్ లో వేసుకుని గ్రామంలో ఊరు చివరు ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ లో వేయడం జరుగుతుందని మనందరం కూడా మన చుట్టుపక్కల ఉండే పరిసరాలలో ఈ వర్షాకాలంలో మురికినీరుకు ఎక్కడా కూడా నిలువలు ఉండకుండా దోమలు ఏర్పడకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీచింగ్ ఫినాయిల్ వంటి మన ఇంటి ఆవరణ చుట్టూ చల్లుకుంటే ఈగలు దోమలు కూడా దరి చేరవని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఎంతో ఆరోగ్యంగా ఉంటామని గ్రామ పంచాయతీ సెక్రెటరీ కుసుమరాజు నాగరాజు అన్నారు అనంతరం గ్రామ సచివాలయం నుండి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ అనే బ్యానర్లు పట్టుకుని అందరూ కూడా గ్రామంలో ఉన్న వీధులు తిరుగుతూ ప్రతి ఇంటికి పరిశుభ్రలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది

## తల్లిదండ్రుల గౌరవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

చింతలపూడి.. ప్రభాత వార్త : కామవరపుకోట మండలం తడికలపూడి జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కుటుంబం యొక్క ప్రాముఖ్యత అనే అంశాన్ని విద్యార్థులకు బాబురావు తెలియజేశారు. కుటుంబం యొక్క విలువల గురించి మరియు తల్లిదండ్రులను ఏ విధంగా గౌరవించాలో వృద్ధులైన తాతమామలను ఎలా గౌరవించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు, ప్రిన్సిపాల్ యోహాను బాబు, మణికుమార్ ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు



జస్టిస్ కృష్ణమోహన్ దంపతులను సన్మానించిన నరసాపురం బార్ అధ్యక్షులు భూసివేశ్వరరావు సీనియర్ న్యాయవాది కానూరి స్వామి నాయుడు. ప్రభాతవార్త నరసాపురం

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నూజివీడు, ఆగస్టు24 ప్రభాతవార్త: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ ఆధ్వర్యంన ఆదివారం నూజివీడు టౌన్ లో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరు ఎరిగింపు కార్యక్రమం దిగ్విజయం, నేటితో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా స్కూల్ దగ్గర వేదిక నిర్మించి కొలువు తీర్చి స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 9 వ రోజు ఆదివారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ ప్రతిమ కొలువు ప్రాంగణం నుండి శ్రీనివాస్ సెంటర్ , గవర్నమెంట్ హాస్పిటల్ తిరిగి శ్రీ కృష్ణ కొలువు ప్రాంగణం వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది.ఊరేగింపు తో వేడుకలు ముగిశాయి. ముఖ్య అతిథులు గా నూజివీడు టౌన్ టీడీపీ ప్రెసిడెంట్ జగదీష్ విచ్చేసి స్వామికి కాయ కర్పూరం సమర్పించి పల్లకి సేవలో పాల్గొన్నారు. నూజివీడు కమిటీ అధ్యక్షుడు అరుణ్ కుమార్, ఆంజనేయులు నాయక్, మద్దిరాల రవి, వంశీ, అశోక్, రామాంజనేయులు, శ్రీకాంత్, కోటేశ్వర రావు, శ్యామ్ లు పాల్గొన్నారు.

# వర్తమానంలో ఏఐ ప్రాధాన్యత



ప్రభాత వార్త నరసాపురం రూరల్ : పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారాంపురంలోని స్థానిక స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల లోని ఏఐ అండ్ ఎంఎల్ విభాగం మరియు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో క్లౌడ్ ఫౌండేషన్ మరియు ఏజెంటిక్ ఏ ఐ మీద కొలిగట్ల ఫణి రవీంద్ర వన్ డే వర్క్షాప్ నిర్వహించారు.ఏఐ మీద భవిష్యత్ కార్యక్రమలు మరియు క్లౌడ్ గూర్చి విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఈయన లండన్, యు. కె. లోని మాస్టర్ కార్డు లో AI & డేటా స్ట్రాటజీ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. గతం లో ఈయన స్వర్ణాంధ్ర కళాశాలలో విద్యను అభ్యసించి నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కే.వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ ఎస్.సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఏ గోపీచంద్ మరియు ఏఐ& ఎంఎల్ విభాగాధిపతి డా.బొమ్మ రామకృష్ణ, ఈ సి ఈ విభాగాధిపతి డా.బి సుబ్రహ్మనేశ్వరావు మరియు విభాగ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "సండేస్ ఆన్ సైకిల్"కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



భీమవరం ఆగస్టు 24 ప్రభాతవార్త : శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ దైనందిన జీవితంలో "సైక్లింగ్" ను భాగంగా చేసుకోవాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు.సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనదిగా ఉండటంతో పాటు, మానసిక ఒత్తిడిని నియంత్రించడంలో, శారీరక దృఢత్వాన్ని, వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, కాలుష్య నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి నేతృత్వంలో ఆగస్టు 24 న ఆదివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీను నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్పీ ఇతర పోలీసు ఉన్నతాధికారులు సిబ్బందితో కలిసి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి విష్ణు కళాశాల, భీమవరం బైపాస్ రోడ్డు మీదుగా పెద అమీరం ఎస్పీ క్యాంప్ కార్యాలయం వరకు సైకిల్పై ర్యాలీ నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఈ ర్యాలీలను నిర్వహిస్తామని, రాబోయే రోజుల్లో ప్రజలు, ఇతర శాఖల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులను భాగస్వాములుగా చేసుకొని ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ వి. భీమారావు , జిల్లా ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు, భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు, భీమవరం రూరల్ ఇన్స్పెక్టర బి. శ్రీనివాస రావు , మహిళా ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఇందుమతి , ఆర్మ్ రిజర్వ్ ఎస్సైలు కె. గోపి కృష్ణ , ఎస్.రాంబాబ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేయాలి




కాళ్ళ ఆగస్టు 23 (ప్రభాతవార్త) : నరసాపురం పార్లమెంట్ జిల్లా మెయిన్ కమిటీలకు అనుబంధ కమిటీలు సాధికార కమిటీలకు సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేసేందుకు పేర్లు అందజేయాలని త్రిషభ్య కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని పెదఅమిరం నిర్మల ఫంక్షన్ హాల్ లో జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన మంతెన రామరాజు అధ్యక్షతన దేశం పార్టీ సమావేశం నిర్వహించారు . కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు మున్సిపల్ శాఖ మంత్రి పొంగురు నారాయణ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్య ప్రకాష్ ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలు హాజరయ్యారు. సమావేశంలో త్రికమిటి సభ్యులు మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ జిల్లా మెయిన్ కమిటీలకు అనుబంధ కమిటీలు సాధికార కమిటీలకు సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేసేందుకు పేర్లు ఇవ్వాల్సిందిగా సూచించగా అందుకు అనుకూలంగా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇన్చార్జులు నాయకులు అందజేశారు.

## రంగా విగ్రహానికి పేడ చల్లడం అమానుషం – జనసేన నేత రామారావు



చాట్రాయి, ఆగస్టు 24, ప్రభాతవార్త : వంగవీటి రంగా విగ్రహం పై పేడ పోయటం అమానుషమని జనసేన నాయకుడు సవరం రామారావు అన్నారు. కలిదిండి మండలం, సాన రుద్రవరంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పేడ పూయడాన్ని నిరసిస్తూ చాట్రాయి సెంటర్లో రంగా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎదురులేని నాయకుడిగా ఎదిగిన రంగా విగ్రహానికి పేడ పోయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కమ్ముల కొండలరావు, శ్రీరాముల సత్యనారాయణ, అర్జున్ రావు, కొమ్ము ప్రసాదు, శ్రీకాంత్, పసుపులేటి మహేష్, పసుపులేటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కామవరపుకోట ఎం.పి.డి.ఓ ను నియమించాలి

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: కామవరపుకోట ఎం.పి.డి.ఓ పోస్టును భర్తీ చేయాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఘంటా సుధీర్ బాబు కోరారు. కామవరపుకోటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఈఓ పిఆర్డి ఇంచార్జి ఎం.పి.డి.ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒక్కరికే రెండు బాధ్యతలు ఉండటం వలన పరిపాలన సక్రమంగా జరగటంలేదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని అన్నారు. పూర్తి స్థాయిలో కామవరపుకోట మండలానికి బాధ్యతలు నిర్వహించేలా ఎం. పి.డి.ఓను నియమించాలని ఘంటా సుధీర్ బాబు సి.ఈ.ఓ ను కోరారు.

## నేడు మైసన్నగూడెంలో కరెంటుకు అంతరాయం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ డివిజన్ పరిధిలోని 33 కెవి మైసన్న గూడెం ఫీడర్ మీద జంగారెడ్డిగూడెం 132 కెవి సబ్ స్టేషన్ నుండి మైసన్న గూడెం సబ్ స్టేషన్ వరకు ట్రీ కటింగ్ నిమిత్తం సోమవారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రీ కటింగ్ చేస్తున్నామని అందువల్ల మైసన్న గూడెం,పి నారాయణ పురం,ములగలం పల్లి,సబ్ స్టేషన్ పరిధిలో గల వ్యవసాయ విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ శాఖ కు సహకరించాలని జంగారెడ్డిగూడెం ఈ ఈ పీర్ అహ్మద్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.




మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు. ప్రభాతవార్త నరసాపురం రూరల్

# 30న దుబాయ్‌లో గామా అవార్డులు

## - గామా సిఇఒ సౌరబ్ కేసరి

ప్రతిష్టాత్మమైన గామా అవార్డ్స్ కు టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉంది. దుబాయ్‌లో ఇప్పటికే నాలుగు ఎడిషన్లు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇప్పుడు 5వ ఎడిషన్ వేడుకలు ఆగస్ట్ 30న దుబాయ్‌లోని షార్జా ఎక్స్ పో సెంటర్‌లో గ్రాండ్‌గా జరగనుంది. ఈ అవార్డ్స్ కార్యక్రమానికి టైటిల్స్ స్పాన్సర్‌గా వైభవ్ జ్యువెలర్స్ సంస్థ వ్యవహరిస్తోంది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గామా సిఇఒ సౌరబ్ కేసరి, వైభవ్ జ్యువెలర్స్ ఎండి రాఘవ్, జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు ఏ. కోదండరామి రెడ్డి, బి గోపాల్, హీరోయిన్స్ ఫరియా అబ్దుల్లా, మానస వారణాసి, దక్షా నాగర్కర్, నటుడు వైవా హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా గామా సిఇఒ సౌరబ్ కేసరి మాట్లాడుతూ.. "ఇది కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న ఈవెంట్ కాదు. మా నాన్న (త్రిమూర్తులు) గారికి కళాకారులపై ఉన్న అభిమానంతో గామా అవార్డ్స్ నిర్వహిస్తున్నాం. వచ్చే ఏడాది మరింత గ్రాండ్‌గా అవార్డ్స్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం. అలాగే ఇతర దేశాల్లోను గామా అవార్డ్స్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తున్నాం. దుబాయ్‌లో ఉన్న తెలుగు వారితోపాటు ప్రపంచంలోని తెలుగు వారందరినీ అబ్బురపరిచేలా ఈవెంట్‌ను నిర్వహించబోతున్నాం. మా జ్యూరీ సభ్యుల సహకారంతో అవార్డు విజేతలను ఎంపిక చేశాం అని అన్నారు.

జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు ఏ కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ, "నేను, బి గోపాల్, కోటి సహా పలువురు ప్రముఖులు కూడా జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నాం. ఆగస్టు 30న దుబాయ్‌లో జరగనున్న ఈ గామా అవార్డ్స్ విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు.

జ్యూరీ సభ్యులు, ప్రముఖ దర్శకులు బి గోపాల్ గారు మాట్లాడుతూ, 'గామా అవార్డ్స్ చైర్మన్ త్రిమూర్తులు ఈ అవార్డ్ ఫంక్షన్‌ను ప్రతి ఏడాది చాలా గ్రాండ్‌గా నిర్వహిస్తున్నారు. అతిరథ మహారథుల సమక్షంలో హీరోయిన్స్ అద్భుతమైన పర్ఫార్మెన్స్‌లతో ఈ ఈవెంట్ జరగనుంది" అని చెప్పారు. గామా అవార్డ్స్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న వైభవ్ జ్యువెలర్స్ ఎండి రాఘవ్ మాట్లాడుతూ,'ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డ్స్‌లో భాగమవడం సంతోషంగా ఉంది అన్నారు. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ, గతేడాది జరిగిన ఫోర్త్ ఎడిషన్ గామా అవార్డ్స్‌లో స్పెషల్ పెర్ఫార్మన్స్ చేశాను. ఈసారికూడా స్పెషల్ పెర్ఫార్మన్స్‌తో అలరించబోతున్నా అని చెప్పారు. హీరోయిన్ మానస వారణాసి మొదటిసారి గామా అవార్డ్స్‌లో స్పెషల్ పెర్ఫార్మన్స్ చేయబోతున్నానని చెప్పారు. ఈ వేడుకలో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందని హీరోయిన్ దక్షా నాగర్కర్ అన్నారు.గామా అవార్డ్స్‌లో యాంకర్ సుమతో పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్న నటుడు వైవా హర్ష మాట్లాడుతూ, "సుమతో వ్యాఖ్యాతగా వ్యవహరించడం చాలా ఎక్సైటింగ్‌గా ఉంది.ఈ వేడుక చాలా ఎంటర్టైనింగ్ గా జరగబోతుంది" అని చెప్పారు. ఇప్పటికే దుబాయ్‌లో లాంచ్ చేసిన గామా 5వ ఎడిషన్‌కు సంబంధించి థీమ్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ ఈ పాటకు అద్భుతమైన ఆకట్టుకునే సాహిత్యం అందించారు. రఘు కుంచె సాంగ్ కంపోజ్ చేయడంతో పాటు తానే స్వయంగా పాడిన తీరు అందరినీ అలరించింది. ఆగస్టు 30న టాలీవుడ్ అవార్డ్స్‌తో పాటు ఆగస్టు 29న ఎక్సలెన్స్ అవార్డ్స్ వేడుకను నిర్వహించేలా భారీ సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ హీరోలు సిద్దు జొన్నలగడ్డ, తేజ సజ్జ, కిరణ్ అబ్బవరం, శ్రీవిష్ణు, రోషన్, హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, దక్ష నాగర్కర్‌తో పాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి అగ్ర కథానాయ కులు, టాప్ టెక్నీషియన్స్ పాల్గొనబోతున్నారు. ప్రత్యేక అతిథులుగా బ్రహ్మానందం, దర్శ కులు సుకు మార్, బుచ్చిబాబు, బాబీ, సాయి రాజేష్, సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్, నిర్మాతలు అశ్విని దత్, డివివి దానయ్య, చంద్రబోస్,వెన్నెల కిషోర్ తదితర ప్రముఖులు హాజరవనున్నారు. 2024లోవిడుదలైన చిత్రాల్లో నామినేట్ అయిన విభాగాలకు జ్యూరీ సభ్యుల ద్వారా అవార్డులను అందుకోనున్నారు.



పొలిమేర, రజాకార్ వంటి చిత్రాలతో జాతీయ స్థాయిలో కెమెరామెన్‌గా కుశేందర్ రమేష్ రెడ్డికి గుర్తింపు వచ్చింది. ఆయన సినిమాటోగ్రఫర్‌గా పని చేసిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రం ఆగస్ట్ 29న రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌లు మూవీపై అంచనాలు పెంచేశాయి. మరీ ముఖ్యంగా విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో కుశేందర్ రమేష్ రెడ్డి ఈ మూవీకి సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.

## 'త్రిబాణధారి బార్బరిక్' లాంటి కంటెంట్ బేస్డ్ చిత్రాలు చాలా అరుదుగా వస్తాయి

### ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కుశేందర్ రమేష్ రెడ్డి



**'త్రిబాణధారి బార్బరిక్'ప్రయాణం ఎలా మొదలైంది?** 'రజాకార్' చివరి షెడ్యూల్‌లో ఉన్నప్పుడు దర్శకుడు మోహన్ ఈ కథ గురించి చెప్పారు. కథ విన్న వెంటనే నాకు చాలా నచ్చింది. కథ విన్న తరువాత నా సలహాలు, సూచనలు చెప్పాను. ఎలాంటి కలర్ గ్రేడింగ్, ప్యాట్రన్ వాడితే బాగుంటుందనే రిఫరెన్సులు కూడా ఇచ్చాను. అవన్నీ కూడా మారుతికి చాలా నచ్చాయి. దీంతో దర్శకుడు మోహన్, నిర్మాత విజయ్, నేను కలిసి ఈ ప్రాజెక్ట్‌ని అలా మొదలు పెట్టాం. **'త్రిబాణధారి బార్బరిక్' చిత్రీకరణ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?** త్రిబాణధారి బార్బరిక్ మూవీ ఎక్కువగా రాత్రి పూట, రెయిన్ ఎఫెక్ట్స్‌లోనే షూటింగ్ చేశాం. వేసవి కాలంలో రెయిన్ సీజన్ ఎఫెక్ట్‌ను చూపించడం అంత సులభం కాదు. అదే మాకు పెద్ద ఛాలెంజింగ్. ఎండాకాలంలో వానాకాలాన్ని సృష్టించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది. ఈ విషయంలో మాత్రం నిర్మాత విజయ్ డేరింగ్ స్టెప్ తీసుకున్నారు. కథ కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. మొదటి సినిమా అయినా కూడా కథ మీద నమ్మకంతో ఆయన భారీ బడ్జెట్‌ను పెట్టారు. **'త్రిబాణధారి బార్బరిక్'లో చిత్రంలోని ప్రత్యేకతలు ఏంటి?** త్రిబాణధారి బార్బరిక్ సినిమాలో ప్రతీ పాత్రకు ఓ ప్రత్యేకత ఉంటుంది. ఒక్కో పాత్రకు సపరేట్ కలర్ గ్రేడింగ్ వాడాము. ఒక్కో పాత్ర రూపాంతరం చెందుతున్న తీరుకి తగ్గట్టుగా కలర్ గ్రేడింగ్ మారుతుంది. ఇక రెయిన్ ఎఫెక్ట్ సీన్లను చూస్తే ఎంతో సహజంగా అనిపిస్తాయి. 'తుంబాడ్', 2018చిత్రాలకు ఏ మాత్రం తగ్గకుండా ఎంతో నేచురల్‌గా కనిపిస్తుంది. **త్రిబాణధారి బార్బరిక్'ప్రధాన బలం ఏంటి?** 'త్రిబాణధారి బార్బరిక్' మూవీకి ప్రధాన బలం కథ. స్క్రిప్ట్ విన్నప్పుడే ఈ మూవీని చేయాలని ఫిక్స్ అయ్యాను. 'పొలిమేర', 'రజాకార్' కథలు విన్నప్పుడు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో ఈ మూవీ కథను విన్నప్పుడు కూడా అలాంటి ఫీలింగే కలిగింది. ప్రతీ పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుంది. క్లైమాక్స్‌ని ఎవ్వరూ ఊహించలేరు. **'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంలోని ఆర్టిస్టులతో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?** త్రిబాణధారి బార్బరిక్‌చిత్రంలో ఉదయ భాను పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. చాలా ఏళ్ల తరువాత మళ్లీ ఉదయ భాను ఓ అద్భుతమైన పాత్రలో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ చిత్రంలో వశిష్టని సరికొత్తగా చూస్తారు. 'బాహుబలి'కి పని చేసినప్పటి నుంచి నాకు సత్య రాజ్‌తో పరిచయం ఉంది. ఆయన ఎప్పుడూ కూడా సెట్స్‌కి ఆన్ టైంలో వస్తుంటారు. నైట్ షూట్స్, రెయిన్ ఎఫెక్ట్ సీన్లంటూ మేం ఆయన్ను చాలా ఇబ్బంది పెట్టాం. **'త్రిబాణధారి బార్బరిక్' పట్ల సంతృప్తిగా ఉన్నారా?** 'త్రిబాణధారి బార్బరిక్' కథ విన్నప్పుడు నేను ఎలా ఊహించుకున్నానో అలానే తీయగలిగాను. అందులో నాకు ఫ్రీడం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్.ఖర్చుకి వెనుకాడకుండా నిర్మించారు. ఆయన ప్రతీ రోజూ సెట్స్‌కు వస్తుండేవారు. కథను నమ్మాను.. సినిమా బాగా రావాలి అని నిత్యం అంటుండే వారు. అలాంటి ప్రొడ్యూసర్ ఉండటం వల్లే ఈ మూవీని అనుకున్నట్టుగా, విజువలైజ్ చేసుకున్నట్టుగా తీయగలిగాను.




## 'జటాధర' నుంచి దివ్య ఖోస్లా ఫస్ట్ లుక్ రిలీజ్



**నవ దళపతి సుధీర్ బాబు,** బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. ఈ రోజు మేకర్స్ సితారగా దివ్య ఖోస్లాను పరిచయం చేశారు. బ్యూటీఫుల్ అండ్ క్లాసిక్‌గా కనిపించిన దివ్యఖోస్లా ఫస్ట్‌లుక్ అదిరిపోయింది. జీ స్టూడియోస్, ప్రేర్ణా అరోరా ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాను ఉమేష్‌కుమార్ బన్సాల్, ప్రేర్ణా అరోరా ప్రొడ్యూస్ చేస్తున్నారు.విజనరీ టీమ్, జానర్ బౌండరీలు చెరిపేసే కాన్సెప్ట్‌తో, 'జటాధర' ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ థియేట్రికల్ రిలీజ్‌లలో ఒకటిగా వస్తోంది. దేశవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న 'జటాధర' ఇండియా సినిమాలో నెక్స్ట్ మైథాలజికల్ ఎపిక్‌గా మారబోతోంది.

## 'సుందరకాండ' బ్యూటీఫుల్ సాంగ్ విడుదల




**హీరో నారా రోహిత్** మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ రోజు మేకర్స్ ఈ సినిమా నుండి డియర్ ఐరా సాంగ్ ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరా ని బ్యూటీ ఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు. శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ వోకల్స్ సాంగ్‌ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా వుంది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తారాగణం: నారా రోహిత్, వృతి వాఘని, శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మి, సునైనా, రఘు బాబు.

## 'నేను రెడీ'నుంచి హీరోయిన్ కావ్య థాపర్ బర్త్ డే పోస్టర్



**నువ్విలా,** జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్తా మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ 'నేను రెడీ'. ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. బ్రిలియంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న 'నేను రెడీ' మూవీ నుంచి ఇటీవల రిలీజ్ చేసిన హీరోయిన్ కావ్య థాపర్ బర్త్ డే పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో ఆమె క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. 'నేను రెడీ' మూవీ తన కెరీర్‌లో ది బెస్ట్‌గా నిలుస్తుందని ఆశిస్తోంది కావ్య థాపర్. ప్రస్తుతం 'నేను రెడీ' సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ మూవీకి మంచి ఔట్ పుట్ వస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన 'నేను రెడీ' టైటిల్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మరింత కాన్ఫిడెంట్‌గా చిత్రీకరణ జరుపుతున్నారు.

## 26న 'ది గర్ల్ ఫ్రెండ్' నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్



**నేషనల్ క్రష్** రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నుంచి సెకండ్ సింగిల్ అనౌన్స్ చేశారు. 'ఏం జరుగుతోంది...' లిరికల్ సాంగ్ ను ఈ నెల 26న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా, చిన్మయి పాడారు. ఫీల్ గుడ్ లవ్ సాంగ్‌గా 'ఏం జరుగుతోంది...' రూపొందించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు.



## భారీ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ 'కట్టలన్' గ్రాండ్ లాంచ్

**క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్** మాస్ యాక్షన్ థ్రిల్లర్ మార్కో పాన్ ఇండియా హిట్ అయ్యింది. ఇప్పుడు అదే బ్యానర్‌పై ప్రొడ్యూసర్ షరీఫ్ మహమ్మద్ మరో భారీ ప్రాజెక్ట్ కట్టలన్‌ను లాంచ్ చేశారు. మలయాళం, తెలుగు భాషల్లో పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ మూవీ పూజా కార్యక్రమం కొచ్చిలో అద్భుతంగా జరిగింది.

బాహుబలిలో కనిపించి ఫేమస్ అయిన చిరక్కల్ కలీదాసన్ ఏనుగు పూజా కార్యక్రమంలో కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లగ్జరీ కార్లు, బైక్‌లు కూడా ఈవెంట్‌ను మరింత స్పెషల్ చేశాయి. సినిమాలోని కథలైన్‌ను దృష్టిలో పెట్టుకుని పూజా ప్రెజెంటేషన్ కూడా డిజైన్ చేశారు. ఈవెంట్‌లో యాంటోని వర్గీస్, కబీర్ దూహన్ సింగ్, రాజిషా విజయన్, హనన్ షా, జగదీష్, సిద్దిక్, పార్థ్ తివారీ లాంటి స్టార్‌లు హాజరై గ్లామర్‌ని మరింత పెంచారు. సుమారు 45 కోట్లు బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ పాన్‌ఇండియన్ యాక్షన్ థ్రిల్లర్ టైటిల్ పోస్టర్ ఇప్పటికే వైరల్ అయ్యింది. డెబ్యూ డైరెక్టర్ పాల్ జార్జ్ దర్శకత్వం వహిస్తుండగా, కాంతార, మహారాజా సినిమాలతో సౌత్‌లో సంచలనం సృష్టించిన కన్నడ మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. 'మార్కో'కోసం కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్‌ని తీసుకొచ్చిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఇప్పుడు మరో బిగ్ కంపోజర్‌ని పరిచయం చేస్తోంది.

టైటిల్ డిజైన్ కోసం జలర్, లియో, జవాన్, కూలీ సినిమాలకు పనిచేసిన ఐడెంట్ లాబ్స్‌ని తీసుకున్నారు. హీరోయిన్‌గా రాజిషా విజయన్ నటించనున్నారు. నటీనటుల్లో తెలుగు నటుడు సునీల్, 'మార్కో'తో మలయాళంలో పాపులర్ అయిన కబీర్ దూహన్ సింగ్, వ్లాగర్‌సింగర్ హనన్ షా, ర్యాపర్ బేబీ జీన్, తెలుగు నటుడు రాజ్ తిరందాసు, అలాగే సీనియర్ నటులు జగదీష్, సిద్దిక్‌లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పొన్నియన్ సెల్వన్ 1,బాహుబలి2, జవాన్, బాఘీ2 వంటి సినిమాల్లో యాక్షన్ సీక్వెన్స్‌లు డిజైన్ చేసిన వరల్డ్ ఫేమస్ ఫైట్ మాస్టర్ కేచా ఖాంఫక్డీ ఈ సినిమాలో కూడా స్టంట్స్ కంపోజ్ చేస్తున్నారు. డైలాగ్స్ ఉన్నీ ఆర్. ఎడిటర్ షమీర్ మహమ్మద్, ప్రొడక్షన్ కంట్రోలర్ దీపక్ పరమేశ్వరన్. త్వరలో సినిమా కాస్ట్ క్రూ మరిన్ని అప్‌డేట్స్ రివిల్ చేయనున్నారు.

## 'సుందరకాండ' ఫ్యామిలీతో కలసి ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్‌టైనర్

### డైరెక్టర్ వెంకటేష్ నిమ్మలపూడి



**హీరో నారా రోహిత్** మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘని, శ్రీదేవి విజయ్‌కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సుందరకాండ ఐడియా ఎలా జనరేట్ అయింది?** నాకు ఫ్యామిలీ కథలు ఇష్టం. కలిసుందాం రా నా ఫేవరెట్ సినిమా. అలాంటి ఒక క్యూట్ ఫ్యామిలీ స్టోరీ చేయాలని ఉండేది. రోహిత్‌తో నాకు ఎనిమిదేళ్ల జర్నీ వుంది. నా ఫస్ట్ సినిమాని క్యూట్ ఫ్యామిలీ లవ్ స్టోరీగా చేద్దాం అనుకున్నాను. అప్పుడు ఈ ఆలోచన వచ్చింది. రోహిత్‌కి చెప్పాను. కథ రాసి పంపించాను. ఆయన చదివి ఇంప్రెస్ అయ్యారు. అలా ప్రాజెక్టు మొదలైంది. **హీరో క్యారెక్టర్ రాయడానికి ఏదైనా ఇన్స్పిరేషన్ ఉందా?** అందరి ఇన్స్పిరేషన్ ఉంది. 30 దాటాక పెళ్లి కాకపోవడమే పెద్ద పంచాయతీ అనుకుంటే, ప్రత్యేకమైన క్వాలిటీలు వెతుక్కోనే పర్సన్ ఉంటే ఎలా ఉంటుంది, వాళ్ళ ఇంట్లో పరిస్థితి ఎలా ఉంటుందనేదనే ఆలోచన నుంచి వచ్చింది. **మీరు ఇండస్ట్రీలో ఎవరి దగ్గరైనా వర్క్ చేశారా?** పవన్ సాధినేని దగ్గర ఒక వెబ్ సిరీస్ చేశాను. సాగర్‌కే చంద్ర, పల్నాటి సూర్య ప్రతాప్. దగ్గర రైటింగ్‌లో చేశాను. వీర భోగ వసంతరాయులు సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్‌గాపని చేశాను. అలాగే నేల టికెట్ సినిమాకి అప్రెంటిస్‌గా చేశాను. **సుందరకాండ టైటిల్ గురించి చెప్పండి? దీనికి రామాయణంతో లింక్ ఉందా?** రామాయణంలో హనుమంతుడు సీతమ్మ వారి దగ్గరికి వెళ్లి రాముల వారిచ్చిన ఉంగరాన్ని చూపించే ఘట్టం సుందరకాండ. అదొక సెలబ్రేషన్. అయితే సెలబ్రేషన్‌కి ముందు ఎన్నో సవాళ్లు వున్నాయి. హనుమంతులవారు ఎన్నో ఎఫర్ట్స్ పెట్టారు. అలా మా హీరో కూడా ఒక విషయాన్ని ఎచీవ్ చేయాలనుకుంటారు. దానికి ఆయన పెట్టే ఎఫర్ట్స్ ఎమిటనేది కథ. అలా సుందరకాండ అనే టైటిల్ పెట్టడం జరిగింది. ఇది పాజిటివ్ టైటిల్. రామాయణం నాకు చాలా ఇష్టం. ఆ టైటిల్ కూడా అలా కలిసి రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **రోహిత్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**నేను రోహిత్‌తోనే ఎనిమిదేళ్లుగా ట్రావెల్ చేస్తున్నాను. ఈ స్క్రిప్ట్ బిగినింగ్ నుంచి చివరి వరకు ఆయన సపోర్ట్ వుంది. మేము ఒక ఫ్యామిలీలానే వుంటాం. **ఈ సినిమా కోసం శ్రీదేవి విజయ్‌కుమార్‌ని ఎంపిక చేయడానికి కారణం?** రెండు డిఫరెంట్ ఏజ్ గ్రూపున్న లవ్ స్టోరీ ఇది. రోహిత్ కంటే ఏజ్‌గా కనిపించాలి అదే సమయంలో బ్యూటిఫుల్‌గా ఉండాలి. అలాంటి అమ్మాయి కోసం వెతుకుతున్నప్పుడు శ్రీదేవి విజయ్‌కుమార్‌ని అనుకున్నాను. శ్రీదేవి రోహిత్‌కి తెలుసు. అయితే ఆమెని ఈ క్యారెక్టర్‌లో ఒప్పించే బాధ్యత మాత్రం రోహిత్ నా మీద పెట్టారు. నేను వెళ్లి కథ చెప్పాను. కథ నచ్చి వెంటనే ఓకే చేశారు. ఈ సినిమా కోసం ఆవిడ చాలా ఎఫర్ట్ పెట్టారు. స్కూల్ అమ్మాయిగా కనిపించడానికి డైట్ కూడా చేశారు. వృతి వాఘని క్యారెక్టర్‌కి కూడా చాలా మంచి పేరు వస్తుంది. ఆమె స్క్రీన్ ప్రజెన్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. ఈ సినిమాలో నరేష్ చాలా అద్భుతంగా నటించారు. అలాగే సునైనా, వాసుకిపాత్రలు కూడా చాలా బాగుంటాయి. అందరూ చాలా కాంట్రిబ్యూట్ చేశారు. ఒక న్యూ ఫిలిం మేకర్‌కి చాలా సపోర్ట్ చేశారు. ఈరోజుల్లో కామెడీ పండించడం చాలా కష్టం.. **మ్యూజిక్ గురించి?** లియోన్ జేమ్స్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. మ్యూజిక్ పట్ల నేను చాలా హ్యాపీగా ఉన్నాను.



ఓర్పు సహనం ,నేర్పు ప్రజ్ఞ పర్యాయ పదాలు. .ఏ పని చేయాలన్న ఓర్పు చాలా అవసరం.సహనంతో ఏదైనా సాధించ వచ్చు. ఈ రెండు ఉన్నవారే కాలక్రమంలో నేర్పరులు కాగలరు.

జీవితంలో నేర్పు సంపాదించడానికి ఓర్పు ఎంత అవసరమో, వ్యాపార వాణిజ్య రంగంలో విజేతలుగా ఎదగడానికి ఓర్పు అంతే అవసరం.వీటితో పాటుగా లౌకిక జ్ఞానం పెంచుకోవడం కొరకు సమయనుకూలగంగా వ్యవహరించే సమయస్ఫూర్తి కూడా అవసరం. పురుషులతో సమానంగా స్త్రీలు చదువు ,ఉద్యోగాలు సంపాదనలోనూ సమాన హోదాపొందుతున్నారు. అలాగే వ్యాపార రంగంలో కూడా ఈ నాడు స్త్రీలు పోటీపడి అనేక వ్యాపారాలను నిర్వహిస్తున్నారు శభాష్ అనిపించుకుటున్నారు. ఉద్యోగినులైన, వ్యాపార రంగంలో ఉన్న తమ తాహతకు విజ్ఞతకు తగిన విధంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించినా మహిళలు... కొంత కష్టాలలో పాలుపంచుకునే మనస్తత్వాన్ని అలవర్చుకుంటే ,మీ ఉద్యోగులు తమ వంతుగా నిస్వార్థంగా వ్యాపార నిర్వహణకు


# ఓర్పు..సహనం..నేర్పు..ప్రజ్ఞ

నేర్పు ఓర్పు కూడా అలవర్చుకోవాలి. వ్యాపారం నిర్వహించే వారికి ముఖ్యంగా కావలసినవి..పనిలో కొత్తదనం చూపుతూ ముందుకు సాగిపోవాలి. అంటే ఇతరులకంటే భిన్నంగా అందరికి అందుబాటులో ఉండేలా మీ వ్యాపారము ఉండాలి.అలాగే కస్టమర్ తో మాట్లాడేటప్పుడు మీ శారీరక భాష దానినే బాడీ లాంగ్వేజ్ అంటారు ,హావభావాలు ఎదుటివారికి మంచి అభిప్రాయాన్ని కలుగ చేయాలి.మీ కదలికల్లో హుందాతనం ఉండాలి.కస్టమర్ ఆగ్రహించిన చిరునవ్వుతో సమాధానం చెప్పగలగాలి.ఏ అవకాశాన్ని జార విడుచుకున్న ఎదుటి వారికి అది అవకాశంగా మారుతుంది. కనుక ఎప్పటికప్పుడు పనులు చేసుకుంటూ వెళ్ళాలి తప్ప వాయిదా వేసే మనస్తత్వం అస్సలు ఉంచకూడదు.ఓటమి ఎదురైన , నిరాశతో కుంగి పోకుండ కసితో పట్టుదలతో పనులు చేయాలి. అపజయాలను పాఠాలుగా నేర్చుకుని జాగ్రత్తగా భవిష్యత్తు నిర్దేశించుకోవాలి. గిరాకీ పెంచుకోవాలంటే మార్కెట్లో ప్రతి క్షణం సర్వే చేస్తూ ఉండాలి.అవసరమైతే శిక్షణ తీసుకోవడంలో వెనుకాడవద్దు. మీ దగ్గర పని చేస్తున్న సిబ్బందికి సౌకర్యాలు కలుగ చేసి, వారి తోడ్పడతారు, అది వారి బాధ్యతగా భావిస్తారు.వ్యాపారంలో పొగడ్తలు సహజం. ఎదుటివారు పొగిడారుకదా అని పొంగి పోకూడదు.మరింత జగ్రత్తగా ఉండాలి.ఇతరులు ప్రతికూల విమర్శలు చేస్తుంటారు. ఆ విమర్శలకు నిరుస్థాహపడకూడదు. మొక్కవోని ధైర్యంతో మీ పనులు చేసుకోవాలి ఎన్ని అవాంతరాలు వచ్చినా వ్యాపారం మీద పట్టు కోల్పోకూడదు. కొందరు గుర్తింపు కోసం తాపత్రయ పడుతుంటారు. ఆ తాపత్రయాన్ని పక్కన పెట్టేసి,మీ వంతు పనిని సమర్థతగా చేసుకుంటూ వెళితే, ఆదరణ గుర్తింపు వాటంతట అవే వస్తాయి. నాణ్యత, నమ్మకాలే పెట్టుబడిగా ఉంటూ, పోటీని తట్టుకోవచ్చు. మార్కెటింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అదే సమయంలో తప్పొప్పులను బేరీజు వేసుకుంటూ ప్రతి అంశాన్ని సానుకూల దృక్పథంతో చూడటం అలవర్చుకుంటేవ్యాపార రంగంలో విజేతగా నిలబడతారు.వీటి అన్నింటితో పాటుగా మంచి మాట, చాకచక్యంగా ఉండటం ఎంతో అవసరం.మరి ఈ అంశాలను పాటిస్తూ వ్యాపారరంగం లో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలని ఆకాంక్షి స్తూ....

- పాలపర్తి సంధ్యారాణి

# ఫోరెన్సిక్ నిపుణురాలిగా ఆర్మీలో సేవలు

**ఎక్కడైనా ఓ ప్రమాదం జరిగిందా...? హత్యో, ఆత్మహత్యో చోటుచేసుకుందా?... ఎన్నెన్నో ఊహాగానాలు, మరెన్నో అనుమానాలు... అక్కడ ఫోరెన్సిక్ నిపుణుల రంగంలోకి అసలు నిజాలు బయటకు వస్తాయి. అప్పుడు హత్య... ఆత్మహత్యగా, ప్రమాదం కాస్తా హత్యగానూ మారొచ్చు. ఇంతటి కీలకమైన రాణిస్తున్నారు డాక్టర్ మేజర్ కారుణ్య**



చిన్నప్పటి నుంచీ చేసే పనిలో వైవిధ్యం ఉండాలని కోరుకునేదాన్ని. అందుకు తగ్గట్లుగానే కెరియర్ని ఎంచుకోవచ్చు. మాది హైదరాబాద్. నాన్న జాన్ శామ్యూల్ ప్రిన్సిపల్గా పనిచేసేవారు. అమ్మ మీరా ఓ ప్రైవేట్ పాఠశాలను నిర్వహించేవారు. ఇద్దరికీ సేవాభావం ఎక్కువ. పేద విద్యార్థులందరికో ఉచితంగా చదువు చెప్పించారు. వాళ్ల స్ఫూర్తితోనే సైన్యంలోకి వెళ్లాలనుకున్నా. మహబూబ్నగర్ జిల్లా, జడ్చర్లలోని ఎంబీ మెడికల్ సెంటర్లో ఎంబీబీఎస్ పూర్తిచేశాక ఆర్మీలో వైద్యురాలుగా చేరారు.



**అనుభవాలన్నీ ప్రత్యేకమే..**

నాకు సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనేది. దాంతో ఆ ప్రవేశ పరీక్షలన్నీ రాసేదాన్ని. 2017 జూన్లో సైన్యంలో కెప్టెన్గా చేరా. మొదట పుణెలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఉద్యోగం తర్వాత అసోం, అరుణాల ప్రదేశ్ రాష్ట్రాల్లో చైనా సరిహద్దుల్లో విధులు నిర్వర్తించా. ఈ అనుభవాలన్నీ ప్రత్యేకమే. వైద్య సాయం అందించ డానికి ప్రయాణం మొదలు పెడితే... ఒక్కోసారి నాలుగైదు దూరంలో చేరుకోవడానికీ రెండు మూడు రోజులు పట్టొచ్చు. గడ్డకట్టే చలిలో ఎత్తైన కొండలు ఎక్కాలి. క్రిటికల్ కేసులయితే అంత మంచులోనూ వారిని ఆసుపత్రికి తరలించాలి. ఇలా చాలా విధులు సాధారణంగా ఉంటాయి. కాకపోతే అవన్నీ ప్రత్యేకమే. హిమాలయాలతోపాటు అనేక క్లిష్టమైన పర్వతాలు ఎక్కా నాలుగేళ్లపాటు సేవలందించాక మేజర్గా పదోన్నతి అందుకున్నారు. తర్వాత ఫోరెన్సిక్ మెడిసిన్లో పీజీ చేయాలనే ఆలోచనతో మళ్లీ పుస్తకాలతో కుస్తీ పట్టా. స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి... ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో నేర నిర్ధరణలో కీలకమైన ఫోరెన్సిక్ విభాగంలో చేరారు. ప్రస్తుతం జూడా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గానూ కొనసాగుతోంది. ఎన్నెన్నో అనుభవాలు.. సాధారణంగా ఎవరికైనా చావు అన్నా, మృతదేహం అంటే తెలియని భయం ఉంటుంది. నాకూ ఒకప్పుడు అలానే ఉండేది. అయితే, ఎంబీబీఎస్ కడావర్ (మృతదేహం)కి పరీక్షలు నిర్వహించ డంతో శవాలంటే భయం పోయింది. నిజానికి చాలా సందర్భాలలో మృతదేహాలను గుర్తించలేము వారి కుటుంబాలకు చివరి చూపు కూడా దక్కని పరిస్థితి. మరణించింది. ఎవరు? ఆడా? మగా... వయసెం? హత్యా, ప్రమాదమా... వంటి అనేక సందేహాలకు ఫోరెన్సిక్ పరీక్ష ద్వారా సమాధానం లభిస్తుంది. ఆ కుటుంబాలకు ఊరట దక్కుతుంది. ఆ మధ్య ఓ వ్యక్తిని ఖననం చేశాక.. అది హత్యే అన్న ఆరోపణలు వచ్చాయి. దాంతో తిరిగ ఆ ఆడీ వెలికితీశారు. అప్పుడు దాన్ని పరిశోధించి.. అది ఆత్మహత్య అనే ఆధారాలను అందించా. గొంతు కోయడం వల్ల రక్తస్రావమై మరనం ఎలా సంభవిస్తుంది? ఎంతవరకు గొంతు కొసుకుంటే మృతి చెందుతారు అనే కోణంలో చేసిన పరిశోధన పత్రాలను గతేడాది జాతీయ స్థాయిలో జరిగిన సదస్సులో ప్రదర్శించి, రెండో స్థానం సాధించా. తాజాగా వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో జరిగిన తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ అకాడమీ రాష్ట్రస్థాయి సదస్సులో మూడో బహుమతి అందుకున్నా.

# అది మర్చిపోవడం కాదు ..



'ఫ్రెండ్ బర్త్డే' ఈ నెలే కానీ.. తేదీ ఎప్పుడు? అని ఫేస్బుక్లో వెతికేయడం! చిన్న లెక్కకీ మెదడు తికమకపడిపోయి కాల్క్యులేటర్పై ఆధారపడటం. బాగా ఇష్టమైన సినిమా.. ఆస్వాదించే వంటకం.. మెచ్చిన పాట, నటుడు.. పేర్లు గుర్తుకు తెచ్చుకోవడానికి నానా తిప్పలు పడటం! చివరకు గూగుల్లో వెతికి.. అబ్బా.. ఎంత ఆలోచించినా తట్టలేదు అనుకోవడం. ఎప్పుడోకప్పుడు అందరికీ ఎదురయ్యేవే! కానీ తరచుగా జరుగుతోంటేనే డిజిటల్ డిమెన్షియా అయ్యుండొచ్చు అంటున్నారు నిపుణులు. పిల్లలు స్కూలుకి వెళ్లారు. కాస్త సేదతీరుదామనో.. ఆఫీసు పని కోసమనో అస్తమానం 'తెర'కే అతుక్కుపోతోంటే దీని బారిన పడటం ఖాయం. కొన్నిసార్లు ఆలోచించడానికి బద్ధకించి ప్రతిదానికీ ఫోన్ తీయడం వల్ల కూడా మెదడు వేగంగా స్పందించడం, చకచకా జ్ఞాపకాలను వెతికేయడం వంటివి ఆపేస్తుంది. ఫలితమే ఈ మర్చిపోవడమనే సమస్య. చిన్నదే అని పక్కన పెట్టేస్తే.. దీర్ఘకాలంలో మానసిక సమస్యలకు గురికావాల్సి వస్తుంది. కాబట్టి, స్క్రీన్ వాడకాన్ని తగ్గించుకోండి. ఆఫీసులో అయినా సరే.. అస్తమానం కుర్చీకే పరిమితంకాక గంటకోసారి అయినా లేచి అలా నాలుగు అడుగులు వేయండి. వ్యాయామం సంగతేంటి? ఇంట్లో పని ఎక్సర్సైజ్కి ప్రత్యామ్నాయం కాదు. వారానికి 5 గంటలు వ్యాయామానికి కేటాయించాలినసందే. ఇది శరీరానికే కాదు మెదడునీ దృఢంగా, ఉత్సాహంగా మారుస్తుంది. ధ్యానానికీ అందులో చోటివ్వాలి. ఇక నిద్రకి ఉండే మ్యాజిక్కే వేరు. మెదడుకీ, శరీరానికీ విశ్రాంతినివ్వడమే కాదు జ్ఞాపకాలను జాగ్రత్తగా పొందుపరుస్తుంది. కాబట్టి, దానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అమ్మాయిలు.. మీకేం మల్టీ టాస్కింగ్ సులువుగా చేసేయ్యగలరు. అంటే పొగడ్తలా తీసుకుని పనులన్నీ నెత్తిన వేసుకునేరు! ఒక సమయంలో ఒక పనినే చేయండి. మెదడుకు కాస్త భారం తగ్గుతుంది. ఏకాగ్రతా కుదురుతుంది. చివరగా ఫోన్ అయినా.. కంప్యూటర్ తెర అయినా బ్లూ లైట్ ఫిల్టర్ తప్పక వేయండి. నీలికాంతి ప్రభావం మెదడుపై పడకుండా ఉంటుంది.

ఈ రోజుల్లో మానసిక సమస్యలు లేని వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఒత్తిడి, యాంగ్జైటీ, కుంగుబాటు.. ఇలా ప్రతి ఒక్కరూ ఏదో ఒక మానసిక సమస్యతో బాధపడుతున్నారు. కారణమేదైనా.. వీరిలో తను బాధను బయటికి చెప్పే వారి కంటే మౌనంగా భరిస్తూ లోలోపల కుమిలిపోతున్న వారే ఎక్కువమంది! అయితే ఇలాంటి మానసిక వేదన నుంచి ఎంత త్వరగా బయటపడితే అంత మేలంటున్నారు నిపుణులు. ఈ సైకో థెరపీ ఔషధంలా పనిచేస్తుందని చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి.. తమ బాధను బయట పెడితే చుట్టూ ఉన్న వాళ్ళు ఏమనుకుంటారోనన్న భయం కొందరిని కుంగదీస్తుంటే. ఎవరికి చెప్పు కోవాలో తెలియకపోవడం, ఆయా మానసిక సమస్యల పరిష్కారాల గురించి అవగాహన లేకపోవడం.. స్థిర మరికొందరిని ప్రశాంతతకు దూరం చేస్తున్నారు. ఇలాంటి సమస్యలన్నింటికి ఖిసైకో థెరపీఖి పరిష్కారం చూపుతుందంటున్నారు నిపుణులు. ఎవరికి మేలు? సైకో థెరపీ అనేది మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు చేసే చికిత్స,

# 'సైకోథెరపీ' ప్రయోజనాలెన్నో !

దీన్ని టాక్ థెరపీగానూ పిలుస్తారు. ఇందులో భాగంగా సంబంధిత నిపుణులను సంప్రదించి.. మానసికంగా మిమ్మల్ని ఇబ్బంది పెడుతోన్న ఆలోచనల గురించి వారితో పంచుకోవడం, ఈ కోరిక వాళ్లిచ్చే సలహాలు పాటించడం.. అందుబాటులో ఉండాలి. అయితే ఇది కౌన్సెలింగ్ మాదిరిగానే అనిపించవచ్చు. కానీ ఈ రెండింటికీ మధ్య స్వల్ప వ్యత్యాసం ఉన్నట్లు నిపుణులు. ఒక నిర్దిష్ట సమస్యను పరిష్కరించేందుకు కౌన్సెలింగ్ ఇస్తారని, అది కూడా స్వల్ప కాలంలో పూర్తయ్యే ప్రక్రియ అని చెబుతున్నారు. అదే సైకో చికిత్సలో భాగంగా వివిధ సమస్యలపై దృష్టి సారిస్తారని.. అందుకే కొన్ని సెషన్ల వారిగా ఈ చికిత్సను అందిస్తారని అంటున్నారు. ఇక మీరు సతమతమవుతోన్న మానసిక సమస్యను.. వ్యక్తిగతంగా/బృందంగా /దంపతులకు /కుటుంబ సభ్యులకు.. ఈ నాలుగు రకాల్లో ఏదో ఒక విధంగా వైద్యులు థెరపీ చేస్తారని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ చికిత్స వల్ల ఆయా మానసిక సమస్యల నుంచి విముక్తి పొందడంతో పాటు ఇతర ప్రయోజనాలూ చేకూరుతాయని చెబుతున్నారు. ఈ థెరపీ వల్ల మన ఆలోచనలు, భావాలు, ప్రవర్తనను మరింతగా అర్థం చేసుకోగలుగుతాము.. ఫలితంగా మన గురించి మనం ఎక్కువగా తెలుసుకునే వీలు కలుగుతుందని, మనలోని భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. జీవితమన్నాక ఏదో ఒక సమస్య మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. సైకో థెరపీతో ఇలాంటి సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొనే నేర్పు అలవడుతుందంటున్నారు నిపుణులు. . ఈ టాక్ థెరపీలో భాగంగా మన సమస్యలేంటో వైద్యులతో, ఇతరులతో పంచుకుంటాం. దీనివల్ల కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని.. భవిష్యత్తులో ఏ సమస్య ఎదురైనా ఇతరులతో పంచుకొని.. స్వయంగా పరిష్కార మార్గం వెతుక్కోగలుగుతున్నారని నిపుణులు చెబుతున్నారు.

4. అనుబంధాల్లోని సమస్యలను పరిష్కరించడంలోనూ ఈ సైకో థెరపీ సమర్థంగా పనిచేస్తుంది.








# ఇవన్నీ బిస్కెట్లే !

జంతికలూ, బూందీ అందరికీ నచ్చకపోవచ్చు. కొబ్బరిబూరెలూ, అరిసెలూ తినకూడని వాళ్లుండొచ్చు. కానీ బిస్కెట్లు అలా కాదు. ఎవరికైనా నచ్చేస్తాయి. ఏ పిండివంటలు ఉన్నా లేకున్నా మనందరి ఇళ్లల్లో బిస్కెట్ ప్యాకెట్లు తప్పనిసరిగా ఉంటాయి. భోజనం ఆలస్యమయ్యేట్లుంటే అవే మనకు తక్షణ ఆహారం. చాయ్ లో ముంచుకుని తింటాం. ఉత్తివే కాలక్షేపానికీ ఆరగిస్తాం. ఒక్కోసారి ఇవే మన స్నాక్స్ వాటిల్లో అసంఖ్యాక రుచులూ ఆకృతులూ ఉన్నాయి. బిస్కెట్లు ఇష్టంగా తింటూనే వాటితో కుర్చీలూ బల్లలూ చేసి ఆనంద చిచ్చరపిడుగులు చేస్తున్నారు. ఎంత కళాహృదయం కదూ! మీ చిన్నారులను ఒకసారి ప్రయత్నించి చూడమనండి!

















# శిరోజాలకు వంట సోడా

ఆయా సీజన్లకు తగ్గట్లు శరీరమెలా స్పందిస్తుందో, జుట్టు ఆరోగ్యం కూడా మారుతూ ఉంటుంది. చాలమందికి చుండ్రు సమస్య వేధిస్తుంది. దీన్ని దూరంగా ఉంచాలంటే కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.



★ ఈ కాలంలో మాడుపై చర్మం పొడారి, చుండ్రు ఎక్కువగా పెరగడానికి కారణమవుతుంది. దీనివల్ల దురద, ఇన్ఫెక్షన్లూ వస్తాయి. నిర్లక్ష్యం చేస్తే శిరోజాలు రాలే ప్రమాదాన్ని ఆపలేం. అందుకే, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. అలాగని గాఢత ఎక్కువగా ఉన్న షాంపూల వినియోగం సమస్యను రెట్టింపు చేస్తుంది.

★ వంటసోడాలో తగినన్ని నీళ్ల కలిపి మాడుకి రాసి అయిదు నిమిషాలుంచాలి. ఆ తర్వాత మృదువుగా చేతులతో రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తే మృతకణాలు దూరమవుతాయి. చుండ్రు సమస్య వదిలిపోవడంతో దురద, శిరోజాలు రాలడం వంటివాటికీ చెక్ పెట్టొచ్చు.

★ తలస్నానానికి ముందు తాజా కలబంద గుజ్జును మాడు నుంచి చివర్ల వరకే రాసి అరగంట ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లైనా చేస్తే.. చుండ్రు దూరమవుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడాన్ని అరికడుతుంది. కలబంద గుజ్జులోని యాంటీ ఫంగల్ గుణాలు పొడారడం, దురద వంటివన్నీ దూరం చేస్తాయి.

★ తలస్నానానికి పది నిమిషాల ముందు నిమ్మరసాన్ని రాసి తర్వాత శుభ్రపరిస్తే చాలు. ఇందులోని ఎసిడిటీ మాడుపై పిహెచ్ స్థాయిలను సమన్వయం చేస్తుంది. చుండ్రు పోవడానికి దోహదపడుతుంది.

★. పెరుగును తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చుండ్రును తరిమికొడుతుంది. జుట్టుకు మాయిశ్చరైజర్లా పనిచేసి మృదుత్వాన్నిస్తుంది.

# ఆది దైవం



మానవ లోకంలో, మనుషులకుసాధారణంగా ఎదురయ్యే ఆటంకాలను అడ్డుకుంటూ, నిర్విఘ్నంగా జీవితం సాగాలంటే, గణాధిపతి అయిన గణపతే శరణ్యం ఏ పుణ్యకార్యాలు జరిగినా పూజలు ఉన్నా మొదటగా, అర్చించబడే దేవుడు వినాయకుడు. ఏటేటా వినాయక చతుర్థి జరగని చోటు ఉండదు. ఉత్సవాలతో, ఊరేగింపులతో, తొమ్మిదిరోజులు గణపతి నవరాత్రులను నిర్వహణలతో, ఆటపాటలతో మారుమ్రోగుతూ, కళాకారుల సందళ్ళతో వినాయక చవితి పందిళ్ళు కలకలాడుతూ, భక్తులందరికీ కనువిందు చేస్తాయి. వ్రతాలు, వివాహాలు మొదలుగా ప్రతి ఇంటిపండుగల్లో, ప్రాతి నిధ్యం వహిస్తూ వారి వారికోరికలను తీర్చే ఆది దైవం వినాయకుడు ఆయనే లంబోదరుడు. తల్లియైన పార్వతి చేసిన పసుపు ముద్దతో రూపుదిద్దుకున్న బాలుడు, తండ్రిని అడ్డుకున్న ఆగ్రహానికి గురై తదుపరి ఏనుగు తలతో గుజ్జు రూపంతో, ఎలుక వాహనంగా, అవతరించి అందరినీ ఆదుకునే గజముఖుడిగా, నవగ్రహాధిపతిగా నిలిచి, నీరాజనాలు అందుకునే, ప్రథముడే గణేశుడు. పార్వతీ పరమేశ్వరులు కుమారులైన కుమారస్వామిని, వినాయకుడిని, త్రిలోక ప్రదక్షిణచేసే పరీక్షలో, తెలివిగా సోదరుడితో ఎదురైన పోటీలో, తల్లిదండ్రుల చుట్టూ మూడుసార్లు తిరిగి గెలిచి సకల గణాధిపతిగా, ఆధిక్యం పొందిన విజయుడు వినాయకుడు. ప్రపంచంలో మాతాపితరులను సేవిస్తే దొరికే ఫలితాలు, ఎలా ఉంటాయో, వినాయకుడి ఈ చరిత్ర వింటే అర్థం అవుతుంది. తనను చూసి వికటంగా హేళనగా నవ్విన చంద్రుడికి, కోపంతో శపించిన తల్లి కారణంగా చవితినాడు చంద్రుడిని చూసిన వారు నీలాపనిందలకు గురికాగలరని, గణపతి పూజచేసి ఆయనను చూస్తే ఆ ఆపద ఉండదని వినాయక వ్రతకథలో విశదంగా వివరంగా అందరికీ తెలుస్తుంది. పాలలో చంద్రుడిని చూసిన దోషానికి శ్రీకృష్ణుడు, శమంతకమణిని అపహరించిన వాడిగా, నీలాపనిందపాలనడం, తదుపరి మణిని తెచ్చినిందను బాపుకున్న వైనంవిని, కృష్ణుడికి సాధ్యమయిన విషయం సామాన్యులకు ఎలా అని వేడుకొనగా పార్వతీదేవి వినాయక చవితపూజానంతరం , ఆయన కథ చదివి అక్షింతలు వేసుకుని చంద్రుడిని చూస్తే నీలాపనిందలు తొలగిపోతాయని అభయంతో అనుగ్రహిస్తుంది.

ఆధ్యాత్మికం

# తప్పు చేస్తే సారీ చెప్పండి !



అది మర్చిపోవడం కాదు .. 'ఫ్రెండ్ బర్త్డే' ఈ నెలే కానీ.. తేదీ ఎప్పుడు? అని ఫేస్బుక్లో వెతికేయడం! చిన్న లెక్కకీ మెదడు తికమకపడిపోయి కాల్క్యులేటర్పై ఆధారపడటం. బాగా ఇష్టమైన సినిమా.. ఆస్వాదించే వంటకం.. మెచ్చిన పాట, నటుడు.. పేర్లు గుర్తుకు తెచ్చుకోవడానికి నానా తిప్పలు పడటం! చివరకు గూగుల్లో వెతికి.. అబ్బా.. ఎంత ఆలోచించినా తట్టలేదు అనుకోవడం. ఎప్పుడోకప్పుడు అందరికీ ఎదురయ్యేవే! కానీ తరచుగా జరుగుతోంటేనే డిజిటల్ డిమెన్షియా అయ్యుండొచ్చు అంటున్నారు నిపుణులు. పిల్లలు స్కూలుకి వెళ్లారు. కాస్త సేదతీరుదామనో.. ఆఫీసు పని కోసమనో అస్తమానం 'తెర'కే అతుక్కుపోతోంటే దీని బారిన పడటం ఖాయం. కొన్నిసార్లు ఆలోచించడానికి బద్ధకించి ప్రతిదానికీ ఫోన్ తీయడం వల్ల కూడా మెదడు వేగంగా స్పందించడం, చకచకా జ్ఞాపకాలను వెతికేయడం వంటివి ఆపేస్తుంది. ఫలితమే ఈ మర్చిపోవడమనే సమస్య. చిన్నదే అని పక్కన పెట్టేస్తే.. దీర్ఘకాలంలో మానసిక సమస్యలకు గురికావాల్సి వస్తుంది. కాబట్టి, స్క్రీన్ వాడకాన్ని తగ్గించుకోండి. ఆఫీసులో అయినా సరే.. అస్తమానం కుర్చీకే పరిమితంకాక గంటకోసారి అయినా లేచి అలా నాలుగు అడుగులు వేయండి. వ్యాయామం సంగతేంటి? ఇంట్లో పని ఎక్సర్సైజ్కి ప్రత్యామ్నాయం కాదు. వారానికి 5 గంటలు వ్యాయామానికి కేటాయించాలినసందే. ఇది శరీరానికే కాదు మెదడునీ దృఢంగా, ఉత్సాహంగా మారుస్తుంది. ధ్యానానికీ అందులో చోటివ్వాలి. ఇక నిద్రకి ఉండే మ్యాజిక్కే వేరు. మెదడుకీ, శరీరానికీ విశ్రాంతినివ్వడమే కాదు జ్ఞాపకాలను జాగ్రత్తగా పొందుపరుస్తుంది. కాబట్టి, దానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అమ్మాయిలు.. మీకేం మల్టీ టాస్కింగ్ సులువుగా చేసేయ్యగలరు. అంటే పొగడ్తలా తీసుకుని పనులన్నీ నెత్తిన వేసుకునేరు! ఒక సమయంలో ఒక పనినే చేయండి. మెదడుకు కాస్త భారం తగ్గుతుంది. ఏకాగ్రతా కుదురుతుంది. చివరగా ఫోన్ అయినా.. కంప్యూటర్ తెర అయినా బ్లూ లైట్ ఫిల్టర్ తప్పక వేయండి. నీలికాంతి ప్రభావం మెదడుపై పడకుండా ఉంటుంది.



# హాకీ జాతీయ ఛాంపియన్‌గా హర్యానా


**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో హర్యానా 3-2 తేడాతో ఒడిశాను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ నాలుగు క్వార్టర్లలో 3-3తో డ్రా అయిన తర్వాత పంజాబ్ షూటౌట్‌లో 4-3తో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన 3వ/4వ స్థానం మ్యాచ్‌ను గెలుచుకుని కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. రెండవ క్వార్టర్‌లో ఒడిశా దీపక్ ప్రధాన్ (17వ నిముషం) మరియు ప్రతాప్ టోప్పో (19వ నిముషం) వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్‌గా మార్చడం ద్వారా అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించింది. మూడవ క్వార్టర్‌లో స్కోర్లు అలాగే ఉన్నా, మ్యాచ్ చివరి క్వార్టర్‌లో హర్యానా ఆటను మలుపు తిప్పింది. చిరాగ్ (50వ నిముషం) పెనాల్టీ కార్నర్ ద్వారా తన జట్టుకు మొదటి గోల్ చేశాడు. మరుసటి నిమిషంలోనే, నితిన్ (51వ, 60వ నిముషం) ఫీల్డ్ గోల్ చేసి ఆటను సమం చేశాడు. చివరి నిమిషంలో నితిన్ ఇద్దరు డిఫెండర్లను దాటుకుని షాట్ కొట్టి హర్యానా తరపున గోల్ చేసి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు. 3వ/4వ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో, ఉత్తరప్రదేశ్ తొలి క్వార్టర్ ప్రారంభంలోనే గోల్ చేయడంతో సత్యం పాండే (8వ నిముషం) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి గోల్‌ను ప్రారంభించాడు. రెండో క్వార్టర్‌లో లవ్‌నూర్ సింగ్ (21వ నిముషం), జప్నీత్ సింగ్ (28వ, 59వ నిముషం) రెండు గోల్స్‌తో పంజాబ్ దూసుకెళ్లింది. మూడవ క్వార్టర్‌లో ఉజ్వల్ పాల్ (48వ నిముషం), ఫహద్ ఖాన్ (57వ నిముషం) గోల్స్ చేసి మళ్లీ ఆధిక్యంలోకి వెళ్లడంతో ఉత్తరప్రదేశ్ జట్టు మలుపు తిరిగింది. ఆట ముగియడానికి కొన్ని సెకన్లు మిగిలి ఉండగానే. పంజాబ్ ఆటగాడు జప్నీత్ సింగ్ పెనాల్టీ స్ట్రోక్ కొట్టి షూటౌట్‌కు నడిపించాడు. షూటౌట్‌లో చరణ్‌జీత్‌సింగ్, లవ్‌నూర్‌సింగ్, ఓం రజనేష్ సైనీ మరియు సన్నీ పంజాబ్ తరపున గోల్స్ సాధించారు.



# వరల్డ్ ఛాంపియన్‌గా చికిత

**న్యూఢిల్లీ:** ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్ 2025లో అద్భుతమైన ప్రదర్శనతో చికిత్సా తనిపర్తి భారతదేశపు మొట్టమొదటి మహిళా వ్యక్తిగత కాంపౌండ్ జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. కెనడాలోని విన్నిపెగ్‌లో ఆదివారం జరిగిన ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లో 20 ఏళ్ల ఆమె ఫైనల్‌లో కొరియాకు చెందిన యెరిన్ పార్క్‌ను ఓడించి (142-136) అండర్ 21 మహిళల వ్యక్తిగత బంగారు పతకాన్ని గెలుచుకుంది. ప్రస్తుత ఛాంపియన్‌షిప్‌లలో అన్ని వ్యక్తిగత ఈవెంట్లలో భారతదేశం తరపున మొదటి బంగారు పతకం సాధించింది. అంతకుముందు, ఆమె తన తోటి దేశస్థురాలు, టాప్ సీడ్ పర్నీత్ కౌర్‌ను ఓడించి సెమీస్‌కు చేరుకుంది, ఆపై స్పెయిన్‌కు చెందిన పౌలా డియాజ్‌పై 142-133 తేడాతో ఆధిపత్య విజయంతో ఆమె ఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకుంది. అండర్ 18 మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో ప్రీతికా ప్రదీప్ రజతం గెలుచుకోవడంతో భారతదేశం కాంపౌండ్ డబుల్‌ను తృటిలో కోల్పోయింది, ఫైనల్‌లో యుఎస్‌ఎకి చెందిన సవన్నా ఓడొన్నోహ్యూ చేతిలో 140-143 తేడాతో ఓడిపోయింది. ఇక కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత ఈవెంట్లలో భారత్‌కు పతకాలు రాలేదు. ఆర్చర్లలో ఎవరూ అండర్ 21 సెమీఫైనల్స్‌కు చేరుకోలేదు. యోగేష్ జోషి అండర్ 18 విభాగంలో నాల్గవ స్థానంలో నిలిచాడు. ప్రీతికాతో కలిసి యోగేష్, మిక్స్‌డ్ టీమ్ కాంపౌండ్ అండర్ 18 రజత పతకాన్ని గెలుచుకున్నాడు, అత్యధిక స్కోరింగ్ ఫైనల్‌లో 149-150తో అమెరికన్ జంటపై కేవలం 1 పాయింట్ తేడాతో ఓడిపోయాడు. దీంతో భారత్ అండర్ 18, అండర్ 21 విభాగాలలో ఐదు పతకాలతో కాంపౌండ్ పోటీని ముగించింది. వీటిలో 3 స్వర్ణాలు మరియు 2 కాంస్య పతకాలు ఉన్నాయి.

# షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఐశ్వర్యకు బంగారు పతకం



**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ రైఫిల్ 50 మీటర్ల 3 పి విభాగంలో ఐశ్వర్య తోమర్ బంగారు పతకం సాధించింది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో ఆదివారం జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో స్వర్ణ పతకాన్ని గెలు పొందాడు. ఫైనల్లో ఐశ్వర్య మొత్తం 462.5 పాయింట్లు సాధించి, క్వాలిఫికేషన్ రౌండ్‌లో అగ్రగామిగా ఉన్న చైనాకు చెందిన వెన్యు జావోను 0.5 స్వల్ప తేడాతో ఓడించి తన రెండవ ఆసియా వ్యక్తిగత బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. అంతకుముందు ఐశ్వర్య చైన్ సింగ్, అఖిల్ షెయోరాన్‌లతో కలిసి, పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3పి టీమ్ స్వర్ణాన్ని కోల్పోయి రజత పతకంతో సంతృప్తి చెందింది. ఇందులో ముగ్గురు షూటర్లు వ్యక్తిగత ఫైనల్‌కు చేరారు. చైన్ సింగ్, అఖిల్ కూడా ఫైనల్స్‌లో మంచి ఆరంభాన్ని పొందినా ట్రాక్ కోల్పోయి వరుసగా 4, 5 వ స్థానాలను పూర్తి చేయలేకపోయాడు. దీంతో భారత్ సీనియర్ విభాగంలో ఇప్పట వరకూ 13 పతకాలను కైవసం చేసుకోగా, వీటిలో 5 బంగారు, 2 రజత, 6 కాంస్య పతకాలు సాధించింది.



# లక్కీ ప్లేయర్స్

## ఆసియా కప్ బరిలో తొలిసారి

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ టోర్నమెంట్‌కు మరో పదిహేను రోజుల్లో ప్రారంభమవుతోంది. ఈ ఆసియా కప్ కోసం 15 మంది సభ్యుల భారత జట్టును ఇటీవల ప్రకటించారు. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే తొలిసారి ఆసియా కప్ ఆడుతున్న లక్కీ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తంగా ఐదుగురు భారత ఆటగాళ్లు తొలిసారి ఆసియా కప్ బరిలోకి దిగుతున్నారు. వీరిలో ఓపెనర్ అభిషేక్ శర్మ 2024లో అంతర్జాతీయ అరంగేట్రం చేయగా, చివరి ఆసియా కప్ 2023లో జరిగింది. అభిషేక్ టీ20 క్రికెట్‌లో 194 స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. ఇప్పటివరకు తన 17 మ్యాచ్‌ల టీ20 కెరీర్‌లో రెండు సెంచరీలు చేశాడు. అలాగే వరుణ్ చక్రవర్తి 2021 టీ20 ప్రపంచ కప్ ఆడాడు.
కానీ, ఆ తర్వాత జట్టు నుంచి తొలగించబడ్డాడు. 2024లో తిరిగి వచ్చిన తర్వాత, అతను 12 మ్యాచ్‌ల్లో 31 వికెట్లు పడగొట్టాడు. ఆసియా కప్‌లో టీమిండియాకు ప్రధాన, అత్యంత ప్రాణాంతకమైన స్పిన్ బౌలర్‌గా నిరూపించుకోగలడు. ఇక సంజు శాంసన్ 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ, తరచుగా జట్టులోకి రావడం, జట్టులో చోటు కోల్పోవడం వల్ల ఆసియా కప్‌లో ఆడే అవకాశం రాలేదు. అతను ఇంగ్లాండ్‌పై బాగా రాణించలేకపోయాడు. కానీ, అంతకు ముందు 5 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు సాధించడం ద్వారా సెలెక్టర్ల నమ్మకాన్ని సంపాదించాడు. భారత జట్టులో ఫినిషర్ పాత్ర పోషిస్తున్న రింకు సింగ్, ఆసియా కప్ జట్టులో చోటు దక్కించుకుంటారనే ఆశ పెద్దగా లేదు. అయినప్పటికీ, అతను జట్టులోకి ఎంపికయ్యాడు. ఎంపికైన కొద్ది రోజులకే, అతను యుపి టీ20 లీగ్‌లో 48 బంతుల్లో 108 పరుగులు చేసి, ఆసియా కప్‌నకు ముందు తన సన్నాహాలు సజావుగా ఉన్నాయని పేర్కొన్నాడు.
చివరిగా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ తరపున అనేక తుఫాను ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా ఆసియా కప్ జట్టులోకి చేరుకున్నాడు. అయితే, అతను వికెట్ కీపర్‌గా ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకుంటాడో లేదో స్పష్టంగా లేదు. ముఖ్యంగా శుభ్‌మాన్ గిల్ జట్టులోకి వచ్చిన తర్వాత, ప్లేయింగ్ ఎలెవెన్ కాంబినేషన్‌లో మార్పు ఖచ్చితంగా ఉంటుందని భావిస్తున్నారు.

# మహిళల ఛాంపియన్‌షిప్‌లో భారత్ విజయం

## ఆతిథ్య భూటాన్ 8-0 తేడాతో ఓటమి




**న్యూఢిల్లీ:** మహిళల ఛాంపియన్‌షిప్-2025లో ఆతిథ్య భూటాన్‌ను భారత్ మహిళల ఫుట్‌బాల్ జట్టు ఓడించింది. ఆదివారం థింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో జరిగిన శాఫ్ అండర్ 17 మహిళల ఛాంపియన్‌షిప్‌లో భారత్‌ఆతిథ్య భూటాన్‌ను 8-0 తేడాతో చిత్తు చేసింది. ఈ టోర్నమెంట్‌లో యంగ్ టైగ్రెస్స్‌కు ఇది వరుసగా మూడోవిజయం. అనుష్క (53,61,73) అద్భుతమైన ప్రదర్శనతో పాటు,అభిస్తా బాస్నెట్ (23,89) రెండుగోల్స్ చేయగా, పెర్ల్ ఫెర్నాండెజ్ (71), దివ్యానిలిండా (77),వలైన ఫెర్నాండెజ్ (90+2) లక్ష్యాన్ని చేరుకున్నారు. హాఫ్ టైం ముగిసే సమయానికి భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. 23వ నిమిషంలో భూటాన్ ప్రతిఘటన దెబ్బతింది. 40వ నిమిషంలో భూటాన్ ఒక ఆశాజనకమైన క్షణాన్ని సృష్టించింది. షెరింగ్ లామో బంతిని కొట్టగా భారత కీపర్ మున్నీ దానిని అందుకున్నాడు. విరామం తర్వాత 53వ నిమిషంలో భారత్ తన ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. అనుష్క కుమారి 20 గజాల దూరం నుండి ఫ్రీకిక్ కోసం ముందుకు వచ్చి టాప్ కార్నర్‌లోకి విసిరింది, 61వ నిమిషంలో, అనుష్క తన రెండవ గోల్ చేసింది. దివ్యాని ప్రమాదకరమైన క్రాస్ వాంగ్మోను దూరపు పోస్ట్ వద్ద దాటవేయడంతో, మైదానంలో కేవలం మూడు నిమిషాల పాటు ఉన్న ప్రత్యామ్నాయ ఆటగాడు పెర్ల్ ఫెర్నాండెజ్ 71వ నిమిషంలో నాల్గవ గోల్ చేశాడు. అనుష్క తన హ్యాట్రిక్‌తో స్ట్రైక్‌ను విడుదల చేసింది. 25 నిమిషాల్లో ఇది ఆమెకు మూడవ గోల్. చివరిగా వలైన ఫెర్నాండెజ్ 20 గజాల దూరం నుండి గోల్ చేయడంతో భారత్ 8 గోల్స్ చేరి విజయం సాధించింది.

# 'ఏఐ' నైపుణ్యంపై 'మిడిలేజ్' పోటీ!

## 56 శాతం ఉండగా 41శాతమే యువత




**హైదరాబాద్,ఆగస్టు24, ప్రభాతవార్త:** ప్రొఫెషనల్స్ రంగంలో ఉన్న మిడిల్‌ఏజ్ వారే ఏఐ స్కిల్స్‌కు పోటీపడుతున్నారు. నాయకత్వం వహించేందుకు ఆసక్తి చూపుతున్నారని గ్లోబల్ జాబ్‌సైట్ ఇండీడ్ రూపొందించిన 'వర్క్ ఆ హెడ్ రిపోర్టు'లో పేర్కొంది. తమ రంగాల్లో అందరి కంటే ముందు ఉండేందుకు అదనపు శిక్షణ కోరుకుంటున్నారు. పోటీగా ఉన్న యువత కంటే మిడిల్‌ఏజ్ ఉద్యోగులు ఉత్సాహం చూపుతున్నారని వివరించింది. అయితే మిడిల్‌ఏజ్‌లో 56శాతం ఉండగా..యువతలో 41శాతమే అదనపు శిక్షణ కావాలని భావిస్తున్నారు. 35 నుంచి 54 వయస్సు ఉన్న వృత్తి నిపుణుల్లో అధిక విశ్వాసం ఉందని, దాదాపు సగం మంది 49శాతం ఏఐ ఇంటిగ్రేటెడ్ వర్క్ ప్లేస్‌లలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని నివేదికలో వెల్లడించింది. ఇక 18-24 వయస్సు యువత అధిగమిస్తున్నారని అభిప్రాయపడింది. ఇక టెక్నాలజీ, రిటైల్, తయారీ, ప్రయాణ, న్యాయ, ఆరోగ్య, సంరక్షణ, మానవవనరులు వంటి 12రంగాల్లోని 3001 మంది బ్లూకాలర్, వైట్‌కాలర్ ఉద్యోగులను సర్వే చేసి నివేదిక సిద్ధం చేసింది. అదేవిధంగా భవిష్యత్తులో ఏఐని వినియోగించాలనుకుంటున్నామని 34శాతం మంది తెలిపారు. 70శాతం మంది బ్లూకాలర్ ఉద్యోగులు తమ పనుల కోసం సాంకేతికతను ఉపయోగిస్తున్నారని, ప్రతి మందిలో ఇద్దరు ఇప్పటికే జెన్‌రేటివ్ ఏఐను వారి పనుల్లో భాగమయిందని వెల్లడించింది.

airtel


# ఎయిర్‌టెల్.. నో సిగ్నల్

## సోషల్‌మీడియాలో నెటిజన్ల ఆగ్రహం

**హైదరాబాద్,ఆగస్టు24, ప్రభాతవార్త:** భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి సిగ్నళ్ల సమస్య ఎదురైంది. దీంతో యూజర్లు సోషల్‌మీడియాలో సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 8న ఢిల్లీలో ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. మళ్లీ ఆదివారం బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది.
దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం మధ్యాహ్నం సమయంలో ఫిర్యాదులు వెలువెత్తగా 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. గంటన్నరల్లో సేవలు పురుద్ధరణయ్యాయని ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ ఎక్స్‌వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. తాత్కాలిక కనెక్టివిటీ సమస్యగా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది. యూజర్లు తమ మొబైల్స్‌ను రీస్టార్ట్ చేయాలని సూచించింది. ఎయిర్‌టెల్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండ్డి.. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. సుమారు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి అని పేర్కొంది.
నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ వినియోగదారులకు ముందుగా సమాచారం ఇవ్వకూడదా? అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొకరు గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు.
ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదని రీట్వీట్ చేశాడు.

# తొలి రుణగ్రహీతలకు

## వర్తించని 'సిబిల్ స్కోర్'




**హైదరాబాద్,ఆగస్టు24, ప్రభాతవార్త:** సిబిల్ స్కోరు లేదనే కారణంతో బ్యాంకులు లోన్ రెక్వెస్ట్ రిజెక్ట్ చేయకూడదని ఆర్థిక శాఖ పేర్కొంది. తొలిసారి లోన్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి సిబిల్ అవసరం లేదని చెప్పింది. అయితే గతంలో లోన్లు తీసుకున్నవారికి సిబిల్ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. పార్లమెంటులో ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన చేసింది. బ్యాంకులకు తమ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే అధికారం ఉంటుంది. అయితే తొలిసారి లోన్ దరఖాస్తు చేసుకునేవారికి సిబిల్ వర్తించదని చెప్పింది. మొదటి సారి లోన్ కోసం అప్లై చేసివారికి సిబిల్ స్కోరు లేకపోగా.. సున్నా ఉన్నా బ్యాంకులు లోన్ రిజెక్ట్ చేయకూడదని వివరించింది. అయితే ఇప్పటికే రుణాలు తీసుకున్నవారికి మాత్రం సిబిల్ స్కోరు నిబంధనలు వర్తిస్తాయని తెలిపింది. గతంలో ఎక్కడైనా లోన్లు తీసుకున్నాడా, సెటిల్మెంట్లు ఏమైన ఉన్నాయా, రీపేమెంట్ హిస్టరీ వంటి వివరాల గురుంచి బ్యాంకులు ఎంక్వైరీ చేసుకోవచ్చని చెప్పారు. పాత కస్టమర్లకు మాత్రం బ్యాంకులు సిబిల్ స్కోరును ప్రామాణికంగా తీసుకునే అధికారం ఉంటుంది. స్కోరు తక్కువ ఉంటే లోన్ దరఖాస్తును రిజెక్ట్ కూడా చేయవచ్చు. ఇది బ్యాంకు అంతర్గత పాలసీలపై ఆధారపడి ఉంటుంది. రూ.100 వరకు ఫీజుకాగా, సిబిల్ రిపోర్టులను కస్టమర్లకు ఇచ్చేందుకు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు గరిష్టంగా రూ.100 వరకు మాత్రమే ఛార్జీలు వసూలు చేయాలని, అంతకుమించి అనుమతి లేదని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. అయితే ఏడాదికి ఒకసారి మాత్రం క్రెడిట్ రిపోర్టును ఉచితంగా అందించాలనే నిబంధన ఉందని చెప్పింది. సిబిల్ స్కోరు సాధారణంగా 600 నుంచి 900 మధ్య ఉంటుంది. ఈ స్కోరు 750 కంటే ఎక్కువగా ఉంటే మంచి కస్టమర్ అని బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు భావిస్తాయి. వడ్డీ రేటు కూడా తక్కువగా ఉంటుంది. అదే స్కోరు తక్కువగా ఉంటే లోన్ వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి. ఒకవేళ లోన్ ఇచ్చినా అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. అయితే తొలిసారి లోన్ తీసుకునేవారి సిబిల్ స్కోరు సున్నాగా ఉంటుంది లేదా. కన్పించదు. వీరు లోన్ తీసుకున్న తర్వాత స్కోరు జనరేట్ అవుతుంది. రీపేమెంట్లు టైమ్‌కి చేస్తుంటే స్కోరు పెరుగుతుంది. ఒకవేళ ఆలస్యమైతే స్కోరు తగ్గుతుంది. ఎప్పుడూ సిబిల్ స్కోరును పెంచుకునేందుకే ప్రయత్నించాలి.

## ఓవర్‌టైం డ్యూటీపై ఆరోగ్య ప్రభావం!



**హైదరాబాద్,ఆగస్టు24, ప్రభాతవార్త:** ఉద్యోగంలో కనీసం కాకుండా అధికంగా పని చేస్తే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అధికస్థాయిలో చెప్పగా...పరిహారం ఇస్తే అంగీకరిస్తామని ఓ సంస్థ సర్వేలో వెల్లడైంది. పనిగంటల పొడిగింపుపై జరుగుతున్న చర్చనేపథ్యంలో సర్వేనిర్వహించింది. చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. అయితే అధిక పనిగంటలు వ్యక్తిగత సమయం, ఆరోగ్యంతోపాటు పని,జీవన సమతుల్యత ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు 44శాతం అభిప్రాయపడినట్లు నివేదిక అందించింది. జీనియస్ డిజిపోల్ అనే మానవ వనరుల కన్సల్టెన్సీ 'పనిగంటల పొడిగింపు' అంశంపైఇటీవల ఆన్ లైన్ సర్వే జరిపింది. జూలై1 నుంచి 31 మధ్య కాలంలో చేసిన ఈ సర్వేలో దాదాపు 2076మంది ఉద్యోగులు పాల్గొన్నారని వివరించింది. ఇందులో మెజారీ ఉద్యోగులు వ్యక్తిగత ఆరోగ్యంపై చెప్పారు. మరో 16శాతం మంది విధానానికి కట్టుడిఉన్నామని, ఉత్పాదకత పెంచేందుకు దోహదం చేస్తుందనిభావిస్తున్నట్లు తెలిపినట్లు వెల్లడించింది. పనిగంటలకు సంబంధించిన విదానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం , పారదర్శకతపై ఉద్యోగులు స్పష్టమైన వైఖరితో ఉన్నట్లు తెలిపింది. ఈ సంప్రదింపుల్లో తమకు కూడా బాగస్వామ్యం ఉండాలని ఇంకో 79శాతం మంది కోరుకుంటున్నారు. అంతేకాదు ఇటువంటి చర్చలు బహిరంగంగా ఉండడంతో పాటు విధాన రూపకల్పన పారదర్శకంగా జరగాలని ఆశిస్తున్నారు. నేటి శ్రామికశక్తి మార్పునకు వ్యతిరేకంగా లేదు. నిష్పక్షపాత, ఆలోచనలను పంచుకోవడం కోరుతుంది. ఆలోచనపరమైన ప్రణాళిక లేకుండా ఎక్కువ పని చేయించడం ఉద్యోగులు, యజమాన్యాల మధ్య దూరాన్ని పెంచుతుంది. ఉత్పాదకత అనేది కేవలం ఉద్యోగులు వెచ్చించే సమయంపైనే కాకుండా వాళ్ల శక్తి యుక్తులపై ఆధారపడి ఉంటుందని సంస్థలు గుర్తించాలని జీనియస్ హెచ్‌ఆర్‌టెక్ వివరించింది.




# ఎస్ బ్యాంకులో 'జపాన్' భాగస్వామ్యం

**హైదరాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త:** ఎస్ బ్యాంకులో జపాన్ దేశం భాగస్వామ్యమైంది. 24.99 శాతం వాటా కొనుగోలుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అనుమతిచ్చింది. ఈ మేరకు సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్‌ఎంబిఎస్)తో ఒప్పందం కుదుర్చుకోనుంది. 2025 మే 9న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నుంచి 13.19శాతం వాట, ఏడుగురు వాటాదార్ల నుంచి 6.81శాతం వాటాను కొనుగోలు చేయడంతో ఎస్ బ్యాంకులో 20శాతం వాటాను కొనుగోలు చేస్తానని కార్పొరేషన్ ప్రతిపాదించింది.
ఇతర వాటాదారులలో యాక్సిస్, బంధన్ బ్యాంకులు, ఫెడరల్, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్, కోటక్‌మహేంద్ర బ్యాంకులు ఉన్నాయి. బ్యాంక్ పెయిడప్ షేర్ క్యాపిటల్, ఓటింగ్ హక్కుల్లో 24.99వరకు కొనుగోలుకు ఆమోదం లభించిందని ఎస్ బ్యాంక్ నియంత్రణ సంస్థలకు వెల్లడించింది. ఆమోదం లేఖ ఏడాదిపాటు చెల్లుబాటులో ఉంటుందని వివరించింది. కొనుగోలు ప్రకారం ఎస్‌ఎంబిసిని బ్యాంక్ ప్రమోటర్‌గా పరిగణిం,బోమని ఆర్‌బిఐ స్పష్టం చేసిందని పేర్కొంది.

## త్వరలో ఆకట్టుకునే కొత్త 'వాట్సాప్ ఫీచర్లు'




**హైదరాబాద్,ఆగస్టు24, ప్రభాత వార్త:** ప్రముఖ సోషల్ మెస్సెజ్ వాట్సాప్ యువతను ఆకర్షించే మరికొన్ని ఫీచర్లు త్వరలో అందుబాటులోకి వస్తుంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారుల కోసం అప్డేట్స్ ఉంటాయని కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో కమ్యూనికేషన్ మరింత సులభతరం అవుతుందని భావిస్తున్నారు. ఇది యువతకు ఎంతో నచ్చుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. వాట్సాప్‌లో వాయిస్ మెయిల్, ఎమోజీ రియాక్షన్ ప్యానల్, వాయిస్ మెసేజ్‌లతో మిస్డ్‌కాల్స్‌లాంటి ఆప్షన్స్ ఉంటాయి. ఐఓఎస్ యూజర్ల కోసం వాట్సాప్‌లో సరికొత్త ఫీచర్ ఏర్పాటుకానుంది. ఇక వాయిస్ మెయిల్స్‌కు స్పందించకపోతే స్క్రీన్‌పై ఒక ప్రాంప్ట్ కనిపిస్తుంది, మీరు పంపాలనుకున్న మెసెజ్‌ను వెంటనే రికార్డ్ చేసి పంపిచవచ్చు. ఇది మెసేజ్ చాటింగ్‌లో కనిపిస్తుంది. దీంతో కమ్యూనికేషన్ వేగం పెరుగుతుందని ప్రతినిధులు భావిస్తున్నాయి. యూజర్లు ఏదైన సమాచారాన్ని కాపీ చేసేటప్పుడు భారీ సందేశం కాకుండా తక్కువ ఉన్న వ్యాఖ్యలను కాపీ చేసుకోవచ్చని, ఒకే పదాన్ని, పేరా గ్రాఫ్‌ను కాపీ చేయవచ్చన్నారు. అదేవిధంగా వాట్సాప్ అక్కౌంట్ సెంటర్ ద్వారా ఇన్‌స్టాగ్రామ్‌కు లింక్ చేసుకునే ఫీచరును కూడా మెటా అభివృద్ధి చేస్తుంది. ఒకసారి ఇన్‌స్టాలో అక్కౌంట్‌ను వాట్సాప్‌కు లింక్ చేస్తే వాట్సాప్ ప్రొఫైల్‌లో సోషల్ ఐకాన్ కనిపిస్తుంది. దీంతో అఫీషియల్ ఇన్‌స్టా అక్కౌంట్‌ను వాట్సాప్ వినియోగదారులు సైతం కొనసాగించవచ్చని వివరించాయి. అలాగే ఎమోజీ రియాక్షన్ ప్యానల్ సరికొత్తగా లేఅవుట్‌ను మరింత స్పష్టంగా ఉండేలా అభివద్ధి చేస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.